ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

29-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 359, పేజీలు : 10+4 వెల : 8.00

తారకరత్న పరిస్థితి అత్యంత విషమం 2లో

చివర దశకు చేరిన రాహుల్ జోడోయాత్ర 5లో



## అభ్యంతరం ఉంటే చూడకండి..

### బిగ్‌బాస్ షోపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగులో మా ఛానల్‌లో ప్రసారమవుతున్న బిగ్‌బాస్ రియాల్టీ షోపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ రియాల్టీ షోలో అశ్లీలత, అభ్యంతరకరంశాలు ఉంటే చూడొద్దని స్పష్టం చేసింది. అయితే టీవీ ప్రసారాల్లో అశ్లీలతపై అభ్యంతరం ఉన్న వాళ్ళు నేరుగా హైకోర్టును ఆశ్రయించకుండా ప్రత్యామ్నాయ మార్గం ఉందని చెప్పేందుకు అవసరమైన వివరాలను కౌంటర్ రూపంలో కోర్టు ముందుంచాలని స్టార్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, మా టీవీ ఎండీని హైకోర్టు ఆదేశించింది. ఎవరు ఏమి మాట్లాడాలో చెప్పేపని కోర్టులది కాదని స్పష్టం చేసింది. బిగ్‌బాస్‌షో కంటే అశ్లీలత ఉండే విషయాంశాలు వివిధ వేదికల ద్వారా అందుబాటులో ఉంటుందని, అభ్యంతర ఉందనుకుంటే రియాల్టీ షో చూడవద్దని ఈ సందర్భంలో హైకోర్టు వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ పి, వెంకట జ్యోతిర్మయితో కూడిన ధర్మాసనం ఆదేశించింది. బిగ్‌బాస్‌పై నిర్మాత, సామాజిక కార్యకర్త కేతిరెడ్డి జగదీశ్వరరరెడ్డి హైకోర్టులో ఫిల్ దాఖలు చేసారు. పిటిషనర్ తరపు న్యాయవాది గుండాల శివప్రసాద్‌రెడ్డి వాదనలు విన్పించారు, కౌంటర్‌హ వేసేందుకు సమయం కావాలని స్టార్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ తరపు న్యాయవాది ధరాృసనాన్ని అభ్యర్ధించారు. దీంతో విచారణను ధర్మాసనం ఆరువారాలకు వాయిదా వేసింది.

## కడప ఎంపి అవినాష్ సుదీర్ఘ విచారణ



### వివేకా హత్యకేసులో పకడ్బందీగా సాగుతున్న దర్యాప్తు

### సిబిఐ ప్రశ్నలకు సమాధానాలిచ్చానన్న ఎంపి

### నాలుగున్నర గంటలు ప్రశ్నించిన అధికారులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ శనివారం నాడు మొదలయ్యింది. ఇప్పటి వరకు ఎపి కేంద్రంగా సాగిన ఈ కేసు విచారణ సుప్రీం కోర్టు ఆదేశాలతో హైదరాబాద్ సిబిఐకి మారడం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా మొదటి సారిగా కడప ఎంపి అవినాష్ రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి శనివారం మధ్యాహ్నం వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి తాఖీదులు అందజేయగా ఆయన పావు గంట ముందుగానే సిబిఐ కార్యాలయానికి వచ్చారు. కాగా అవినాష్ రెడ్డిని సిబిఐ ఎస్‌పి రాంసింగ్ నేతృత్వంలోని బృందం నాలుగున్నర గంటల పాటు విచారించింది. రాత్రి ఏడున్నర గంటల వరకు సాగిన ఈ విచారణలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి అనేక ప్రశ్నలను సిబిఐ బృందం అవినాష్ రెడ్డిని సంధించింది. విచారణ సమయంలో న్యాయవాదితో అవినాష్‌రెడ్డి రాగా విచారణ గదిలోకి న్యాయవాదిని సిబిఐ అధికారులు అనుమతించ లేదు. ఈ విషయంలో అవినాష్ రెడ్డి విజ్ఞప్తిని సిబిఐ అధికారులు తిరస్కరించారు.

ఇందుకు నిబంధనలు అంగీకరించవని చెప్పడంతో ఆయన ఒక్కరే విచారణ గదిలో వెళ్లారు. రాత్రి ఏడున్నర గంటల సమయలో అవినాష్ రెడ్డి విచారణ తరువాత బయటకు వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ అధికా ≫2

## ప్రభుత్వ వ్యవస్థలో జవాబుదారీ పెరగాలి



### సంక్షేమ కార్యక్రమాలకు ఆదాయ వనరులు పెంచుకోవాలి

### అవినీతి రహితంగా సిబ్బంది వ్యవహరించాలి: సిఎం జగన్

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆదాయాన్ని, వృద్ధిరేటు పెంచే దిశలో ఏపీ ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించింది, రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుల్లో సంస్కరణలను చేపట్టింది. ఆదాయ వనరులకు సంబంధించిన వ్యవస్థలో బకాయిలను వసూళ్ళను ముమ్మరం చేసింది. ఆదాయ వనరులకు సంబంధించి అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంలో సీఎం ఆదేశాలకు అనుగుణంగా వాణిజ్యపన్నులు, స్థానిక సంస్థలు, అటవీశాఖ, గనులు, ఎక్సైజ్‌శాఖలు కార్యచరణను చేపట్టాయిజ ప్రస్తుతం ఉన్న ఆదాయ వనరుల పరిస్థితులను మెరుగుపర్చుడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఏటా సహజంగా పెరిగే ఆదాయ వనరులు వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. జిఎస్టీ వసూళ్ళ ద్వారా కూడ వచ్చే ఆదాయం వచ్చేలా చూసుకోవాలని సమీక్షలో పేర్కొన్నారు. అంతేకాక రాష్ట్రానికి వచ్చే కొత్త మార్గాలపైన కూడ దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందేలా చేయడం ఒక భాధ్యతయితే ప్రభుత్వానికి రావాల్సిన రెవెన్యూ వసూళ్ళపై కూడా కలెక్టర్లు, జెసిలు దృష్టి పెట్టాలన్నారు. కొత్త వ్యూహాలు, మార్గాల ద్వారా ఆదాయ వనరులను పెంచుకోవాలని, దీని కోసం విన్నూత్న సంస్కరణలను తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. సరైన కార్యాచరణ ద్వారా ప్రజలకు చక్కగా సేవలందుతాయని, ఆదాయాలు కూడ పెరుగుతాయని సమీక్షలో పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు. ఆయా కీలక ప్రభుత్వ శాఖల్లో అంతర్గతంగా ఏమీ జరుగుతుందనే విషయంపై అధికారులకు కచ్చితంగా సమాచారం ఉండాలన్నారు. అంతర్గత అంశాలపై తగిన అవగాహన లేకపోవడం ఉపేక్షించరాని విషయంగా పరిగణించాల్సి వస్తుందన్నారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్ళాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు. అవినీతికి ఆస్కారంలేని విధానాలతో మనం ముందుకువెళ్లాలన్నారు. ప్రభుత్వానికి ఆదాయ ≫7



## మొఘల్ గార్డెన్స్ .. ఇక 'అమృత్ ఉద్యాన్'

**న్యూఢిల్లీ, జనవరి 28:** రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్స్ అందాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధికెక్కాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం మొఘల్ గార్డెన్స్ పేరు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రఖ్యాత ఉద్యానవనం పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చింది. 75 వసంతాల స్వతంత్ర భారతావనిని దృష్టిలో ఉంచుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యాచరణను చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగానే మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చినట్లు తెలుస్తోంది. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కూడా ఆమోదం తెలిపారు. ≫2

## సందిగ్ధంలో టిటిడి పాలకమండలి!

### ఛైర్మన్‌గా వైవి తప్పుకుంటే అర్ధాంతరంగా ముగియనున్న సభ్యుల పదవీకాలం?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు తమ పదవుల విషయంలో సందిగ్ధం నెలకొంది. ప్రస్తుతం పాలకమండలి ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి రెండవదఫా కొనసాగుతున్నారు. రాజకీయాల పరంగా 2024ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో పట్టుసాధించేందుకు వీలుగా విశాఖ జిల్లా బాధ్యతలను వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అదిష్టానం ఇప్పటికే సుబ్బారెడ్డికి అప్పగించిన విషయం విదితమే. పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునే దిశగా గత కొద్దిరోజులుగా సుబ్బారెడ్డి ఆ ప్రాంతంలో పర్యటిస్తూ అక్కడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, అనుసంధానకర్తలతో సమావేశమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయాలపై తనదైన పట్టు సాధించడానికి ఆయన పావులు కదుపుకుంటున్నారు. దీంతో ప్రస్తుతం ఆయన సారధ్యం వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవిని వీడకతప్పదనే చర్చ అటు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీవర్గాల్లో ఇటు టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టిన తొలిరోజుల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సమీప కుటుంబసభ్యుడు (బాబాయి), ఒంగోలు మాజీఎంపి వైవి సుబ్బారెడ్డిని ≫2

## 31న ఢిల్లీకి సిఎం జగన్

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీకి ఈనెల 31న సీఎం వైఎస్ జగన్ వెళ్ళనున్నట్లు సమాచారం. అధికారికంగానే ఈ పర్యటనలో భాగంగా ఈ పర్యటనకు ఆయన వెళ్ళనున్నట్లు సమాచారం. సీఎం ఢిల్లీ పర్యటనకు సంబంధించి పలు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో ఏంపీ అవినాష్‌రెడ్డికి సీబీఐ నోటీసులు ఇచ్చిన సందర్భంలో ఆయన రాష్ట్రంలోని అన్ని కీలకపర్యటనలు రద్దు చేసుకున్నారనే సారాంశంతో ఆయా మాద్యమాలు ప్రచారంసాగించాయి. ఈక్రమంలోసీఎం ప్రధాని మోడీ అప్పాయింట్‌మెంట్ కోరారని అనుమతి లభించిందన్నది సమాచారం. అయితే సీఎం ఢిల్లీ పర్యటనపై ఇంకా అధికారికంగా ప్రకటన చేయలేదు.

## రాష్ట్రంలో సాగువృద్ధి బాగుంది..

### నాబార్డు ఛైర్మన్ షాజీ

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వ్యవసాయరంగంలో వృద్ధి రేటు అధికంగా ఉన్నందని నాబార్డు ఛైర్మన్ కెవీ షాజి తెలిపారు. ఈ రంగానికి నాబార్డు పరంగా అందుకే అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఈ రాష్ట్రంలో వ్యవసాయంలో జీడీపీ 33శాతం వస్తోందని తెలిపారు. ఆ దిశలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతను ఇచ్చి అభివృద్ధి చేస్తున్న సీఎం జగన్‌ను అభినందించారు. శనివారం ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కవి షాజి కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను నాబార్డు ఛైర్మన్‌కు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగంలో చేపట్టిన సంస్కరణ వివరించారు. తమ రాష్ట్రానికి అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు. షాజీతో పాటుగా నాబార్డు ప్రతినిధి బృందం సీఎం జగన్‌ను కలుసుకున్నారు. వారితో పాటుగా ఎంపీ బాలశౌరికి కూడా ఉన్నారు. నాబార్డు ఛైర్మన్ కేవీ షాజీని సీఎం జగన్ ఘనంగా సత్కరించారు. ఆయనకు ప్రభుత్వం తరపున వెంకటేశ్వరుని ప్రతిమను అందించారు. అనం తరం నాబార్డు ఛైర్మన్ కేవీ షాజీ విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయి గుర్తింపును ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. సహకార రంగాల బలోపేతం ద్వారా రైతులకు మంచి జరుగుతుందన్నారు. ఆప్కాబ్ మూడురేట్లు వృద్ధిని ఆదాయం ≫2



నాబార్డు ఛైర్మన్ షాజీకి జ్ఞాపికను అందిస్తున్న సీఎం జగన్



కుప్పంనియోజకవర్గంలో రెండోరోజు పాదయాత్రలో పాల్గొన్న నారా లోకేష్

## యువ నాయకత్వాన్ని తయారు చేస్తా

### పాదయాత్రలో నారా లోకేష్

### చట్టం ఉల్లంఘించిన అధికారుల్ని వదలను

**కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఎంతోమంది నాయకుల్ని తయారు చేసిందని, రాబోయే నలభై ఏళ్లకు తెలుగుదేశం పార్టీని పటిష్టంగా నడిపి యువనాయకత్వాన్ని తయారు చేస్తానని జంప్ జిలానీలు వద్దని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. శనివారం కుప్పం నియోజకవర్గంలో రెండోరోజు పాద యాత్రను నారా లోకేష్ గుడుపల్లె మండలం శెట్టిపల్లి నుంచి శాంతిపురం మండలం తుమ్మిశి వరకు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడారు. వైఎస్సార్సీ ప్రభుత్వం బాధితుల్లో తాను కూడా ఒకడినని, తనపై ఎన్నో కేసులు పెట్టారని, ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ తగ్గేదేలే అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో చట్టాలు ఉల్లంఘించిన ప్రభుత్వ అధికారుల్ని వదిలి పెట్టే ప్రసక్తేలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తల వైపు చూడాలంటే భయపడేలా చేస్తామన్నారు. సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రంలో ఇడుపుల పాయ పంచాయతీ తెచ్చారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అనుకుని ఉంటే వైఎస్సార్సీనేతలు ఉండేవారా? అని ప్రశ్నించారు. శాసనసభలో తన తల్లి గురించి మాట్లాడారని, తన తల్లి ఎంతో ≫2






శనివారం టిడిపిలో చేరుతున్న వైఎస్సార్సీ నాయకులు

## వైఎస్సార్సీ నుంచి టిడిపిలోకి వలసలు

**మంగళగిరి, జనవరి 28, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మంగళగిరి నియోజకవర్గ పరిధిలో వైసీపీ ముఖ్యనేతలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో దుగ్గిరాల గ్రామం నుండి మండల వైసీపీ కీలకనేత వెనిగళ్ళ కృష్ణప్రసాద్‌తో పాటు 149కుటుంబాలు, మంగళగిరి మండలం కృష్ణాయపాలెం గ్రామం నుండి గ్రామ వైసీపీ అధ్యక్షులు ఈపూరి రాజు, ఈపూరి కిషోర్, ఈపూరి జోజమ్మ, అద్దేపల్లి వినోద్‌ల ఆధ్వర్యంలో 46ఎస్సీ కుటుంబాలు, తాడేపల్లి రూరల్ మండలం ఉండవల్లి నుండి కోట దినేష్, కుంచనపల్లి నగేష్, బండిగల్ల ఆనంద్, జెర్రిపోతు రాజు, పోకూరి వర్మ మరియు 20మంది యువకులు. దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామం షేక్ నాగూర్‌వలి, షేక్ ఖాసీం మరియయు 25వైసీపీ కుటుంబాలు, కంతంరాజు కొండూరు గ్రామం నుండి వల్లభాపు అవినాష్, దావులూరి కోటేశ్వరరావు, 8 మంది వైసీపీ కుటుంబాలకు పసుపు కండువా కప్పి నారా చంద్రబాబు నాయుడు టిడిపిలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, టిడిపి సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు, మంగళగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ కాండ్రు శ్రీనివాసరావు, దుగ్గిరాల గ్రామపార్టీ అధ్యక్షులు కాకా బాబు ఉండవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ వయసు పెంపు జిఓ ఉత్తుత్తిదే: డిజిపి

**విజయవాడ, జనవరి28, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 62 నుంచి 65కు పెంచారంటూ శనివారం సామాజిక మాధ్యమాల్లో, కొన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చిన సమాచారంపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ జీవో సృష్టికర్తలపై కేసు నమోదు చేయాలని ఏపీ ప్రభుత్వ ఆదేశాల మేరకు డీజీపీ కె.రాజేంద్రనాద్ ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త పేరిట ఒక వార్త నేటి ఉదయం ట్రెండింగ్‌లోకి వచ్చింది. ప్రభుత్వం సంక్రాంతికి డీఏ ఇచ్చిందని భావించిన ఉద్యోగులకు ఈ వార్తలోని సమాచారం ఆశ్చర్యం కలిగించింది. జీవో ఎంఎస్ నెంబర్ 15 పేరిట ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసిందని ఈ వార్తలో వెల్లడించారు. ఉద్యోగ విరమణ వయస్సును 65కు పెంచినట్లు ఈ సమాచార తెలిపింది. అయితే కొన్ని గంటల వ్యవధిలో ప్యాక్ట్‌చెక్. ఎపి.గవ్.ఇన్ ఈ ఉత్తర్వు అసత్యమని ప్రకటించింది. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కుడా ఈ జీవో నకిలీదని ప్రకటించింది. ఇది పూర్తిగా సృష్టించిదని, తెలిపింది. అంతేకాకుండా ఎపీ డీజీపీకి ఫిర్యాదు చేసింది. ఇదే సందర్భంలో ఏపీ ప్రభుత్వానికి సంబంధించి తాము ఎటువంటి సర్వే చేయలేదని ఐ-ఫ్యాక్ సంస్థ ట్విటరుల్లో వెల్లడించింది. ఇందుకు సంబంధించి ఆ సంస్థ తమ పేరిట సర్వేను ప్రకటించిన సంస్థపై దృష్టి పెట్టాలని పోలీసులను కోరినట్లు సమాచారం.

# నటుడు తారకరత్న పరిస్థితి అత్యంత విషమం

### బెంగళూరు చేరుకున్న చంద్రబాబు, బాలకృష్ణ
### నారాయణ హృదయాలయలో అత్యవసర చికిత్స

**కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త:** సినీ నటుడు తారకరత్న పరిస్థితి విషమంగా ఉన్నట్లు బెంగళూరు నారాయణ హృదయాలయ వైద్య బృందం శనివారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. కాగా శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన సతీమణి నారా భువనేశ్వరితో సహా కలసి హుటాహుటిన బెంగళూరుకు చేరుకుని తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పడు ఆరా తీస్తున్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా తారకరత్న గుండెపోటుకు గురైన విషయం విదితమే. కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో ఆయనకు అత్యవసరంగా ఏంజియోగ్రామ్ చికిత్స చేసి స్టంట్ అమర్చారు. అయితే ఎడమవైపు రక్తనాళాలు 90శాతం క్లాట్ కావడంతో శుక్రవారం రాత్రి నారాయణ హృదయాలయ వైద్య బృందం కుప్పం పిఇఎస్‌కు హుటాహుటిన వచ్చి పరిశీలించారు. అనంతరం హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ, తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి, కుటుంబీకులు సూచనలతో తారకరత్నను బెంగళూరు నారాయణ హృదయాలకు రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఆంబులెన్స్‌లో తరలించారు. తారకరత్న కుటుంబం ఆంబులెన్స్‌లోనే బెంగళూరు చేరుకోగా బాలకృష్ణ శనివారం ఉదయం ప్రత్యేక చాపర్‌లో బెంగళూరు చేరుకున్నారు. కాగా ప్రస్తుతానికి అయితే తారకరత్న ఆరోగ్య పరిస్థితి విషమకరంగానే ఉన్నట్లు నారాయణ హృదయాలయ వైద్యులు నిర్ధారించారు. తీవ్రమైన గుండెపోటు రావడంతో ఇలా జరిగిందన్నారు. మరికొన్ని రోజులు అత్యవసర వైద్య సేవలను గుండెవైద్య నిపుణులచే అందించడం జరుగుతుందన్నారు. కాగా తారకరత్న ఆరోగ్యంపై తెలుగుదేశం పార్టీ అధినేత బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతానికి తారకరత్నను ఐసియులోనే ఉంచి చికిత్స అందిస్తున్నారన్నారు. కోలుకునేందుకు కొంత



సమయం పడుతుందని వైద్యులు పేర్కొన్నట్లు తెలిపారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా.. కోలుకుంటారు అని చంద్రబాబు పేర్కొన్నారు. తారకరత్న కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాగా నందమూరి కుటుంబీకులు మోహన్‌కృష్ణ, పురంధేశ్వరి, సుహాసినిలు నారాయణ హృదయాలవైద్యులతో చర్చించారు. కాగా ఎక్మో ద్వారా తారకరత్నకు కృత్రిమ శ్వాస అందిస్తున్నారని సోమవారం మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని సమాచారం. శనివారం రాత్రి నటుడు జూనియర్ ఎన్టీఆర్ సైతం బెంగళూరుకు రానున్నట్లు తెలిసింది.

## రాష్ట్రంలో సాగువృద్ధి బాగుంది..

≫ లో సాధించడం ప్రశంసనీయమన్నారు. ఏపీలో ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్దిదారులకు నేరుగా బ్యాంకుల్లోని వారి ఖాతాలకు నగదు జమచేయడం మంచి పద్దతన్నారు. ఇది బ్యాంకింగ్ రంగానికి పూర్తి స్దాయిలో మేలు చేస్తోందన్నారు. గ్రామీణ ఆర్దిక వ్యవస్దను పటిష్టం చేసే దిశలో ఏపీ అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయన్నారు. వ్యవసాయానికి సంబంధించి రైతుభరోసా కేంద్రాలు, బహుళ ప్రయోజన కేంద్రాలు అమలు తీరు బాగుందన్నారు. నాబార్డు అంచనాలకు అనుగుణంఆ ఏపీలో ఆయా రంగాల్లో అభివృద్ధి రేటు గణనీయంగా ఉందన్నారు. నాబార్డు బృందం మచిలీపట్టణంలో పర్యటించింది.



## శ్రీవారి సేవలో సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల, జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి వేళ శనివారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కారు.

## సందిగ్ధంలో టిటిడి పాలకమండలి!

≫ ప్రతిష్టాత్మక టిటిడి పాలకమండలి ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమిం చింది. ఆయన సారధ్యంలోని పాలకమండలి తొలిసారిగానే అనేక సంస్కరణలు తీసుకువచ్చి, సామాన్యభక్తులకు మరింత సులభంగా వెంకన్న దర్శనం చేయించేలా మార్పులు అమలుచేశారు. తిరుమలకు వచ్చిన సామాన్యభక్తుడి నుంచి డబ్బున్న ధనవంతుడు భక్తుడు వరకు (అన్ని రకాలదర్శనాల) సమానమేనని అందరి భక్తులకు ఒక ఉచిత లడ్డూ విధానం అమలు చేశారు. ఇది భక్తుల్లో కొంత సంతృప్తికలిగించింది. తొలిసారి పాలకమండలి పదవీకాలం 2021 జూన్‌లో ముగియడంతో ఆ తరువాత 2021 ఆగస్టులో రెండవసారి ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డికే అవకాశం ఇచ్చారు. ఆయన సారధ్యంలో 25మంది పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా మరో 50మందివరకు జగన్ ప్రభత్వం నియమించింది. ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో కొందరు కోర్టుకెళ్ళడంతో ప్రత్యేక ఆహ్వానితులకు బ్రేక్ పడింది. ఇప్పుడు 25మంది పాలకమండలి సభ్యుల్లో ఆంధ్రప్రదేశ్‌నుంచి 7మంది ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మిగిలిన సభ్యులు ఇతరరాష్ట్రాలకు చెందిన రాజకీయాలతో ముడిపడిన వారే. ఈసమయంలో ఛైర్మన్ సుబ్బారెడ్డిని పూర్తిస్థాయిలో రాజకీయాలకు వినియోగించుకునే దిశగా వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఇప్పటికే ఆ దిశగా సుబ్బారెడ్డికి పగ్గాలు కూడా అప్పగించేశారు. దీంతో టిటిడి ఛైర్మన్ పదవికి ఆయన రాజీనామాచేసే అవకాశం ఉంటుందనేది చర్చమొదలైంది. ఛైర్మన్ సుబ్బారెడ్డి పదవి నుంచి తప్పుకున్నా, రాజీనామా చేసినా దేవాదాయశాఖ నిబంధనల మేరకు పాలకమండలి పూర్తిగా రద్దయ్యే సూచనలు ఉన్నాయి.

**సందిగ్ధంలో పాలకమండలి సభ్యులు!:** రాష్ట్రంలోని అధికార వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీకి రానున్న 2024 ఎన్నికలు కీలకం. అధికారపార్టీతో సై అంటూ ఇతర పార్టీల నేతలు కూడా ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్నారు. దీంతో ఎంతో ప్రాధాన్యత ఉన్న, ప్రతిష్టాత్మక టిటిడి ధార్మిక సంస్థ పాలకమండలి ఛైర్మన్ నియమాకం కూడా ప్రభుత్వానికి ముఖ్యమే. ఈ పదవిలో ఉన్న నాయకులు ఎవరైనా అటు భక్తులకు ఇటు టిటిడికి సేవలందించి, చిన్న లోపాలు రాకుండా చూసుకోవాలి. రానున్న ఎన్నికల సమయంలో టిటిడి పాలకమండలి నియామకం కూడా కొంత సవాల్‌గా మారింది. జగన్ ఎంతో నమ్మకంతో వున్న వారికే ఛైర్మన్ పదవి కట్టబెట్టే అవకాశం ఉంది. ఇప్పుడున్న 25మంది సభ్యుల్లో ముగ్గురు నలుగురికి మళ్ళీ ప్రాధాన్యత లభించే సూచనలు లేకపోలేదు. మిగిలిన సభ్యుల ఎంపికలో ముఖ్యమంత్రి సొంతపార్టీకి చెందిన వారికి ప్రాధాన్యత కల్పించాల్సి ఉందనేది పరిశీలకుల విశ్లేషణ. ఇప్పుడు టిటిడి ఛైర్మన్ కుర్చీకోసం పలువురు నేతలు తమతమ ప్రయత్నాలు సాగిస్తున్నా జగన్ ఎవరికి దేవుని సేవ చేసుకునే అవకాశం కల్పిస్తారో? ఫిబ్రవరి రెండవ వారంలోపు స్పష్టత వస్తుందనే చర్చ జోరుగా ఉంది.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:28/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 867192
2nd Prize Rs.7000/- 73102
3rd Prize Rs.3500/-
20882 31774 39943 43725 46835
49165 49225 76054 87356 88291
4th Prize Rs.200/-
0076 1153 1322 3042 3855 4809 7201
7535 7743 8828
5th Prize Rs.100/-
0323 1876 2995 4016 4110 4248 5457
5588 8522 9020
6th Prize Rs.50/-
0404 1994 3426 4824 6320 7204 8793
0602 2004 3447 4883 6340 7359 9075
0661 2077 3460 4943 6343 7424 9103
0793 2259 3582 5047 6429 7437 9473
1072 2328 3698 5078 6432 7460 9521
1086 2443 3720 5123 6538 7513 9605
1093 2597 3741 5346 6547 7704 9674
1227 2755 3767 5637 6684 7776 9879
1432 2797 4115 5730 6690 7794 9880
1516 2869 4154 5742 6703 7905 9896
1588 2896 4287 5871 6849 7979
1608 3094 4398 5975 6889 8034
1867 3312 4546 5990 6895 8348
1981 3325 4675 6108 6956 8634
1988 3358 4782 6303 7134 8789

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 193584
2nd Prize Rs.7000/- 55271
3rd Prize Rs.3500/-
01009 03707 12765 35950 56269
74331 85733 87383 87559 97908
4th Prize Rs.200/-
0113 0235 0950 2128 2473 3791 4364
5808 6233 6311
5th Prize Rs.100/-
0297 2525 2974 3455 3700 4688 5489
6364 7880 9564
6th Prize Rs.50/-
0035 1865 3520 4818 6804 8123 9319
0337 1890 3560 4902 6921 8283 9389
0643 2016 3568 5019 7033 8308 9417
0762 2033 3626 5131 7068 8391 9481
0782 2039 3630 5231 7132 8434 9494
0860 2228 3688 5677 7151 8605 9516
1071 2283 3890 5683 7164 8783 9582
1130 2328 3980 6046 7327 8817 9624
1147 2358 4058 6176 7372 8826 9647
1354 2785 4061 6222 7431 8855 9971
1540 2834 4130 6227 7498 9042
1568 2850 4288 6338 7503 9076
1647 3079 4438 6434 7529 9096
1671 3297 4571 6482 7971 9199
1791 3491 4734 6570 8075 9235

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:28/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 663473
2nd Prize Rs.7000/- 17770
3rd Prize Rs.3500/-
14811 26950 44401 47276 64751
68020 68352 77599 95698 98047
4th Prize Rs.200/-
1419 1872 2552 3908 5755 6623 6794
6906 6995 9045
5th Prize Rs.100/-
0124 0138 3617 4408 4938 5766 6229
8032 9112 9471
6th Prize Rs.50/-
0170 1469 2938 4221 6084 7279 8584
0179 1785 3042 4243 6227 7521 8595
0343 1878 3136 4276 6259 7636 8636
0374 1968 3150 4613 6496 7644 8732
0458 2061 3195 4810 6592 7651 8976
0498 2090 3292 4893 6761 7768 9199
0533 2194 3294 4896 6775 7788 9507
0588 2269 3598 5017 6797 7911 9673
0620 2459 3710 5080 6853 7990 9811
0662 2503 3747 5090 6890 8149 9903
0783 2607 3889 5207 6936 8269
1043 2672 3970 5328 6966 8273
1112 2736 3977 5500 7031 8370
1156 2844 3986 5892 7234 8490
1316 2896 4129 5997 7241 8542

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 174566
2nd Prize Rs.7000/- 27734
3rd Prize Rs.3500/-
08922 18100 21757 22729 23045
24134 25534 37324 42783 43655
4th Prize Rs.200/-
0909 1322 1784 2169 2487 3413 4066
4093 5007 8339
5th Prize Rs.100/-
0753 1031 2357 2911 3180 4919 5854
6173 8329 8799
6th Prize Rs.50/-
0040 1989 2878 3926 5744 7413 9282
0062 1996 3004 3999 5794 7503 9385
0275 2011 3270 4018 6081 7530 9500
0399 2021 3399 4164 6233 7722 9619
0654 2111 3425 4167 6282 7819 9682
0793 2124 3438 4186 6324 7833 9843
0912 2281 3649 4269 6496 7963 9857
0988 2323 3661 4310 6567 8090 9863
1007 2430 3666 4537 6613 8258 9892
1315 2489 3700 4855 6811 8562 9951
1321 2522 3702 5140 7012 8580
1498 2577 3755 5223 7017 8803
1699 2818 3770 5297 7044 8854
1734 2828 3783 5337 7069 8930
1824 2829 3870 5543 7404 9180

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:28/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 738857
2nd Prize Rs.7000/- 50757
3rd Prize Rs.3500/-
32118 44914 50928 51011 59826
64883 75394 75739 86322 99207
4th Prize Rs.200/-
0882 1646 1808 2259 2272 4669 6380
8639 9576 9928
5th Prize Rs.100/-
2688 3045 4831 5518 6525 6762 7613
9069 9379 9851
6th Prize Rs.50/-
0000 1375 2893 4392 6040 7999 9097
0118 1381 3162 4718 6187 8093 9345
0125 1383 3163 4762 6674 8120 9394
0298 1616 3173 4948 6792 8165 9451
0337 1661 3261 5057 6884 8252 9505
0372 1710 3271 5058 6955 8398 9517
0397 1908 3414 5068 7136 8431 9661
0598 1924 3553 5129 7537 8433 9677
0670 1988 3576 5163 7626 8520 9681
0911 2104 3774 5268 7686 8574 9716
1012 2222 3853 5393 7740 8745
1070 2418 4037 5398 7783 8828
1115 2532 4073 5555 7860 8963
1174 2773 4258 5616 7875 9074
1213 2850 4355 6035 7900 9079

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 923849
2nd Prize Rs.7000/- 28494
3rd Prize Rs.3500/-
06138 14024 29794 35674 73724
75176 75503 85814 90015 93519
4th Prize Rs.200/-
0125 1424 2864 3545 4187 4230 4680
5830 7572 9720
5th Prize Rs.100/-
2465 2548 3830 4490 5402 5616 8541
9044 9918 9933
6th Prize Rs.50/-
0060 1930 3957 5787 6988 7875 8783
0144 1943 3976 5809 7099 8010 8800
0151 2075 4196 6280 7149 8025 8852
0419 2317 4485 6359 7164 8042 8939
0485 2368 4785 6406 7183 8184 9329
0522 2446 4823 6537 7287 8189 9401
0932 2492 4844 6630 7551 8219 9625
1199 2624 4911 6650 7555 8299 9650
1314 2669 4920 6660 7667 8326 9782
1429 3087 4951 6755 7749 8422 9906
1470 3259 5013 6771 7767 8467
1476 3319 5030 6796 7771 8501
1566 3618 5069 6845 7777 8527
1609 3712 5157 6926 7847 8549
1779 3897 5570 6985 7851 8627

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:28/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 627186
2nd Prize Rs.7000/- 87290
3rd Prize Rs.3500/-
03019 25816 27643 39210 40559
47630 77558 85910 93131 97246
4th Prize Rs.200/-
1442 1912 2473 3295 4695 4880 7732
7920 9381 9578
5th Prize Rs.100/-
0103 0249 0869 2232 3233 4676 5006
7921 8317 9733
6th Prize Rs.50/-
0035 1049 3091 4785 6077 7537 9046
0105 1132 3160 4810 6263 7628 9108
0123 1726 3196 5015 6308 7942 9275
0152 1771 3236 5037 6316 7983 9379
0192 1795 3438 5241 6337 8022 9422
0286 1858 3508 5366 6413 8123 9440
0310 1981 3555 5601 6417 8167 9752
0455 2389 3653 5626 6617 8190 9805
0538 2391 3985 5723 6629 8272 9854
0574 2429 4071 5759 6690 8388 9989
0651 2545 4090 5808 6733 8567
0680 2630 4138 5924 6761 8579
0848 2641 4172 5975 6841 8580
0860 2677 4619 6007 7026 8832
1027 2913 4704 6012 7359 8940

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 538709
2nd Prize Rs.7000/- 20323
3rd Prize Rs.3500/-
17295 19232 32863 60523 65469
71281 82766 90304 91012 96488
4th Prize Rs.200/-
0781 0985 0999 1698 2516 2644 3475
3775 6367 9834
5th Prize Rs.100/-
0794 1077 1487 1910 2279 3998 4792
5128 6346 7895
6th Prize Rs.50/-
0027 0957 3073 4812 6204 7824 9048
0037 1090 3245 4813 6630 7826 9212
0064 1157 3296 4907 7012 7911 9229
0080 1234 3725 4964 7014 7996 9270
0146 1284 3776 4978 7056 8031 9400
0186 1310 3867 5097 7207 8046 9660
0272 1374 3917 5222 7220 8083 9672
0330 1441 3923 5364 7246 8244 9673
0437 1552 4251 5545 7403 8285 9694
0752 1553 4257 5662 7492 8481 9802
0798 1633 4356 5707 7585 8729
0799 1704 4380 5767 7649 8848
0830 2003 4443 6028 7706 8913
0874 2222 4497 6035 7720 8957
0929 2381 4741 6175 7752 8958

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:28/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 829328
2nd Prize Rs.7000/- 46749
3rd Prize Rs.3500/-
25469 38991 39668 43194 60608
63647 66015 66103 68662 73190
4th Prize Rs.200/-
1555 1639 1692 2867 3862 3864 6312
6846 9500 9572
5th Prize Rs.100/-
1932 2217 2385 5553 5662 6046 6963
8287 8668 9746
6th Prize Rs.50/-
0041 1197 2525 4436 5713 7260 8970
0265 1331 2881 4472 5726 7345 8999
0281 1393 3043 4530 5751 7370 9138
0283 1412 3225 4562 5926 7542 9207
0305 1455 3229 4639 6044 7641 9349
0395 1576 3287 4752 6109 7665 9350
0517 1672 3376 4876 6135 7691 9467
0659 1678 3459 5029 6156 7844 9578
0867 1931 3473 5108 6428 8062 9692
0944 2139 3519 5315 6473 8098 9897
0947 2176 3602 5407 6624 8155
0993 2305 3906 5464 6873 8335
1046 2311 3916 5531 7001 8489
1109 2443 4021 5558 7131 8745
1142 2448 4040 5678 7228 8861

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 178321
2nd Prize Rs.7000/- 63660
3rd Prize Rs.3500/-
10991 13973 24788 46761 51636
74953 78646 79314 98404 98461
4th Prize Rs.200/-
1731 2005 2282 2871 3529 3975 5074
6895 7081 8110
5th Prize Rs.100/-
0087 2145 2254 4051 5896 6592 7392
7628 8194 8472
6th Prize Rs.50/-
0065 1285 3020 4127 4937 6735 9150
0110 1445 3058 4135 4956 6760 9316
0141 1472 3060 4180 5031 6908 9498
0244 1529 3167 4281 5253 7174 9530
0246 1587 3204 4287 5391 7296 9630
0342 2071 3334 4297 5400 7400 9714
0492 2235 3366 4317 5652 7771 9724
0518 2420 3377 4414 5845 8348 9759
0621 2423 3790 4517 6094 8597 9902
0701 2442 3879 4628 6348 8608 9919
0950 2481 3904 4743 6376 8824
1039 2517 4014 4745 6408 8890
1117 2578 4050 4810 6521 8989
1158 2674 4072 4891 6560 9011
1180 3010 4125 4932 6618 9140

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:28/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 859408
2nd Prize Rs.7000/- 94810
3rd Prize Rs.3500/-
15315 26406 37501 48639 59780
61849 72871 82107 83595 94248
4th Prize Rs.200/-
0290 1770 3019 6149 6250 7063 7717
8451 9434 9889
5th Prize Rs.100/-
1508 3925 4592 5293 5333 6056 7271
8311 8931 9365
6th Prize Rs.50/-
0175 1783 2700 4354 5927 7443 9064
0272 1883 2813 4392 5966 7625 9084
0302 2002 3120 4399 6001 7734 9168
0310 2139 3124 4619 6066 7763 9247
0404 2198 3140 4665 6097 7810 9506
0428 2292 3461 4855 6154 7968 9544
0548 2295 3473 4894 6231 8161 9659
0873 2344 3624 4979 6237 8629 9711
1012 2506 3765 5035 6283 8660 9853
1137 2515 3803 5181 6377 8695 9991
1147 2518 4038 5195 6438 8791
1261 2533 4107 5281 6633 8920
1306 2541 4137 5526 6653 8928
1315 2549 4307 5558 6692 8966
1349 2620 4328 5893 7122 8968

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 469206
2nd Prize Rs.7000/- 71538
3rd Prize Rs.3500/-
14157 25402 36491 47501 58510
69720 71931 82429 82984 93657
4th Prize Rs.200/-
0026 4692 4711 5137 5740 6344 6378
6441 9590 9729
5th Prize Rs.100/-
0430 3259 6229 6534 6652 7453 8330
8420 8884 9491
6th Prize Rs.50/-
0077 1445 2928 4998 6494 7667 9103
0085 1499 3181 5058 6549 7745 9129
0350 1526 3408 5131 6658 7875 9216
0404 1645 3412 5223 6709 7895 9254
0557 1808 3479 5375 6915 8105 9311
0683 1824 3550 5382 6933 8115 9576
0713 1863 3836 5718 7089 8153 9586
0720 1915 3925 5815 7128 8165 9609
1000 2037 4081 5906 7145 8380 9789
1114 2249 4321 6076 7159 8425 9878
1246 2331 4356 6191 7231 8820
1308 2463 4690 6343 7294 8821
1327 2464 4798 6354 7400 8966
1364 2813 4848 6428 7513 9037
1422 2865 4855 6492 7523 9080

# సుదీర్ఘ విచారణ

≫ రులు తనకు 160 సిఆర్‌పిసి నోటీసు ఇవ్వడంతో విచారణకు వచ్చానని, ఈ క్రమంలో అధికారులు అనేక అంశాలపై ప్రశ్నించారని, ఇందులో తనకు తెలిసిన అంశాలపై సమాధానాలు చెప్పానని తెలిపారు. వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ పారదర్శకంగా జరగాలని తాను కోరానని, అవసరం అయితే మరోసారి విచారణకు హాజరు కావాల్సి వుంటుందని సిబిఐ అధికారులు వెల్లడించారని, దానికి తాను సిద్దంగా వున్నట్లు చెప్పానని ఆయన తెలిపారు. సిబిఐ అధికారుల సందేహాలను తాను నివృత్తి చేశానని ఆయన తెలిపారు. ఈ కేసులో తన విచారణకు సంబంధించి ప్రజలకు అన్ని వివరాలు తెలియజేయాలనే కారణంగా ఆడియో, వీడియో అనుమతిని కోరారని, అందుకు సిబిఐ అధికారులు అనుమతించలేదని ఆయన తెలిపారు. కాగా వివేకాంద రెడ్డి హత్య కేసును కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని అవినాష్ రెడ్డి తెలిపారు. విచారణకు సంబంధించిన అంశాలను తాను బహిర్గతం చేయలేనని ఆయన వెల్లడించారు. అంతకు ముందు అవినాష్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని లోటస్ ఫాండ్‌లో వున్న వై.ఎస్ సతీమణి విజయమ్మను కలిశారు. విజయమ్మతో భేటీ అయిన తరువాతే అవినాష్ రెడ్డి సిబిఐ కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు.

ఈకేసులో ఇప్పటికే 248 మంది వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు సేకరించడం విదితమే. ఈ వాంగ్మూలం ఆధారంగా సిబిఐ అధికారులు తాజాగా అవినాష్ రెడ్డిని విచారించారని తెలిసింది. 2019 మార్చి నెలలో జరిగిన వివేకానంద రెడ్డి హత్య అప్పట్లో సంచలనం రేపింది. మొదట ఈ కేసును ఎపి పోలీసులు విచారించగా ఆ తరువాత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ చేబట్టింది. ఈ కే సులో అవినాష్ రెడ్డిపై ఆరోపణలు వచ్చినా ఆయనను ఇప్పటి వరకు విచారణకు పిలువలేదు. తొలిసారిగా సిబిఐ ఆయన్ను విచారించింది. మరోవైపు అవినాష్‌రెడ్డి విచారణ సందర్భంగా వైఎస్సార్సీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిబిఐ కార్యాలయానికి రావడంతో అక్కడ్డ ఎలాంటి ఉద్రిక్తలు తలెత్తకుండా వుండేందుకు పోలీసు లను మొహరించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను కూడా మొహరించారు. విచారణ తరువాత అవినాష్ రెడ్డి వెళ్లిపోగా ఆయనతో పాటు కార్యకర్తలు తరలివెళ్లారు.

**మరో ఐదుగురిరి సిబిఐ తాఖీదులు, ఫిబ్రవరి 10న విచారణకు రావాలని ఆదేశం:** ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో ఐదుగురికి సిబిఐ అధికారులు తాజాగా తాఖీదులు జారీ చేశారు. ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా వున్న ఉమాశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి, శివశంకర్ రెడ్డిలకు సిబిఐ తాఖీదులు జారీ చేసింది. వీరిని ఫిబ్రవరి 10వ తేదిన కోఠిలోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని ఆదేశించారు.

## మొఘల్ గార్డెన్స్ .. ఇక 'అమృత్ ఉద్యాన్'

≫ ఇకపై సరికొత్త నామధేయంతో కొనసాగనున్న ఈ ఉద్యానవనాన్ని ద్రౌపది ముర్ము రేపు ప్రారంభించనున్నారు. కాగా ప్రజల సందర్శన నిమిత్తం ఈ అమృత్ ఉద్యాన్‌ను జనవరి 31 నుంచి మార్చి 26 వరకు తెరిచి ఉంచుతారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఈ ఉద్యానవనం పూర్తిగా వికసించిన రంగురంగుల పువ్వులతో ఆహ్లాదకరంగా ఉంటుంది. 75 ఏళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగానే ఈ గార్డెన్స్‌ను అమృత్ ఉద్యాన్‌గా నామకరణంచేస్తున్నట్లు రాష్ట్రపతి ప్రెస్ అకాడమీ డిప్యూటీ కార్యదర్శి నవికా గుప్తా తెలిపారు. శీతాకాలంలో ప్రతి ఏటా ఈగార్డెన్స్‌ను సందర్శకులకోసం తెరిచి ఉంచుతారు.

ఈ గార్డెన్‌ను ఎడ్విన్ ల్యూత్యేన్స్ డిజైన్‌చేసారు. 15 ఏకరాల్లో ఈ గార్డెన్‌ను విస్తరించారు. ముఘల్, ఇంగ్లీష్ పద్దతుల్లో వీటిని పెంచుతున్నారు. ప్రధాన గార్డెన్ రెండు ఛానళ్లుగా ఉంటుంది. నలుగుమూలల గార్డెన్ వచ్చేవిధంగా ముఘల్ ల్యాండ్‌స్కేప్‌తో రూపొందింది. మొత్తం ఆరు లోటస్‌ఆకారంలోని ఫౌంటేన్లు నిరంతరం పనిచేస్తుంటాయి. ఈ ఉద్యానవనంలో 2500 రకాల దహిలియాస్, 120 రకాల గులాబీలు ఉంటాయి. ఆర్కిటెక్ట్ కెటి రవీంద్రన్ మాట్లాడుతూ ఈ ఉద్యానవం పేరు మార్చడం సహేతుకం కానేకాదని గార్డెన్‌ను పర్షియన్ స్టైల్‌లోరూపొందించామని అందుకే ముఘల్ గార్డెన్స్ అని పేరుపెట్టారన్నారు. ఎడ్వర్డ్ ల్యూథియేన్స్ వైస్‌రాయ్ హౌస్‌ను డిజైన్‌చేసారని, ఇపుడు ఆభవనాన్ని మనం రాష్ట్రపతిభవన్ అని పిలుస్తున్నా మన్నారు. ఈ భవనం మొత్తం ముఘల్ శైలి ఉట్టిపడుతుందని, ఆయన చెప్పారు. ఎపిజె కలాం, రామ్‌నాథ్‌కోవింద్‌కాలంలో మరిన్ని గార్డెన్స్‌ను అభివృద్ధిచేసారు. వీటిలో రెండు ఔషధ వనమూలికల గార్డెన్స్ ఉన్నాయి. బోన్సాయి గార్డెన్‌కూడాఉంది. రాష్ట్రపతి కలాం మణిపురితరహా మేధోకుటీరాన్ని నిర్మించారు.

## యువ నాయకత్వాన్ని తయారు చేస్తా

≫ బాధపడిందన్నారు. వారి సంగతి రాముడు (చంద్రబాబునాయుడు) చూస్తాడని పేర్కొన్నారు.

**వైఎస్సార్సీది సామాజిక అన్యాయం :** వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక సామాజిక అన్యాయం చేస్తోందని నారా లోకేష్ విమర్శించారు. గత ంలో దివంగత ఎన్టీఆర్ బిసిలకు 20శాతం రిజర్వేషన్లు కల్పిస్తే చంద్రబాబునాయుడు 34శాతంకు పెంచారన్నారు. అయితే సిఎం జగన్‌రెడ్డి కేవలం 24శాతం మాత్రం అమలు చేస్తుండడంతో 15వేల మందికి ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం లేకుండా పోయిందన్నారు. చంద్రబాబుపై ఉన్న కోపం బిసిలపై చూపుతారా అని ప్రశ్నించారు. బిసిల్లో 140 కులాలు ఉంటే కేవలం 4కులాలకు మాత్రమే ఆర్థికసాయం అరకొరగా ఇచ్చారని మిగతా కులాలను పట్టించుకోలేదన్నారు. గతంలో తాము అమలు చేసిన ఆదరణ పథకాన్ని ఎత్తేశారన్నారు. రాష్ట్రంలో పన్నులు విపరీతంగా పెంచేశారన్నారు. సామాన్యులు బ్రతికే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. ఓ చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాక్కుంటున్నారన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు ఉరితాళ్లుగా మారుతున్నాయని మీటర్ల కొనుగోలులో భారీ స్కాం జరిగిందని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వ విధానాలతో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి నెలకొందన్నారు. కాగా పాదయా త్రలో భాగంగా నారా లోకేష్ మార్గమధ్యంలో రైతులు, విద్యార్థులు, ప్రజలను కలిసి వారి సాధక బాధలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అర్థాంతరంగా ఆగిపోయిన వాల్మీకి, కురబ సంక్షేమ భవనాన్ని పరిశీలించారు. అనంతరం వాల్మీకి సంఘం, వన్నియకులక్షత్రియ సంఘం నేతలు, కార్యకర్తలతో వేర్వేరుగా సమావేశమయ్యారు. నారా లోకేష్ వెంట పాదయాత్రలో ఎంపి రామ్మోహన్‌నాయుడు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, అమర్‌నాథ్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా॥ సిపాయి సుబ్రమణ్యం, స్థానిక నేతలు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

29-1-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
అష్టమి మ.01-49; భరణి రా.12-34
వర్జ్యం ఉ.09-57 ల 11-34
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

### వార్తాఫలం

**మేషం:** వృథా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మిథునం:** ప్రముఖులను సందర్శిస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** మీ శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. ఆకస్మిక గృహ ప్రాప్తి.

**సింహం:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల పట్ల అప్రమత్తత అవసరం.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** అకారణంగా ఆందోళన చెందుతారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**మకరం:** ఉద్యోగులకు స్థాన చలనం. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**కుంభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. ప్రముఖులతో పరిచయం.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్







# నేత్ర పర్వం.. అరసవిల్లి సూర్యనారాయణ నిజరూప దర్శనం

## ఘనంగా రథసప్తమి వేడుకలు
## స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు
## ఇతర రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన భక్తులు

**శ్రీకాకుళం, జనవరి 28 ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవం అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి వారి జయంతి సందర్భంగా నిర్వహించిన రథసప్తమి వేడుకలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. సూర్య జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హరిజవహర్ లాల్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి తొలిపూజలు ప్రారంభించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ దేవాలయ అర్చకులు కమిషనర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.హరి సూర్యప్రకాష్ స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ రథసప్తమి పర్వదినాన స్వామికి తొలిపూజలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. శ్రీ సూర్యనారాయణస్వామి నిజరూప దర్శనం ఆనందం కలిగించిందని, స్వామి వారి దర్శనానికి ఆంధ్ర భక్తులే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌ఘడ్‌తో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు పాల్గొనడం విశేషమన్నారు. జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, వివిధ శాఖల సమన్వయంతో రథసప్తమి వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. తద్వారా భక్తులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, భక్తులు నిబంధనలు పాటిస్తూ దర్శనాలు చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

**స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు:** రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్‌సీదిరి అప్పలరాజు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్లు పిరియా విజయసాయిరాజ్, చిన్న శ్రీను, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాసరావు, పాలవలస విక్రాంత్, రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు, బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారాం దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.

**స్వామి వారిని దర్శించుకున్న అధికారులు:** ప్రిన్సిపల్ సెక్రటరీ ఫర్ హోం, డిఐజి విజయకుమార్, విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.సన్యాసినాయుడు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జిఆర్.రాధిక, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతిదంపతులు, ఇతర అధికారులు స్వామి వారిని దర్శించుకున్నారు.



## రాష్ట్రప్రజలపై స్వామివారి ఆశీస్సులుండాలి
### తిరుమలేశుని దర్శించుకున్న సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు రాష్ట్రప్రజలకు కలగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. మాఘమాసంలో సూర్యజయంతి వేళ దేవదేవుడిని దర్శించుకోవడం సంతోషకరమన్నారు. ఒకరోజు మినీబ్రహ్మోత్సవంగా శనివారం ఉదయం నుండి రాత్రి వరకు జరిగే సప్తవాహనసేవలకు విచ్చేసిన భక్తులకు టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు, సేవలు అందిస్తున్నారని సిఎస్ అభినందించారు. డాక్టర్ జవహర్‌రెడ్డి దంపతులు శనివారం వేకువజామున ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి అధికారులు జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న జవహర్‌రెడ్డి దంపతులు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని సన్నిధిలో మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. జెఇఒలు వీరబ్రహ్మం, సదాభార్గవి, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలండర్, డైరీలను బహూకరించారు. అనంతరం రథసప్తమి వేడుకల సందర్భంగా జరిగిన తొలివాహనం సూర్యప్రభవాహన సేవలో డాక్టర్ జవహర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

# సప్తగిరుల్లో శాస్త్రోక్తంగా సప్తవాహన సేవలు

## సూర్యప్రభతో మొదలై చంద్రప్రభతో సమాప్తం





**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమిఘడియల్లో శేషాచలంకొండల్లోని సప్తగిరులపై ఒకేరోజు సప్తవాహనాలపై శ్రీమలయప్పస్వామి భక్తులకు కటాక్షమిచ్చారు. సూర్యజయంతి పర్వదినాన శనివారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా బంగారు అశ్వాలతో పూన్చిన బంగారుసూర్యప్రభవాహనాన్ని మలయప్పస్వామి వాహనమండపం వద్ద వేంచేపుచేశారు. ఆలయ అర్చకులు, అధికారుల కర్పూర హారతులతో,అశేష భక్తజనం గోవింద నామస్మరణల మధ్య ఏడుకొండల స్వామి ఉత్సవమూర్తి మలయప్ప ఏడుగుర్రాలున్న సూర్యప్రభ అధిరోహించి మాఢవీధుల్లో ఊరేగారు. రథ సప్తమి పర్వదినాన్ని తిరుమలలో క్రీస్తుశకం 1564నుండి జరుపుతున్నట్లుగా శాసనాధారాలు ఉన్నాయి. సూర్యోద యం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. కోవిడ్‌తో రెండేళ్ళ తరువాత మాఢవీధుల్లో రథసప్తమి వాహనసేవలు శని వారం జరగడంతో ఏడు వాహనసేవలను వీక్షించి ఏడుకొం డలవాడి ఆశీస్సులందుకునేందుకు అశేషసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం,ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా టీ,పాలు, కాఫీ, అల్పాహారం, అన్నప్రసాదాలు,తాగునీరు అందించారు. రథసప్తమి వాహనసేవల్లో అత్యంత ప్రధానమైంది సూర్యప్రభవాహనం. మలయప్పస్వామివారు సూర్యప్రభవాహనంపై ఆలయ మాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చాడు. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే సూర్యభగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.50గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు ఉదయ త్పూర్వం నుండి ఎంతోమంది భక్తులు ఆసక్తితో నిరీక్షించి భక్తితో పారవశ్యంచెందారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి దంపతులు, బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, టిటిడి జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, జిఓలు బాలిరెడ్డి, గిరిధర్, ఆలయ ఏవిఎస్‌ఓ అల్లం సురేంద్ర, భక్తులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

**వేడుకగా గరుడ,చక్రస్నానం:** రథసప్తమి పర్వదినాన ఒకేరోజు వివిధ సమయాల్లో వరుసగా ఏడు వాహనాలు తొలివాహనంగా సూర్యప్రభ, చిన్నశేష,గరుడ, చక్రస్నానం, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై దేవదేవుడు మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి భక్తకోటిని కటాక్షించారు. చివర వాహనంగా రాత్రి 8గంటలకు చంద్రప్రభ వాహనంపై చల్లని దేవుడు మలయప్ప స్వామి దర్శనమివ్వడంతో భక్తులు మెల్లగా మాఢవీధుల్లోని గ్యాలరీల్లోంచి ఇంటిముఖం పట్టారు. సకలసేవలు భక్తులకు సంతృప్తికరంగా అందించడంతో స్వామివారిని వీక్షించి భక్తులు పులకించారు. వాహనసే వల్లో అత్యంత ప్రధానమైన గరుడసేవ, చక్రస్నానం మహోత్సవాన భక్తులు పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలాచరించి మోక్షం పొందారు. రథసప్తమి పర్వది నం సందర్భంగా శనివారం ఆలయంలో అన్ని సేవలు రద్దు చేశారు. విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసి, పూర్తిగా సర్వదర్శనంలోనే భక్తులు మూలవిరాట్టును దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. ఒకరోజు మినీబ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు సుమారు 1.50లక్షల మంది వరకు భక్తులు తిరుమలలో ఉండటం విశేషం.



## ఒబెరాయ్ హోటల్‌కు తిరుపతిలో 20 ఎకరాలు స్థలం
### కేటాయింపులపై పర్యాటకశాఖ ఎండి కన్నబాబు పరిశీలన

**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం. పర్యాటకకేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిలో భాగంగా తిరుపతినగరంలో అలిపిరి రోడ్డులో పర్యాటక స్థలం 20 ఎకరాలను లీజ్ కం రెంట్ విధానంతో ఒప్పందపత్రాలను మార్చుకోవడం జరిగిందని రాష్ట్రపర్యాటకశాఖ ఎండి కన్నాబాబు తెలిపారు. శనివారం మధ్యాహ్నం తిరుపతి అలిపిరిరోడ్డులోని దేవలోక్ వద్ద ఉన్న స్థలాన్ని లీజ్ కం రెంట్ ఒప్పందపత్రాలను ఒబేరాయ్ హోటల్‌లోని ప్రతినిధి రాజారామన్‌శంకర్, పర్యాటక ఎండి కన్నాబాబు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒబెరాయ్ హోటల్స్ ప్రతినిధులకు పూర్ణకుం భం స్వాగతం పలికి భూ కేటాయింపులు వివరించారు. దాదాపు 100 కోట్ల రూపాయలతో ఈప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. పర్యాటకశాఖకు ఆదాయం సమకూర్చడం, వసతుల వంటివి కలగనున్నాయనిచెప్పారు. అలిపిరి వద్ద పర్యాటకశాఖ స్థలం 50 ఎకరాలు ఉండగా ఇందులో జూపార్కుబఫర్‌జోన్‌గా 7.37 ఎకరాలు, 10.32 ఎకరాలలో దేవలోక్‌నిర్మాణాలు, 20 ఎకరాలలో ఒబేరాయ్ హోటల్ నిర్మాణాలు సాగనున్నాయన్నారు. శనివారం ఈ సందర్భంగా అలిపిరి వద్ద ఒబేరాయ్ హోటల్ ప్రతినిధులకు కేటాయించిన స్థలం హద్దులను చూపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఒబేరాయ్‌హోటల్ సిఇఓ ,ఎండి విక్రమ్ ఒబేరాయ్, కార్పొరేట్ అఫైర్స్ ప్రెసిడెంట్ రాజారామన్‌శంకర్, ఆఫీసర్ కల్లోల కుందా, పర్యాటకశాఖ ఆర్‌డి రమణప్రసాద్, డివిఎం గిరిధర్‌రెడ్డి ,డిటిఓ రూపేంద్రనాథ్‌రెడ్డి ,ఇఇ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సత్యవ్రత భాస్కరక్షేత్రంలో రథసప్తమి వేడుకలు

**శ్రీకాళహస్తి, జనవరి 28 ప్రభాతవార్త:** సత్యవ్రత భాస్కర క్షేత్రంలో పురాణ ఇతిహాసాలు పేర్కొంటున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతీ, సాంప్రదాయాల్లో రథసప్తమి విశిష్టమైన పర్వదినంగా భావిస్తారు.ఇంటింటా సూర్యపూజలను నిర్వహించి సూర్యదేవునికి విశేష పూజలను నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శనివారం పూజల్లో ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు పాల్గొన్నారు. ఉదయం నుంచి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రథసప్తమి సందర్భంగా సూర్యదేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు.ఈ అభిషేకాల్లో ఇఓ వికెసాగర్‌బాబు దంపతులు పాల్గొని పూజలు జరిపించారు. ఆలయ ఇఓ సాగర్‌బాబు పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్యదేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కుకున్నారు. అలాగే జలవినాయకుని సమీపంలోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు.



**సూర్యపుష్కరిణి జలాలతో ..**ఇక్కడే వెలసియున్న సూర్యపుష్కరిణి జలాలతో గతంలో స్వామి అమ్మవార్లకు నిత్యం అభిషేకాలను నిర్వహించే వారు. ఇక్కడి సూర్యపుష్కరిణి విశిష్టత గురించి పురాణాల్లో చెప్పబడి వుంది. సూర్య ప్రభ వాహనంపై స్వామి వారిని వుంచి గ్రామోత్సవం నిర్వహించారు.

**ఊరేగింపు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోశనివారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో అభిషేకాల నిర్వహణ తరువాత స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలించారు. ఉత్సవంతో పాటు ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు రాగా వాహనాల మండపం వద్ద శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై ప్రతిష్టించారు.పూజలు నిర్వహించి ఉత్సవాన్ని కదలించారు.ఉత్సవాలతో పాటు ఆలయ ఇన్స్‌పెక్టర్ నాగభూషణం , ఆలయ ఉత్సవ ఉభయదారులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది, ఉత్సవానికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా ఎఎస్ఐ జనార్ధన్‌నాయుడు పర్యవేక్షించారు.

# భోళాశంకరుని సన్నిధి భక్తులకు పెన్నిధి

## తగ్గని రద్దీ: 20 వేల మంది దర్శనం


శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతు పూజల దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. శనివారం అధికారులు అందించిన సమాచారం మేరకు 20 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే నాలుగువేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 65 అభిషేకాలు,36 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు.శనిశ్వరాభిషేకాలు 71 జరిపించుకున్నట్లు ప్రకటించారు.శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఇక ఇక్కడ పూజల్లో వచ్చిన సంభావనలను పంచుకోవటానికి పని చేస్తున్న వారు పడుతున్న గొడవలు పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఎప్పుడైనా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇలా జరిగిందా? అని ముక్కున వేలేసుకుంటున్నారు.ఏదో ఒక రాజకీయ పార్టీ ముసుగుతో ఇక్కడ చేరుతున్న వారు విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు.వారిని ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఎవరిని బయటకు పోమ్మంటే ఏమౌతుందో అనే భావం అధికారుల్లో చోటు చేసుకుంది. గతంలోఎన్నడూ లేనంత మంది దళారులు ఆలయంలో దర్శనమిస్తున్నారు.అధికారులు అందించిన సమాచారం మేరకు దర్శనం టిక్కెట్లు 2403 అమ్ముడుపోయాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి ప్రసాదాల అమ్మకాలు కూడా సుమారు 20 వేలు దాటాయి.

**ప్యాకేజీలతో భక్తుల నెత్తిన టోపి:** భక్తులు భక్తి భావంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తే ఇక్కడ నిలువుదోపిడికి గురౌతునన్నట్లు వాపోతున్నారు. బస్సు దిగినా, కారులో వచ్చినా లాడ్జిలతో పాటు ప్యాకేజిల సంప్రదాయం చోటు చేసుకుంది. గదితో పాటు సుదర్శనం అంటూ మభ్యపెడుతున్నారు. పట్టణంలోని లాడ్జిల్లో హెచ్చుశాతం ఒక వ్యక్తి పర్యవేక్షణలోనే సాగుతుంది. ఆయన ఆటోల వారితో ఒప్పందాలు. తమ లాడ్జిలకే వచ్చిన వారిని తీసుకొస్తే 'మీకు సగం మాకు సగం' అంటూ ఒప్పందం చేసుకొని గదులు చూపకుండానే ఆటోల వారు భక్తుల్ని మభ్యపెడుతున్నారు. వారికి చెప్పు మాట ఒక్కటే ఇక్కడ గదుల కొరత తొందరగా తీసుకోండి లేకుంటే గదులు దొరకవు.అంటూ భయపెట్టి ఒప్పిస్తున్నారు. లాడ్జిల యజమాని వద్ద తమ వాటా తీసుకుంటున్నారు. ఇక వారి తిప్పలు వారివే.ఇక ఈ లాడ్జిల నిర్వాహకులు పోలీసు బాసులకు గుట్టు చప్పుడు లేకుండా వారికి కావాల్సిన నజరానాలు అందిస్తున్నారు కాబట్టి వారు ఏం జరిగినా పట్టించుకోరు. చెన్నై నుంచి వచ్చే బస్సులు, రైల్వేస్టేషన్లో రైళ్ళు వచ్చినపుడు ఆటోల వారి హంగామా చూడతరమా? అన్నట్లు మారింది.ఇవన్నీ పోలీసులకు తెలుసు కానీ మాకేం సంబంధం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కారణం ఆటోల వారి నుంచి మామూళ్ళు.ఇలా శివయ్య సేవలకు వచ్చే భక్తులు నోచ్చుకునే విధంగా వ్యవస్థ మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరిదిద్దే ప్రయత్నం చేయాలని పలువురు పరిశీలకులు కోరుతున్నారు.



## ఎస్వీబిసిట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎస్వీబిసిట్రస్ట్‌కు ఓ దాత 10 లక్షల రూపాయలు విరాళమందించారు. ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘవేంద్ర 10లక్షల రూపాయలు విరాళాల డిడిని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి శనివారం ఉదయం అందజేశారు. ఈ సంస్థ ఇప్పటికే టిటిడికి 20లక్షలు విరాళంగా అందజేసింది.



## ఆకట్టుకున్న 'ఆదిత్యహృదయం' సూర్యాష్టకం

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమి పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం తిరుమలలో జరిగిన తొలివాహనం సూర్యప్రభవాహన సేవలో టిటిడి తిరుపతి శ్రీవేంకటేశ్వర బాలమందిరంలో చదువుకుంటున్న వందమందికిపైగా విద్యార్థులు ఆలపించిన 'ఆదిత్యహృదయం','సూర్యాష్టకం' సంస్కృతశ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమాఢవీధిలోకి సూర్యప్రభవాహనం చేరుకోగానే విద్యార్థులు లయబద్ధంగా శ్లోకాలు ఆలపించారు. గతంలోనూ ఏడాదికోసారి జరిగే వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు,ఇతర ఉత్సవాల్లోనూ బాలమందిరం విద్యార్థులు శ్రీనివాసగద్యం తదితర శ్లోకాలను ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. సూర్యుడు సకల రోగనివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత.ఔషధీపతి అయిన చంద్రుడుకూడా సూర్యతేజంవల్లనే ప్రకాశిస్తూ వృద్ధిపొందుతున్నాడు. ఈ ఆదిత్య హృదయం, సూర్యాష్టకమ్‌లో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహ ర్‌రెడ్డి దంపతులు, బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్,టిటిడి జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి,సివిఎస్‌ఓ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇనాగేశ్వరరావు,ఆలయ డిప్యూటీ ఇఓరమేష్‌బాబు, బాలమందిరం విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మచిలీపట్టణంలో భారీగా దోపిడీ
# 150కాసుల బంగారం, రూ. లక్ష నగదు చోరీ

**మచిలీపట్టణం,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా మచిలీపట్టణంలో రాజుపేట లో భారీ గృహదోపిడి జరిగింది. సుమారు రూ.6లక్షలు విలువ చేసే 150 కాసుల బంగారం, రూ.లక్ష నగదును దొంగలు చోరీ చేసారు.ఈ ఘటనను ఆలస్యంగా గుర్తించారు. మచిలీపట్టణంలోని రాజుపేటలో నివాశముంటున్న పద్మనాభుని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి గృహ ప్రవేశానికి వెళ్ళారు. ఆయన శనివారం ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి దగ్గరకు వేసి ఉన్నట్లు గుర్తించారు.ఇల్లంతా చెల్లాచెదురుగా ఉంది.దాంతో భయంతో ఇంట్లో బీరువాలను చూడగా వాటిలో ఉంచిన 150 కాసుల బంగారు నగలు,రూ.లక్ష నగదు దొంగిలించుకుని వెళ్ళినట్లు గుర్తించారు.ఆ వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదు చేసారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.జనంరద్దీగా ఉండే ప్రాంతంలో చోరీ జరగడం స్థానికుల్లో భయాందోళనలను కలిగిస్తోంది.పోలీసులు ఈ కేసుకు సంబందించి కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని నేరశోధన చేస్తున్నారు. పాత నేరస్తులపై వారు దృష్టిపెట్టారు.

# పట్టాభి ఒక పనికిమాలిన వ్యక్తి

## ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త :** పట్టాభి ఒక పనికిమాలిన వ్యక్తి. పట్టాబి ఎంతో సేపు ఒకరిపై బురదజల్లే కార్యక్రమం తప్ప ఆయనకు, ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం ఆయన ఉద్దేశ్యం ఈ పనికిమాలిన బోర్డులు, చైర్మన్లు అంటున్నారని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం హయాంలో కుల కార్పొరేషన్‌లు ఇవ్వలేకపోయారు కావున పదవులు అనుభవించే వారందరు ప్రజలు సేవలు చేస్తున్నారని అన్నారు వారి చేసే సేవా కార్యక్రమాలకు అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి పదవులు ఎందుకు పూర్వ టీడీపీ ప్రభుత్వం ఎందుకు కార్పొరేషన్‌లు పెట్టలేకపోయిందని అన్నారు. బావనపాడుపోర్టు, మచిలీపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు, ఎందుకు వారి హయాంలో నిర్మించలేక పోయారని ప్రశ్నిం చారు. పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చాలని చైర్మన్లు, డెరెక్టర్లు పెట్టడం జరిగింది. ఇవన్నీ టిడిపి హాయాంలో ఎందుకు చేయలేకపోయారు. ఎదుటివారి మీద బురద జల్లాలి అనేదే పట్టాబి ప్రధాన ఉద్దేశ్యం. ఇన్ని సంవత్సరాలు పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లు మన ప్రభుత్వ నిర్మించి అక్కడి ప్రజల చిరకాలం కోరిక మన రాష్ట్ర ముఖ్యమంత్రి తీరుస్తున్నారని అన్నారు.

## సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమకు అవార్డు

**తడ, జనవరి 28 ప్రభాతవార్త:** తడకు సమీపంలోని శ్రీసిటి పారిశ్రామికవాడలో సిద్ధార్థ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు అతిపెద్ద దిగుమతిదారు అవార్డు లభించింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ అవార్డు లభించినట్లు శ్రీసిటి ప్రతినిధులు తెలిపారు. అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవం 2023 సందర్భంగా విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉన్నతాధికారులు ఈ అవార్డును కంపెనీ ఎండి నిశ్చల్‌పాధ్యకి అందజేశారు. ఏడాది కాలంలో సిద్ధార్థ లాజిస్టిక్స్ 1.47 లక్షల కోట్ల దిగుమతులతో పాటు 16293 కోట్ల దిగుమతి సుంకం చెల్లించిందన్నారు. పరిశ్రమ సిబ్బంది అత్యుత్తమ పనితీరు, సమష్టి కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కినట్లు నిశ్చల్‌పాధ్య తెలిపారు. ఇది తమకెంతో గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. శ్రీసిటి ఎండి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఈ సందర్భంగా సిద్ధార్థ లాజిస్టిక్స్ వారికి అభినందనలు తెలిపారు. అతిపెద్ద దిగుమతిదారుతో పాటు దిగుమతి సుంకం చెల్లింపుదారుగాను ర్యాంకు సాధించడం పట్ల శ్రీసిటికి కూడా గర్వకారణంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఫ్రీ ట్రేడ్ మరియు వేర్ హౌసింగ్ జోన్ ఒక అవకాశంగా భావించి సిద్ధార్థ లాజిస్టిక్స్ 2014లో ఇక్కడ తన యూనిట్‌ను ప్రారంభించింది. ఇది వివిధ విదేశీ, స్వదేశీ కంపెనీలకు చెందిన డిఫెన్స్ ఏరోస్పేస్, బంగారు లోహాలు తదితర ఉత్పత్తులకు గిడ్డంగి సదుపాయాలను కల్పిస్తూ కస్టమర్లకు ఎంతో ప్రయోజనకరంగా, లాభదాయకంగా ఉంటూ అభివృద్ధి పురోగమన బాటలో పయనిస్తోంది.



సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమకు అవార్డు బహూకరిస్తున్న దృశ్యం

వాణిజ్య పంటల్లో ప్రధానంగా పత్తి సాగు జూదంగా మారి రైతుల జీవితాలతో ఆట లాడుతోంది.ప్రకృతి వైపరీత్యాలకుతోడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా పత్తి రైతులు తీవ్రంగా ఒడిదుడుకులు ఎదుర్కొంటు న్నారు.ఈసారైనా వాణిజ్య పంటలు సాగుచేసిన రైతాంగం తీవ్ర ఆందోళన ఎదుర్కొంటున్నారు. ఒకవైపు తుఫానులు, భారీ వర్షాలు, వరదలు, మరోవైపు కల్తీ, నకిలీ విత్తనాలు, అంతుబట్టని తెగుళ్లు,తీరా పంటచేతికొచ్చే సమయానికిమార్కె ట్లో ధరలు పతనం వెరసి వాణిజ్య పంటలు రైతుల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. పత్తిదిగుబడి, వాటిధరలపై ఎన్నో ఆశలు పెట్టు కున్న రైతులకు అంతంత మాత్రంగా దిగుబడి అయినప్పటికి అమ్ముకోవడానికి ధరలు పతనం కావడం జీర్ణించుకోలేకపోతున్నారు. ఫలితంగా భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తోందని పత్తి రైతులు నిరాశతోఉన్నారు. వాణిజ్య పంటలను నమ్ముకుని అధికశాతం వెళ్లింది. భారీగా పెట్టుబ డులు పెట్టిన కౌలురైతులు మరింత దయనీ యంగా ఉన్నారు. మన దేశంలో ఆహార పంట అయిన వరితర్వాత పోటీగా పండిస్తున్న పంట పత్తి అని చెప్పుకోవచ్చు. పత్తి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అధిక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశంలో పత్తిపంట సాగుపై 60 లక్షల మంది రైతులు ప్రత్యక్షంగానూ, వాణిజ్యం, ప్రాసెసింగ్ లాంటి పరోక్షపద్ధతుల్లో మరో 4.50కోట్లమంది ప్రజలు ఆధారపడి ఉన్నారు.ప్రపంచ వ్యాప్తంగా లెక్క చూసుకుంటే 854.34 లక్షల ఎకరాల్లో పత్తి సేద్యం జరుగుతోంది. ఇందులో భారత దేశంలో 226.65లక్షల ఎకరాలను సగటు పత్తి సాగు చేస్తున్నారు. సాగు విస్తీర్ణంలో ప్రథమ స్థానంలోఉన్నా,ఉత్పత్తిలో చాలాదిగువస్థానంలో ఉంది. చైనా 60.75లక్షల టన్నులతో మొదటి స్థానంలో ఉండగా, అమెరికా రెండో స్థానంలో, భారత్ మూడోస్థానం,పాకిస్థాన్ నాల్గవ స్థానం లోఉన్నాయి.భారతదేశం ప్రపంచ సగటు కన్నా చాలా తక్కువగానేఉంది.ఈ పరిస్థితుల్లోఅంతర్జా తీయ ఏజెన్సీలు2022-23లో ప్రపంచవ్యాప్తం గా పత్తి ఉత్పత్తి తగ్గుతుందని తెలిపాయి.

# రైతుల జీవితాల్లో పత్తి కల్లోలం

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఒకప్పుడు తెల్ల బంగారంగా విరాజిల్లిన పత్తిసాగు నేడు రైతుల జీవితాల్లో కల్లోలాన్ని సృష్టిస్తోంది.అతివృష్టి, అనావృష్టి, చీడపీడలతో దిగుబడులు తగ్గడం, ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరంగా లేకపోవడం, బహిరంగ మార్కెట్లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల మధ్య నేడు మార్కెట్లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగానికి తీవ్ర ఆందోళనను గురి చేస్తున్నాయి. దేశంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం 320 లక్షల ఎకరాల్లో పత్తి సాగుకాగా, 350 లక్షల బేళ్ల దూది ఉత్పత్తి అవుతుందని కాటన్ కార్పొరేషన్ అంచనా వేసింది. దేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పత్తి సాగు జరుగుతోంది. దేశీయ విత్తనాల స్థానే అధిక దిగుబడుల కోసం అంటూ 1965లో పత్తి సాగులో హైబ్రీడ్ విత్తనాలు ప్రవేశించాయి. ఈ విత్తనాల వల్ల కొంతమేర దిగుబడి పెరిగినా, విత్తనాల ఖర్చు, ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల పంట ఖర్చు పెరగడంతో రైతాంగానికి ఆశించిన మేర కలిసి రావడం లేదు. ఇక మార్కెట్ విషయానికి వస్తే అంతర్జాతీయ మార్కెట్లో పత్తి ధరను బట్టి దేశం నుండి ఎగుమతులు ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ మార్కెట్ కన్నా మన దేశ పత్తి ధర తక్కువగా ఉన్నప్పుడు ఎగుమతులు జరిగి ఎక్కువ ఉన్నప్పుడు ఎగుమతి స్తంభిస్తోంది. మరోపక్క ప్రపంచ మార్కెట్లో ఇతర దేశాలతో భారత పత్తిపోటీ పడలేకపోతోంది. అందుకు పత్తి రేటు ఎక్కువగా ఉండటమే కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు పత్తి రైతులకు పెద్దఎత్తున సబ్సిడీలు ఇస్తున్నాయి.అమెరికా మొత్తం పత్తి ఉత్పత్తి విలువ 200కోట్ల డాలర్లు. ఇదే సమయంలో అంతకు మించిన సబ్సిడీ రైతులకు అందుతోంది.పెద్దఎత్తున అందుతున్న సబ్సిడీతో అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల పత్తిని ప్రపంచ మార్కెట్లలో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. పత్తి ఎగుమతులు అక్టోబరు నుండి జనవరి కాలంలో దేశంనుండి ఎక్కువగా జరుగుతున్నాయి. 2022-23 సీజన్లో పత్తి ఎగుమతి 30 లక్షల బేళ్లుగా కాటన్ అసోసియేషన్ ఆఫ్ఇండియా అంచనా వేసింది. గత సీజన్ కంటే ఇది30శాతం తక్కువ.అంతర్జాతీయ మార్కెట్లో భారత పత్తి ధరకన్నా 5 నుండి 7 శాతం వరకూ ధర తక్కువగా ఉండటంతో వియత్నాం, బంగ్లాదేశ్‌లు అమెరికా నుండి పత్తిని దిగుమతి చేసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో పత్తి ధరలకు ఒడిదుడుకులు తప్పడం



లేదు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పత్తి సాగుకు గడ్డు కాలం ఏర్పడింది. మార్కెట్లలో పత్తి ధర గత కొంతకాలంగా 6 నుండి 8వేల రూపాయల వరకూ మాత్రమే కొనసాగుతోంది. ఈ పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభంలో 10 వేల రూపాయల వరకూ ధర పలికిన పత్తి ఇప్పుడు కొన్ని మార్కెట్లలో అయితే 6,100 రూపాయల నుండి గరిష్టంగా 7 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది. దీంతో భారీగా నష్టాలు వస్తున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో పత్తి లింట్, దూదికి, సీడ్ గింజలకు డిమాండ్ పడిపోవడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాదికంటే పత్తి దిగుబడి తగ్గినా ధరమాత్రం పెరగడంలేదు. గత ఏడాది సీజన్ ప్రారంభమై నుండి నెమ్మదిగా పెరుగుతూ 14,700 రూపాయలకు చేరింది. అప్పటికే రైతుల వద్ద నుండి 10 నుండి 15 శాతం పత్తి మినహా మిగిలినదంతా దాదాపు వ్యాపారులు కొనుగోలు చేసిన తర్వాత ధరను పెంచారు. దీంతో వ్యాపారులు మాత్రం లాభపడగా, రైతులు నష్టాల పాలయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్ర స్థానంలో ఉండేది. అయితే గత మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తిచేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరో పక్క అంతర్జాతీయ మార్కెట్లో పత్తికి మంచి ధరలు వస్తున్నా,తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలసి రావడం లేదు. ప్రస్తుత ధరలను బట్టి ఎకరానికి 10 వేల రూపాయల నుండి 12వేల రూపాయలు మాత్రమేవస్తోంది కానీ పెట్టుబడిమాత్రం ఎకరానికి మెట్ట భూమిలో 30వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. అదే మాగాణి భూముల్లో అయితే మరో 5వేల రూపాయలను ఎక్కువగా ఖర్చు చేశారు. కౌలు రైతులు అయితే నీటి పారకం ఉన్న భూములను ఎకరానికి 20వేల రూపాయలు,మెట్టకు 5వేల రూపాయలకు పైగా గుత్తకు తీసుకున్నారు. వానాకాలంలో తెలంగాణ మొత్తం మీద 70 నుండి 75 లక్షల ఎకరాల్లోనూ పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. పైగా గత ఏడాది కంటే పత్తి సాగు మరింత తగ్గింది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 48,95,905 ఎకరాల్లో పత్తిసాగైంది.అంతకు ముందు ఏడాది 50,67,151 ఎకరాల్లో సాగు కాగా, దాని కంటే ఈసారి దాదాపు 2లక్షల ఎకరాలు తగ్గింది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 21 నుండి 26 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 16.62లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ప్రధానంగా గుంటూరు, కృష్ణ, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా వేశారు. అయితే వానాకాలం సీజనులో జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు కురియడంతో పత్తి విత్తనాలు మొలకెత్తి వరద నీటితో మొదటిసారి పంటలు దెబ్బతిన్నాయి.అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండోసారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. రాష్ట్రంలో గత నెలలో భారీగా కురిసిన వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. అదే సమయంలో పత్తి పైర్లు చిన్న మొక్కల దశలో ఉండటంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మరికొన్ని చేలు ఇసుకు మేటలు వేసి సాగు చేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వేసిన తోటల్లో దాదాపు 5 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. అసలే తక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు కాగా దీనికి తోడు భారీ వర్షాలకు దెబ్బతినడంతో ఈసారి మరింత దిగుబడి తగ్గనుందని అంచనా. అంతేకాకుండా అధిక వర్షాలు, వాతావరణ పరిస్థితులు, నకిలీ విత్తనాలు, తెగుళ్ల తదితరకారణాలతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరానికి 15నుండి 18 క్వింటాళ్లు దిగుబడి ఆశించినా 7నుండి 8 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. దీంతో ఈ సీజనులో రాష్ట్రంలో 30 లక్షల బేళ్ల వరకూ పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ లెక్క కడుతోంది. మరోపక్క కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా తెలంగాణలో పత్తిసాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీరంగు పురుగు ప్రభావం తదితరకారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది. ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5క్వింటాళ్లు కూడా రాలేదని లెక్కతేల్చారు.2021-22 వానాకాలం సీజనులో రాష్ట్వ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయింది.ఒక బేలుకు 5.50క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తిఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్లు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం. ●

# ‘గ్రేటర్’ పరీక్ష!

**ఎ.వి.వి ప్రసాద్**

త్రిపుర

ఎన్నికల తేదీలు తెలియడంతో ఈశాన్యం రాజకీయంగా మరింత బరువెక్కింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్. ఈ మూడు చిన్న రాష్ట్రాలకు ఫిబ్రవరి 16,27న ఎన్నికలు జరుగుతాయి. చూడడానికి విస్తీర్ణంలో చిన్న రాష్ట్రాలే అయినా, రాజకీయంగా పెద్ద రాష్ట్రాలతో సమానంగానే తూగుతుంటాయి. మూడు రాష్ట్రాలలో కలిపి 180 అసెంబ్లీ సీట్లు ఉండడంతో అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికల్లో దాని ప్రభావం ఎక్కువగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ప్రస్తుతం త్రిపురలో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఐపిఎఫ్‌టి (ఇండైజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) అధ్యక్షుడు,రాష్ట్రమంత్రి అయిన ప్రేమ్‌కుమార్ రియాంగ్, తిప్రామోథా చీఫ్ ప్రద్యోత్‌మాణిక్యదేవ్‌వర్మ మధ్యగతవారం అసోంలో జరిగిన చర్చలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి.గ్రేటర్ త్రిపుర ఏర్పాటు కోసం పోరాడే శక్తులన్నీ ఏకం కావాలంటూ రియాంగ్ ఇచ్చిన పిలుపునకు స్పందన అధికంగానే కనిపిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్న ఈ రాష్ట్రంలో వామపక్షాలు, ఐపిఎఫ్‌టికి కూడా గణనీయమైన ప్రాబల్యమే ఉంది.2018లోజరిగిన ఎన్నికలలో43.6శాతం ఓట్లు, 33సీట్లతో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటికి, చాలాకాలం నుంచి ఆధిక్యతలో ఉన్న వామపక్షాలు కూడా 44.4శాతం ఓట్లతో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నాయి. అయితే సీట్లుమాత్రం 16కంటె దక్కించుకోలేకపోయాయి. ఆ ఎన్నికల్లో 7.4 శాతం ఓట్లతో ఎనిమిది సీట్లు సాధించిన ఐపిఎఫ్‌టి బిజెపితో కలిసి పోటీచేసింది గాని, ఈఎన్నికల్లో రూటు మార్చుకొనేలా కనిపిస్తోంది. త్రిపురలోని గిరిజన ప్రాంతాలతో ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని రియాంగ్ చాలా కాలం నుంచే డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఐదేళ్లలో ఒక్కసారికూడా బిజెపి తనతో ఈడిమాండ్‌పై చర్చించలేదనీ,అందుకే ఈసారి బిజెపితో కలిసినడువరాదని నిర్ణయించామనీ ఆయన అంటున్నారు.గ్రేటర్ తిప్రాల్యాండ్ కోసం2009 నుంచి వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌తోనే రియాంగ్ బృందం గత ఎన్నికల్లో బిజెపితో ఒప్పందం చేసుకొని ఉమ్మడిగా పోటీ చేసింది.ఈ ఎన్నికల్లో రియాంగ్ రూటు మార్చుకుంటే బిజెపి సీట్లు గణనీయంగా తగ్గే అవకాశాలుంటాయి. గ్రేటర్ త్రిపుర డిమాండ్ చేస్తున్న రాజకీయ పార్టీలో 20సీట్ల దాకా ఉంటాయని రియాంగ్ వాదం. అందువల్ల తమకు మద్దతిస్తేనే బిజెపితో చేయి కలుపుతామని ఆయన అంటున్నారు. నిజానికి, ఎన్నికలు జరగనున్న మూడురాష్ట్రాలలోను బిజెపి భాగంగా ఉన్న కూటములే అధికారంలో ఉన్నాయి. త్రిపురలో పూర్తి మెజారిటీతో గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి చతుర్ముఖ పోరును ఎదుర్కొనవలసిన పరిస్థితి కనిపిస్తోంది. ఐపిఎఫ్‌టితో ఈసారి పొత్తు కుదిరే



కమలం

అవకాశం లేకపోవడంతో, ప్రాంతీయ పార్టీలనుబిజెపి ప్రధానంగా ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. 2018లో విప్లవ్‌దేవ్‌ను సిఎంగా ఎంపిక చేసిన బిజెపి ఆయన పనితీరు సంతృప్తికరంగా లేకపోవడంతో మాణిక్ సాహాను సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. అయితే వర్గపోరును ఆయన కూడా ఎక్కువగానే ఎదుర్కొంటున్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే, సాహాకు సిఎం పదవి ఇవ్వరాదంటూ డిమాండ్లు వినిపిస్తుండడంతో, కొత్త అభ్యర్థికోసం పార్టీ వెదుకుతున్నట్లు సమాచారం.సిఎం అభ్యర్థిని ఇంకా ప్రకటించనప్పటికి, ఆ అంశంపై చర్చోపచర్చలు విస్తృతంగానే సాగుతున్నాయి. సుదీర్ఘకాలం త్రిపురలో అధికారం చెలాయించి గత ఎన్నికల్లో ఓడిన లెఫ్ట్‌ఫ్రంట్ ఈసారి కాంగ్రెస్‌తో చేతులుకలిపి బిజెపిని అధికారంలోకి రాకుండా చేయాలనే వ్యూహం రచిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే గతఎన్నికల్లో ఒక్క సీటు మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్ ఈసారి మాత్రం అంతకంటె ఎక్కువ ఫలితాలు ఎలా సాధించగలదనే ప్రశ్న వినిపిస్తోంది.ఇటీవల అమిత్‌షా రాష్ట్రంలో పర్యటించి ‘జన విశ్వాస్ యాత్ర’కు శ్రీకారం చుట్టిన తర్వాత బిజెపి నేతలమధ్య సయోధ్య కుదిరినట్లు కనిపిస్తున్నా, సాహా వర్గం, విప్లవ్‌దేవ్ వర్గాలు పరస్పర విమర్శలు చేసుకుంటూ రోడ్డెక్కుతున్నాయి. ఐపిఎఫ్‌టితో కలిసి ఆయన పోటీచేస్తే బిజెపికి మళ్లీ మెజారిటీ రాకపోవచ్చనే భావిస్తున్నారు. బిజెపికి చెందిన ఓ ఎమ్మెల్యే, మరికొందరు నాయకులు ఇటీవలే తిప్రామోథాలోకి ఫిరాయించారు. మరికొందరు కూడా కొద్ది రోజుల్లోనే ఆపార్టీలోకి వెళ్తారనే వినిపిస్తోంది. అదే జరిగితే బిజెపి కూడా బలహీనపడుతుంది. పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోఉన్న తృణమూల్ కాంగ్రెస్ ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో ప్రాబల్యం పెంచుకొనడానికి చేస్తున్నకృషిలో భాగంగా ఈసారి త్రిపురలో కూడా పోటీ చేయడానికి సిద్ధమవుతోంది. త్రిపురలో బెంగాలీ భాషమాట్లాడే వారు కూడా గణనీయంగానే ఉన్నందున అక్కడ తనఅదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తోంది. రెండు దశాబ్దాలుపైగా అధికారం చెలాయించిన కమ్యూనిస్టులను మట్టికరిపించిన ఉత్సాహంతో ఈసారి 50సీట్లు గెలవాలని బిజెపి భావిస్తున్నా, ప్రాంతీయ పార్టీలు బలపడడంతో బిజెపికి విజయావకాశాలు సన్నగిల్లాయని విశ్లేషకులు భావిస్తున్నారు.కాంగ్రెస్‌కు దాదాపురెండు శాతం ఓట్లు ఉండగా, ప్రాంతీయ పార్టీలకు దాదాపు 14 శాతం ఓట్లు ఉన్నాయి. ఐపిఎఫ్‌టి, తిప్రామోథా, మరికొన్ని చిన్న పార్టీలు కాంగ్రెస్ కలిస్తే దాదాపు 18శాతం ఓట్లు కనిపిస్తాయి. ఈలోగా మరికొంత బలం పెంచుకోగలిగితే కాంగ్రెస్‌తో కూడిన ప్రాంతీయ పార్టీలకూటమికి విజయావకాశాలు మెరుగుపడతాయి. అయితే ప్రాంతీయ పార్టీలను తనవైపు తిప్పుకోగలిగితే బిజెపి చాలాతేలికగానే 50సీట్లుసాధించగలుగుతుంది. అలా జరగాలంటే గ్రేటర్ త్రిపుర ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఏంచేస్తుందో చూడాలి.●

# ‘ఉరి’కొయ్యపై ఉద్యమకారులు!

**గన్ని మోహన్**

ఇరాన్

ప్రపంచదేశాల్లో సాధ్యమైనంతవరకూ ఉరి శిక్షను అమలుచేయడం నిలిపివేసినా కొన్ని దేశాల్లో మాత్రం ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ప్రత్యేకించి మతఛాందసవాద దేశాల్లో వీటిని మరింతగా అమలు చేయడం చూస్తుంటే ప్రజాస్వామిక వ్యవస్థలో ఇంతటి క్రూరత్వం దాగిఉందా అన్న ప్రశ్న రాకమానదు. ఇటీవలి కాలంలో ఇరాన్ 50 మందికిపైగా ఉరిశిక్షను అమలు చేసిందన్న వార్తలు ప్రపంచాన్ని గగ్గుర్పాటుకు గురిచేసాయి. కొత్త సంవత్సరం ప్రారంభించి నెల రోజులు గడవకముందే 55 మందిని ఉరితీసిన ఇరాన్ పాలకపక్ష వైఖరిని ఇపుడు ప్రపంచదేశాలు ఖండిస్తున్నాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు కూడా మహిళలు బురఖాధారణపై జరుగుతున్న నిరసనల కారణంగా పిన్నవయసువారిని కూడా హింసించి వేధించి చంపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పైగా మోరల్ పోలీసింగ్‌పేరిట మహిళలపైనా ఇరాన్‌పోలీసులు దాష్టీకాన్ని ప్రదర్శిస్తుండటం ప్రపంచవ్యాప్తంగా విమర్శల పాలవుతోంది. నిరసనలకు దిగారన్న అభియోగాలపైనే నలుగురు పిన్నవయసులను ఉరితీసింది. ఎక్కువ మంది అంటే 37 మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసి మరణశిక్షను అమలుచేసిందన్న వాదనలు వస్తున్నాయి. ఈ సంఘటనలను అధికారికంగా ప్రభుత్వం ఎక్కడా ఖండించడంలేదు, అలాగని అంగీకరించడం కూడా లేదు. మత్తుమాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాల్లో అరెస్టు చేసిన వారికి కూడా ఉరిశిక్ష అమలు చేస్తోంది. ఇరాన్‌లో పాలక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా రానున్న రోజుల్లో కనీసం 107 మందిపై ఈ ఉరిశిక్ష లేదా మరణశిక్షను అమలుచేసే ప్రమాదాలు లేకపోలేదని లేదా మరింత కఠిన శిక్షలు విధించే అంశం ఇరాన్ పరిశీలనలో ఉండి ఉండే ఉంటుందని వినవస్తోంది. వాస్తవానికి ఇటీవలికాలంలో ఇరాన్‌లో మరణశిక్షలు అమలుచేయడం మరింతగాపెరిగింది. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అమలుచేస్తున్న ప్రతి మరణశిక్ష కూడా రాజకీయకోణం నుంచి చూసి అమలు చేస్తున్నదేనని, సమాజంలో ప్రభుత్వం పట్ల భయం కలిగించే విధంగాను, అరాచకం జరుగుతుందన్న ఆందోళనను కలిగించేందుకే ఈ మరణశిక్షలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సమాజం నుంచి వీటిపై అంతగా స్పందన లేకపోవడం, చైతన్యం లేకపోవడం కూడా ఒక కారణంగా మానవహక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. భారీ ఎత్తున విమర్శలు ఎదురవుతున్నా ఇరాన్ మాత్రం తన తీరును మార్చుకోవడంలేదు. నిరసనలనుంచి తప్పించేందుకు భయపెట్టి వారిని నిరసనలు మాన్పించేందుకు ఇరాన్ ఇలాంటి క్రూరత్వానికి పాల్పడుతున్నదని హక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. మెహసా అమ్ని అనే 22 ఏళ్ల యువతి మృతి అనంతరం ఇప్పటివరకూ కూడా ఇరాన్‌లో భారీ



ఇరాన్

ఎత్తున నిరసనలు పెరుగుతున్నాయి. దేశంలో మహిళల వస్త్రధారణకు విధించిన ఆంక్షలు, మార్గదర్శకాలను నిరసన తెలిపిన ఆమెను ఎథికల్ పోలీసులు అదుపులోకి తీసుకుని హింసించడం వల్లనే చనిపోయింది. ఇరాన్‌లో అమలు చేస్తున్న ఉరిశిక్షలు ప్రభుత్వ ప్రాయోజిత హత్యలేనని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం కూడా భావిస్తున్నది. ఎక్కువ శాతం అదుపులోనికి తీసుకున్నవారిని పోలీసులు తల్లక్రిందులుగా వేలాడదీసి కొట్టడం, విద్యుత్‌షాక్‌లు ఇవ్వడం, తలకు తుపాకీని గురిపెట్టి మరీ కాలు స్వామని బెదిరించి మానసికంగా హింసించి వేధించి మరీ హత్యలు చేస్తున్నారని అమ్నెస్టీ వంటి హక్కుల సంస్థలు ఆందోళనతో ఉన్నాయి. ఇరాన్‌లో మరణశిక్ష లేకాదు ఎక్కడ నిరసనలకు పాల్పడినా శిక్షలు కూడా కఠినంగానే అమలవుతున్నాయి. వృషణాలపై ఐస్‌ను పెట్టి మరీ వేధించడం, చనిపోయేంతవరకూ వారిని కొట్టి హింసించడం, ఎలుకలు ఉన్న గదుల్లోకి పంపించి రోజుల తరబడి వేధించడం వంటి చర్యలు అక్కడ మామూలయిపోయింది. ఆసుపత్రులకు చేర్పించడం అనేది అక్కడి దర్యాప్తు అధికారులకు అసలు తెలియదు. ఇలాంటి విచక్షణారహిత, క్రూరమైన శిక్షలను అమలు చేయడం అనేది ఒక్క ఇరాన్‌కే చెల్లిందన్న వార్తలను కూడా కొట్టిపారేయలేం. ప్రజాస్వామిక దేశాల్లో అయినా ఇలాంటి ఘాతుకాలపట్ల చైతన్యం రావాలి. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఇందుకు వేదిక కావాలి. ఎంత ఆదేశం అంతర్గత వ్యవహారం అయినా వందలాది మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసే మరణశిక్షలను అమలు చేయడం హింసించి మరణానికి కారకులు కావడం అనేది సభ్యసమాజం అంగీకరించని అంశం. ఇతర దేశాలతో పోలిస్తే ఇరాన్‌లో ఇలాంటి శిక్షలు అమలు చేయడం కొత్తేమీ కాదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలకు పాల్పడినా, ఆందోళనలు చేపట్టినా, ఉద్యమాలు నడిపినా వారిని అదుపులోకి తీసుకుని వారిని కుటుంబ సభ్యులకుసైతం తెలియనీయకుండా చేయడం వంటి సంఘటనలు కోకొల్లలు. అంతేకాకుండా అదుపులోకి తీసుకున్నవారిచేత కెమేరా ముందు నిలుచోబెట్టి నిర్బంధంగా నేరం అంగీకరింపచేయడం వంటివి కూడా చేస్తుంటారు. మాటవినని, దర్యాప్తు అధికారుల ఆదేశాలు పెడచెవిన పెడితేచాలు ఎక్కడలేని హింసాత్మక కార్యాచరణ తక్షణమే అమలుకు వస్తుంది. ఉత్తరకొరియాలో ఇలాంటి సందర్భాలు మరింత ఎక్కువనే చెప్పాలి. నియంతపాలన, లేదా ఏకపక్ష పాలన విధానం అమలవుతున్న దేశాల్లో వీటిని ఎక్కువ అమలు చేస్తుంటారు. సంఘ విద్రోహులు, డ్రగ్స్ మాఫియాకు అమలు చేసే ఇలాంటి క్రూరమైన శిక్షలను ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై అమలుచేస్తున్న ఇరాన్ పాలకులు క్షమార్హులు కాదన్నది నిర్వివాదాంశం. ●

# మోటారు వాహనాల చట్టసవరణను రద్దు చేయాల్సిందే!



నీలం సంపత్

ప్రపంచ వాహనాల సంపదలో కేవలం ఒక శాతం వాహనాలను మాత్రమే కలిగివున్న మనదేశం ప్రపంచ రహదారి ప్రమాదాల్లో మాత్రం 11శాతం వాటాను మోస్తున్న అప్రతిష్టతో యేటా4.12 లక్షల రహదారి ప్రమాదాల్లో 1.53లక్షల మంది రోడ్డు యూజర్ల ప్రాణాలను కబళిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రహదారి ప్రమాదాలలో ఎవరు ప్రాణాలను కోల్పోయినా వారి న్యాయాత్మక వారసులు, బంధువులు ఆ గుండెకోతనుండి బయట పడటానికి ఎంత కాలం పడుతుందో ఇదమిత్తంగా చెప్పలేం. మరోవైపు గ్రామీణ భారతంలో సరైన వైద్యసదుపాయాలు లేక బీమాపై ఎలాంటి అవగాహన లేక అమెరికా లాంటి అగ్రరాజ్యంతో పోలిస్తే ప్రమాదాలలో మరణిస్తున్న వారిసంఖ్య చాలా ఎక్కువే. ఈనేపథ్యంలో ప్రమాదాలో మరణించిన వారి ప్రాణాల విలువను డబ్బుల రూపంలో వెలకట్టడం అసాధ్యమే అయినా ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు జరిగిన నష్టానికిఆర్థికంగా ఎంతోకొంత సాంత్వన చేకూర్చడంతోపాటు ప్రమాదాల్లో విధ్వంసానికి గురై తుక్కుగా మారిన లక్షల రూపాయల విలువైన వాహనాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతనుండి బీమా సంస్థలువైదొలగకుండా చేయడానికి అవసరమైన సకలచర్యలను ప్రభుత్వాలు తీసుకోవాల్సిందే. నిజానికది వాటి రాజ్యాంగపరమైన బాధ్యతగా అభివర్ణించకతప్పదు. 1939లో బ్రిటిష్ పాలనలో జారీ చేయబడిన ఈ చట్టం రహదారి ప్రమాదాలలో మరణించిన వారి న్యాయాత్మక వారసులు కుటుంబ సభ్యులకు సముచిత పరిణామలో నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతను వివిధ బీమా సంస్థలూ ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందేనని చెప్పే క్రమంలో సదరు పరిహారాన్ని ఏ గరిష్ట పరిమితి లేకుండా ఎప్పుడైనా క్లెయిమ్ చేసే వెసులుబాటును కల్పించింది. తద్వారా రహదారి ప్రమాదాలలో వ్యక్తులు మరణించినప్పుడు ఆ భయంకర మానసిక వేదన నుండి సదరు కుటుంబాలు బయటపడటానికి చాలా సమయం పడుతుందనీ, ఆ తర్వాతే నష్టపరిహారం కోసం బీమా సంస్థలను ఆశ్రయించాలనే ఆలోచన అనివార్యంగా వస్తుందనే కఠోర సత్యాన్ని గుర్తించిన నేపథ్యంలో ఎంతోమానవీయ కోణంలో, మరెంతో ప్రాక్టికల్‌గా రహదారుల ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాల సభ్యుల మానసిక వేదనను పరిగణనలోకి తీసుకున్న పరాయిపాలకులు చట్టంలో ఈ విధానాన్ని పొందుపరచడం అభినందనీయమే.ఆ తర్వాత ఓ యాభైఏళ్లపాటు ఎలాంటి మార్పులూ, చేర్పులు లేకుండా కొనసాగిన ఈ చట్టానికి సెక్షన్ 166(3)ని జోడించడం ద్వారా 1988వ సంవత్సరంలో రహదారుల ప్రమాదాలలో మరణించిన వారుసంబంధిత బీమాసంస్థల నుండి నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి ఓ ఆరు నెలల కాల పరిమితిని నిర్ణయించి ఆ గడువు ముగిసినతర్వాత ఎలాంటి పరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది.అసలే అనేక సాంకేతిక కారణాలు క్లెయిమ్ కోసం సమర్పించాల్సిన పత్రాలు, రకరకాల కొర్రీల సాకుతో ప్రమాదాలలో మరణించినవారి కుటుంబాల సభ్యులకు నష్టపరిహారాన్ని ఎగవేయడానికి ప్రయత్నించే మెజారిటీ బీమా సంస్థలకు ఈ సెక్షన్ వెన్నుదన్నుగా నిలిచిందని చెప్పకతప్పదు.తదనంతరం ఓఐదు సంవత్సరాల విశ్లేషణ, అంతర్మథనం తర్వాత1994లో ప్రభుత్వం తనతప్పును తానే సరిచేసుకునే క్రమంలో మోటార్ వెహికల్ చట్టంలోని సదరు గరిష్ట కాల పరిమితి నిబంధనను తొలగిస్తూ మానవీయ కోణాన్నిమళ్లీ ఆవిష్కరించిందని చెప్పకతప్పదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19,20లను గౌరవిస్తూ ప్రభుత్వాలు తమది సంక్షేమ రాజ్యమేనని రుజువు చేసుకోవాలంటే ప్రజాసంక్షేమానికి పెద్దపీటవేయాల్సిందే. అయితే దానికి భిన్నంగా ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకున్నా అవి రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘనగా భావించకతప్పదు. ఈ నేపథ్యంలో 2019లో ఇరవైఐదేళ్ల క్రితంరద్దు చేసిన మోటార్ వాహనాల చట్టం1988లోని సెక్షన్ 166(3) మళ్లీ పునరుద్ధరించడం ద్వారా ప్రజల సంక్షేమానికి భంగం కలిగించే బీమా క్లెయిమ్ కోసం గరిష్ట కాలపరిమితితో పాటు నష్టపరిహారం ఐదు లక్షలకు మించి ఉండకూడదనే నిబంధనను మళ్లీప్రవేశపెట్టింది. 1994 లోనే చరమగీతం పాడిన సదరు అమానవీయ ఆరు నెలల గరిష్ట కాలపరిమితి నిబంధనను మళ్లీచేర్చడం ద్వారా రహదారి ప్రమా




దాలలో మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారాన్ని తిరస్కరించే వెసులుబాటును ఓ కానుకగా బీమా సంస్థలకు అందించడంతోపాటు, నష్టపరిహారం ఐదులక్షలకు మించరాదనే నిబంధనలు, ఈ దేశంలో ఎంతో బలమైనవైన బీమా సంస్థల లాబీయింగ్ లోబడి కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యలేననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనితో రహదారి ప్రమాద కారణాల బాధిత కుటుంబాలు ఆరు నెలల్లోపు నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయని పక్షంలో వారికి శాశ్వతంగా నష్టపరిహారం దూరమై వారి కుటుంబాలు ఆర్థిక సమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు. ఇకపోతే మొత్తం రోడ్డు ప్రమాదాలలో గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మరణిస్తున్నవారు 30 శాతం కాగా వారి విషయంలో కేవలం 90రోజులలోనే నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయాలనే నిబంధన అత్యంత అమానవీయమైనదిగా అభివర్ణించక తప్పదు. గతేడాది తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఓ రహదారి ప్రమాద మరణం నష్టపరిహారం కేసు విచారణ సందర్భంగా ఇటీవలే తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ యమ్.వి. యాక్ట్‌లోని ఈ ఆరు నెలల కాలపరిమితి నిబంధన అమానవీయమైనదే కాదు, రాజ్యాంగ విరుద్ధమైనదని తేల్చి చెప్తూ ఈ నిబంధనను పునఃపరిశీలించాల్సినందిగా కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి,మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు ఆదేశాలనిస్తూ ఫిబ్రవరి రెండవ తేదీలోపు కేంద్ర ప్రభుత్వ స్పందనను తెలియచేయాలని అటార్నీజనరల్‌ను కోరడం గమనార్హం.సదరు కేసులో ప్రతివాదిగా ఉన్న ఐ.సి.ఐ.సి.ఐ లాంబార్డ్ కంపెనీకి సైతం నోటీసులు ఇస్తూ ఈ కేసును విచారించి పరిష్కరించడానికి సహకరించాల్సిందిగా సీనియర్ న్యాయవాదియైన పి.శ్రీరఘురాం అమికస్ క్యూరీగా నియమించడం ఈ అమానవీయ సెక్షన్ రద్దువైపు ఓ ముందడుగుగా భావించాల్సిందే. రోడ్డు ప్రమాదాలలో విగతజీవులవుతున్న వారిలో మెజారిటీ మృతులు మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలకు చెందినయువకులే. వారి కుటుంబాల ఆకలి తీర్చే బాధ్యతను నెరవేరస్తున్న వారే కావడం బహిరంగ రహస్యమే. రోడ్డుప్రమాదాలలో వారి అకాల మరణం, వారి కుటుంబాలకు తీర్చలేని ఆర్థిక నష్టాన్ని చేకూరుస్తున్నందున సంక్షేమ రాజ్యం వారి కుటుంబాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చే విధంగా నిర్ద్వంద్వంగా ఆరునెలల గరిష్టకాల పరిమితిని తొలగించాల్సిందే. దానితోపాటు ప్రమాదాలలో జరిగిన నష్టాలను శాస్త్రీయంగా లెక్కించకుండా నష్టమెంత జరిగినా పరిహారం మాత్రం ఐదు లక్షలకు మించరాదనే నిబంధనను సైతం రద్దు చేయాల్సిందే. ఈ దేశంలో రహదారి ప్రమాదాలు ఓ మహమ్మారి రూపాన్ని సంతరించుకుంటూ యేటా లక్షలసంఖ్యలో జనహననంతోపాటు వేల కోట్ల రూపాయల ఈ దేశ సంపదను విధ్వంసం చేస్తున్నాయి.ఓవైపు రోడ్డు ప్రమాదాలలో మరోవైపు సదరుప్రమాదాల మరణాలలో దేశంలోనే తెలంగాణరాష్ట్రం తొలి పదిస్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్టకలిగివున్న నేపథ్యంలో సదరు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదరహిత ప్రయాణయోగ్యమైన రోడ్ల నిర్మాణంతోపాటు సదరు రోడ్లపై ప్రాణాంతకాలుగా మారుతున్న బ్లాక్‌హోల్స్‌ని గుర్తించి తొలగించాలి. అదేవిధంగా వెహికల్ ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయాలి.సరైన డ్రైవింగ్ లైసెన్సులతో పాటు నైపుణ్యాలు గలవ్యక్తులే వాహన చోదకులుగా వ్యవహరించేలా తగుచర్యలు తీసుకోవడంతోపాటు కాలానుగుణంగా డ్రైవర్లకు పునశ్చరణ శిక్షణ అనివార్యంగా ఇప్పించాల్సిందే.మరోవైపు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇంకా మెడికో లీగల్ కేసుల సమస్య ఎదురవుతుందేమోనని పౌరులు అపోహలో ఉన్నారు.కాబట్టి గుడ్ సమరిటన్ లాప్రకారం గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులను సమీప ఆస్పత్రులకు చేర్చే సందర్భంలో సదరువ్యక్తులకు పోలీసులు ఏ రకమైన ఇబ్బందులకు గురిచేయరు.దానికి అదనంగా ప్రమాదబాధితుల ప్రాణాలను కాపాడిన తృప్తి, ప్రభుత్వ ప్రశంసతోపాటు ఐదువేల నుండి లక్ష రూపాయల వరకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందించబడతాయి. ఈ మార్గదర్శకాలపట్ల ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలతోపాటు యన్.జి.ఓలు నిర్వర్తించాల్సిందే. తద్వారా మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు. వీటన్నింటిని గాలికొదలి యేటా జనవరి మాసంలో ఓవారం రోజులు రోడ్డు భద్రతాఉత్సవాలతో, పెద్ద పెద్ద హోర్డింగ్‌లూ, ప్రకటనలకే ప్రభుత్వాలు పరిమితమైఉంటే రహదారి ప్రమాదాల రక్కసి కబంధహస్తాల నుండి రోడ్ యూజర్లని కాపాడటానికి ఐరాస్టే,ఐరాడ్ లాంటి ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత రహదారి ప్రమాదాల నివారణ పథకాలెన్ని ప్రవేశపెట్టినా ఆశించిన ఫలితాలను రాబట్టుకోవడం అసాధ్యమే. ●

# అమెరికాలో పోలీసుల హింసకు ఓ యువకుడు మృతి

## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికాలో పోలీసుల తీరు మరోసారి వివాదాస్పదంగా మారింది. కొన్నిరోజుల క్రితం ఓ యువకుడిపై జరిపిన హింసాత్మక దాడి ఘటన వివరాలు ఆలస్యంగా వెలుగు చూశాయి. పోలీసుల దౌర్జన్యం వల్ల తీవ్ర గాయాలపాలైన యువకుడు మూడు రోజుల తర్వాత మరణించాడు. పోలీసులు ఆ యువకుడి పట్ల ప్రవర్తించిన తీరుకు సంబంధించిన ఫుటేజ్‌ను అధికారులు బహిర్గతం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..మృతుడి పేరు టైర్ నికోల్స్(29).. ట్రాన్స్‌పోర్టు కంపెనీ ఫెడ్‌ఎక్స్‌లో పని చేసేవాడు. మెంఫిస్ నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించాడనే కారణంతో ఈ నెల 7న అతడిని పోలీసులు ఆపారు. తాను ఏ తప్పూ చేయలేదని యువకుడు చెబుతున్నా పోలీసులు అతడని వాహనంలో నుంచి నేలపైకి లాగారు. నికోల్స్ చేతులు విరగ్గొట్టమని ఓ పోలీస్ అధికారి ఆదేశించడం వీడియో ఫుటేజ్‌లో వినిపిస్తోంది. అతడు వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయగా పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. ఎలక్ట్రిక్ షాక్ వెపన్ వాడారు. చాలాసేపు అతడిని కొట్టారు. అతడు బాధతో విలవిల లాడుతున్నా కనికరం చూప కుండా హింసించారు. జనవరి 7న ఈ ఘటన జరగ్గా.. చికిత్స పొందుతూ నికోల్స్ 10న మృతి చెందాడు. నికోల్స్ మరణంతో ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదం అలుముకుంది. ఈ ఘటనపై అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడారు. తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ వీడియో ఫుటేజ్ ప్రజల్ని ఆగ్రహానికి గురి చేస్తుంద్ని అంటూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనకు పాల్పడిన ఐదుగురు నల్లజాతి పోలీసులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. వారిపై హత్యానేరం కింద అభియోగాలు నమోదు చేశారు. ఈ ఘటనలో మృతి చెందిన నికోల్స్ కూడా నల్లజాతీయుడే కావడంతో జాతి వివక్ష సమస్య లేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 93 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,530

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 93 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,530కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,949మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,739కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,103కి చేరగా,79,88,601 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,605కి చేరింది.అందులో 67,56,850మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,826 చేరింది.అందులో 40,32,352మంది కోలుకున్నారు.

## బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదు?

**తిరువనంతపురం, జనవరి 28:** ప్రధాని నరేంద్ర మోడీపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ దేశ విదేశాల్లో పెను దుమారమే రేపింది. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులను బ్లాక్ చేయాలని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌ని ఆదేశం చింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఈ డాక్యుమెంటరీని ప్రతిపక్షాలు, వాటి అనుబంధ విద్యార్థి సంఘాలు ప్రదర్శి స్తున్నాయి. దీంతో కొన్ని చోట్ల గొడవలు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదని బిబిసిని ప్రశ్నించారు. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా బాగా రాణిస్తోందని, దీంతో విదేశీ డాక్యుమెంటరీ నిర్మాతలునిరాశకు గురయ్యారని ఎద్దేవా చేశారు. న్యాయవ్యవస్థ తీర్పుల కన్నా ఆ డాక్యుమెంటరీని నమ్ముతున్న వారిని చూసి తాను చింతిస్తున్నానని ప్రతిపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆరిఫ్‌ఖాన్ ఇది భారతదేశం జి20 అధ్యక్ష పదవిని చేపట్టిన సమయం. ఈ డాక్యుమెంటరీని తీసుకురావడానికి ఈ నిర్దిష్ట సమయాన్నే ఎందుకు ఎంచుకున్నారు? ప్రత్యేకించి భారతదేశం తన స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేదని, దేశం ముక్కలవుతుందని స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అంచనావేసిన వారి నుంచి వచ్చిన డాక్యుమెంటరీ ఇది అని అన్నారు.



బిబిసిని ప్రశ్నించిన కేరళ గవర్నర్

# బ్రిటన్‌ప్రధానికి సొంతపార్టీనుంచే అసమ్మతి

**లండన్, జనవరి 28:** బ్రిటన్‌ప్రధాని రిషిసునాక్ సొంతపార్టీ సభ్యులనుంచే మరోసారి తిరుగుబాటును ఎదుర్కొంటున్నారు. పోర్నోగ్రఫీ వెబ్‌సైట్‌లను పిల్లలు యాక్సెస్ చేయకుండా నిరోధించే చట్టాన్ని మరింత కఠిన తరంచేయడానికి ప్రయత్నిస్తోంది. దీనితో అశ్లీల వీడియోలు పొందేందుకు స్పష్టమైన వయసును నిర్ధారించాల్సి ఉంది. ఆన్‌లైన్‌భద్రతా బిల్లు సవరణల ప్రకారం చట్టంగా మారిన ఆరు నెలల్లోపు అన్ని పోర్న్ వెబ్‌సైట్‌లు వయసు ధృవీకరణ వ్యవస్థలను తప్పనిసరిగా అమలుచేయాలి. హానికరమైన కంటెంట్‌ను తొలగించడంలో విఫలమైతే టెక్‌సంస్థల యాజమాన్యాలు జైలుశిక్షను ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఈ నెల ఆరంభంలో టోరీ ఎంపిల తిరుగుబాటు అనంతరం చట్టసభల నుంచి వచ్చిన డిమాండ్లను ప్రధాని సునాక్ ఆమోదించారు. అయితే మారుతున్న సాంకేతికతకు అనుగునంగా చట్టాలు సాధారణం కావాలని ప్రభుత్వం వాదిస్తుండగా పోర్నోగ్రఫీ చిన్నారులకు హానికరమని తక్షణ చట్టం అవసరమని కన్సర్వేటివ్‌సభ్యులు వాదిస్తున్నారు. ఇంటర్నెట్‌ను పిల్లలు వినియోగిస్తున్న సమయంలో ఈవెబ్‌సైట్‌ల బారిన పడకుండా వారినినిరోధించేందుకు రూపొందించిన ఆన్‌లైన్ సేఫ్టీ బిల్లును ఎగువసభ ఆమో దించింది. కొత్తసవరణలు ఫిబ్రవరిలో చర్చకువచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌జూదంకోసం విని యోగించిన కఠినమైన వయసు ధృవీకరణ పద్దతులను ఉపయో గించడం ద్వారా 18 ఏళ్లపైబడి ఉన్నారని నిరూపించాలని డిమాండ్ చేసారు. ఐడికార్డు లేదా క్రెడిట్‌కార్డు వివరాలను ఉపయోగించడం అయితే పెద్దలకు మాత్రమే సైట్‌లకోసం టెక్‌సంస్థలు వయసు తనిఖీలనుప్రవేశపెట్టడానికి ప్రయత్నించడం ఇదేమీ తొలిసారికాదు. 2017 డిజిటల్‌ఎకానమి చట్టం వయసుధృవీకరణ నిబంధనలను కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆమోదించలేదు. తప్పనిసరిగా వయసుధృవీకరణకు స్పష్టమైన టైమ్‌టేబుల్ నిబద్ధత అవసరం అనిసవరణలను పర్యవేక్షిస్తున్న కన్సర్వేటివ్ పీర్‌జేమ్స్ బెథెల్ వెల్లడించారు. ప్రస్తుత నిబంధనల్లో చాలా లొసుగులున్నాయి. వాటి అమలు టైమ్‌టేబుల్‌కూడా సరిగాలేదన్నారు. వెబ్‌కామ్‌లేదా ఫోన్‌కెమేరాతో వారి ముఖాన్ని విశ్లేషించి వయసును అంచనావేసే సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడంతో సహా ధృవీకరణకు సంబంధించిన ఇతర విదానాలకు ఎలాంటి గుర్తింపుపత్రాలు అవసరంలేదని యోతి రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించినవారు ఈ విదానాన్ని ఇప్పటికే వినియోగిస్తున్నట్లు తేలింది. భారత సంతతికిచెందిన రిషి సునాక్ గత ఏడాది అక్టోబరులోబ్రిటన్‌ప్రధానిగా ఎంపికయి చరిత్రసృష్టించారు. అంతకుముందుప్రధానిగా ఎంపికయని లిజ్‌ట్రస్ నెలరోజులకే రాజీనామాచేసారు.



## సరిహద్దులో ఇండియా, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చు - అంచనా వేసిన భారత్

**న్యూఢిల్లీ, జనవరి 28:** వాస్తవాధీన రేఖ వెంబడి చైనా కొన్నేళ్లుగా ఆక్రమణలకు పాల్పడుతోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై ఇటీవల డిజిపిల సదస్సులో సమర్పించిన ఓ నివేదికలో ఆందోళనకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతంలో చైనా తన సైనిక స్థావరాలను ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో భారత్, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చని భారత్ అంచనా వేస్తున్నట్లు అందులో పేర్కొంది. ఈ నివేదికను విశ్లేషిస్తూ ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ కథనాన్ని వెలువరించింది. కొన్నేళ్లుగా భారత్, చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రతా దళాల నుంచి నిఘా సంస్థలు సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రాంతంలో తమ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా చైనా సైన్యం మౌలిక సదుపాయాలను ముమ్మరంగా చేపడుతోంది. కొన్నేళ్లుగా జరిగిన ఘర్షణలు, ఉద్రిక్తతలను విశ్లేషిస్తే 2013,14 తర్వాత ప్రతి రెండు, మూడేళ్లకు వీటి తీవ్రత మరింత పెరిగింది. ఇలా ఇరు దేశాల సైనిక శక్తుల మధ్య ఘర్షణలు తరచూ చోటుచేసుకుంటున్నాయి అని తాజా నివేదిక పేర్కొంది. ఈ క్రమంలోనే తూర్పు లద్దాఖ్‌లో చాలా గస్తీ పాయింట్లను భారత్ కోల్పోయిందని తెలిపింది. తూరు లద్దాఖ్‌లో 2020లో జరిగిన ఘర్షణల్లో 24 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఇరు దేశాల నడుమ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయితే సైనికాధికారుల మధ్య పలు దఫాల్లో చర్చలు జరగడంతో అవి కొలిక్కి వస్తున్నట్లే కనిపించాయి. కానీ ఇదే సమయంలో రెండు వర్గాల మధ్య మరోసారి ఘర్షణ చోటుచేసుకోవడంతోపాటు భారత భూభాగాన్ని చైనా ఆక్రమిస్తోందని తెలియడంతో అవి మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.



## భారీగా పతనమైన పాక్ రూపాయి విలువ

## ఒక్కరోజే రూ.34 క్షీణత

**కరాచీ, జనవరి 28:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌కు మరో షాక్ తగిలింది. ఆ దేశ రూపాయి విలువ భారీగా పతనమైంది. తాజాగా డాలర్‌తో పోలిస్తే పాక్ రూపాయి విలువ రూ.262.60గా నమోదైంది. 1999 తర్వాత మొదటిసారి ఒక్కరోజే రూ.34 క్షీణించింది. మార్కెట్ ప్రారంభంలో రూ.265కు పడిపోయిన రూపాయి విలువ..ఒక దశలో రూ.266కు దిగిపోయి చివరకు రూ.262.60 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) సూచనతో ద్రవ్య మారకపు రేటుపై నిబంధనలను తాజాగా పాకిస్థాన్ సడలించింది. ఆ తర్వాత రూపాయి విలువ భారీగా పతనం కావడం గమనార్హం. రూపాయి విలువ పతనం కావడం వల్ల దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరుగుతాయన్నది తెలిసిందే. ఇప్పటికే ఇంధనం, ఆహారం ధరలు పెరగడంతో సతమతమవుతున్న పాక్ ప్రజలు మరింత ఇబ్బందులపాలు కానున్నారు. ఫిబ్రవరిలో ఐఎంఎఫ్ నిధులు విడుదల చేస్తుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాక్ ఆర్థిక పరిస్థితి శ్రీలంకకన్నా దిగజారిన దుస్థితి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన పాక్..అంతర్జాతీయ సాయం కోసం ఎదురు చూస్తోంది.



## సామాజిక మాధ్యమాలపై ఫిర్యాదుల పరిశీలనకు మూడు ప్రత్యేక కమిటీలు

**న్యూఢిల్లీ, జనవరి 28:** సామాజిక మాధ్యమాలు, ఇతర ఇంటర్నెట్ ఆధారిత వేదికల్లోని సమాచారం, ఇతర అంశాలపై వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం మూడు గ్రివాన్సెస్ అప్పిలేట్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రతి కమిటీలో ఒక ఛైర్‌పర్సన్, వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి ఇద్దరు పూర్తికాల సభ్యులు, పరిశ్రమకు సంబంధించిన విశ్రాంత సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఉంటారని, వీరి పదవీకాలం మూడేళ్లని పేర్కొంది. ఫిర్యాదులపై తొలుత ఆయా సామాజిక మాధ్యమాలు చేపట్టిన చర్యలపై వినియోగదారులు సంతృప్తి చెందకపోతే ఈ కమిటీలను సంప్రదించవచ్చు. నోటిఫికేషన్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం తొలి కమిటీ అధ్యక్షుడు కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిధిలోని భారత సైబర్ నేరాల నిరోధక సమన్వయ కేంద్రం సిఇఒ. సభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి అశుతోష్ శుక్లా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సునీల్ సోని. రెండో కమిటీ అధ్యక్షుడు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పాలసీ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఇంఛార్జి జాయింట్ సెక్రటరీ. సభ్యులు ఇండియన్ నేవీ రిటైర్డ్ కమొడోర్ సునీల్‌కుమార్ గుప్త, ఎల్ అండ్ టి ఇన్ఫోటెక్ మాజీ ఉపాధ్యక్షుడు కవీంద్రశర్మ. మూడో కమిటీ అధ్యక్షుడు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వశాఖలో సీనియర్ సైంటిస్ట్ కవితా భాటియా. సభ్యులు భారతీయ రైల్వే మాజీ ట్రాఫిక్ సర్వీస్ అధికారి సంజయ్ గోయెల్, ఐడిబిఐ ఇంటెక్ మాజీ ఎండి, సిఇఒ క్రిష్ణగిరి రఘోత్తమరావు.

# చివరి దశకు చేరుకున్న రాహుల్ జోడోయాత్ర



## అవంతి పోరా నుంచి భారీగా సాగిన పాదయాత్ర

### రేపు శ్రీనగర్‌లో భారీ బహిరంగసభ

**శ్రీనగర్, జనవరి 28:** భద్రతాలోపాలకారణంగా నిలిపివేసిన జోడోయాత్రను రాహుల్‌గాంధీ జమ్ములో మళ్లీ పునరుద్ధరించారు. జమ్ము ప్రాంతంలోని అవంతిపోరానుంచి ప్రారంభించారు. దక్షిణకాశ్మీర్ లోని ఖ్వాజిగండ్‌ప్రాంతంలో భద్రతా లోపాల కారణంగానే తనను యాత్రను నిలిపి వేయాలని ఒత్తిడిచేసారని రాహుల్ ఈసందర్భంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ కూడా భద్రతా లోపాలు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతా రాహిత్యమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే ఈమేరకు హోంమంత్రి అమిత్‌షా కు సైతం లేఖరాని వెంటనే జోక్యంచేసుకోవాలని కోరారు. రానున్న రెండురోజుల్లో భారీ ఎత్తున జనం వచ్చే అవకాశం ఉందని అందువల్ల తమ నాయకుడికి భద్రతను పెంచాలని కోరారు. 30వ తేదీ శ్రీనగర్‌లో తుదివిడత కార్యక్రమం జరుగుతుందని, అనేకమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరికొందరు కీలక రాజకీయ పార్టీల నుంచి ప్రముఖులు హాజరవుతున్నందున భద్రతను పెంచాలని ఖర్గే తన లేఖలో పేర్కొ న్నారు. అవంతిపోర, పుల్వామా ప్రాంతా ల్లోని గులామ్ అహ్మద్ మీర్ మాట్లాడుతూ భద్రతా లోపాలవల్లనే యాత్ర రద్దయిందని, వేలాదిగా ప్రజలు జోడోయాత్రలో చేరేందుకు ముందుకు వచ్చారని, తొమ్మిది కిలోమీటర్ల పొడవున ఉన్న టన్నెల్‌లో భద్రత లేమి కనిపించిందని ఆరోపించారు. జోడోయాత్ర ముగింపుసభకు అన్ని కీలక రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అధ్యక్షులకు లేఖలు రాసారు. వీరిలో కొందరు వస్తున్నట్లు చెప్పారు. మరికొందరురాలేమని కూడా చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇప్పటికే తాను రాలేకపోతున్నట్లు స్పష్టంచేసారు. సుదీర్ఘ పాదయాత్రనునిర్వహించిన రాహుల్ గాంధీని పార్టీశ్రేణులు అభినందిస్తున్నాయి. 3500 కిలో మీటర్లమేర 145 రోజులపాటుజరిగిన ఈయాత్ర దేశవ్యాప్తంగా పార్టీశ్రేణులను ఆకర్షించింది.

## 69.66 కోట్ల ఆస్తులు జప్తుచేసిన ఇడి

**న్యూఢిల్లీ, జనవరి 28:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు 69.66 కోట్ల ఆస్తులను జప్తుచేసారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లో నమోదయిన కేసులకు సంబంధించి మనీలాం డరింగ్ నిరోధక చట్టం దర్యాప్తులోభాగంగా ఈ జప్తునిర్వహించినట్లు ఇడి ప్రకటన విడుదలచేసింది. టిడిఎస్, రీఫండ్ 263 కోట్లరూపాయలు అక్రమ పద్దతుల్లో పొందినట్లు రుజువుకావడంతో ఈజప్తుజరిగింది. ఆదాయపు పన్నులోని ఒక సీనియర్ టాక్స్ అసిస్టెంట్ మరికొందరి ప్రమేయంతోనే ఈ కుంభకోణం జరిగింది. జప్తుచేసిన ఆస్తుల్లో భూమి, ఫ్లాట్లు, లగ్జరీ కార్లు ఉన్నాయి. భూషన్ ఆనంత్‌పాటిల్ రాజేష్ శెట్టి, సారికా శెట్టి, కృతి వర్మ ఇతరులు ఉన్నారు. ఏజెన్సీ ఇప్పటివరకూ స్తంభన ఉత్తర్వులు జారీచేసిందని ప్రకటించింది. అలాగే 33 బ్యాంకు ఖాతాలు కూడా స్తంభింపచేసింది. మొత్తం 96.23 కోట్లరూపాయల స్తంభింప చేసింది. అలాగే 2.85 లక్షల నగదును కూడా స్వాధీనంచేసుకుంది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈకేసునమోదుచేసారు. సీనియర్ ట్యాక్స్ అసిస్టెంట్ తనాజి మండల్ అధికారి ఆర్ఎస్ఎ ధృవీకరణ టోకెన్లు సాధించి సూపర్‌వైజర్‌స్థాయి అధికారులు లాగిన్‌క్రెడెన్షియల్స్ పొంది అక్రమాలకు పాల్పడ్డారు. బోగస్ టిడిఎస్ రీఫండ్లను చేసినట్లు తేలింది. వివిధ బ్యాంకు ఎకౌంట్లకు జమచేసారు. పాటిల్‌కు చెందిన ఎస్‌బి ఎంటర్‌ప్రైజెస్‌కు జమచేసినట్లు తేలింది. సిబిఐ ఇప్పటికే ఈ ఇన్‌స్పెక్టర్‌పై ఛార్జిషీటు దాఖలుచేసింది.

## కేంద్రమంత్రి రిజిజుకు జస్టిస్ నారిమన్ కౌంటర్!

## కొలీజియం వ్యాఖ్యలను తప్పపట్టిన న్యాయమూర్తి



**ముంబయి, జనవరి 28:** న్యాయకోవిదుడు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రోహింగ్టన్ ఫాలీ నారిమన్ చేసిన వ్యాఖ్యలు న్యాయవ్యవస్థలో విస్తృత చర్చకు దారితీసాయి. కొల్లిజియం వ్యవస్థకు వ్యతిరేకంగా కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజు చేస్తున్న వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. న్యాయమూర్తుల నియామకప్రక్రియ ఆలశ్యమైతే ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లినట్లేనన్నారు. కొలిజియం వ్యవస్థ పరంగా కేంద్రం వర్సెస్ న్యాయవ్యవస్థమధ్య వైరుధ్యం కొనసాగుతోందని, న్యాయవ్యవస్థ అసలు పారదర్శకంగా లేదని, న్యాయమూర్తుల నియామక ప్రక్రియకూడా పాతపద్ధతిలోనే కొనసాగాలంటూ వ్యాఖ్యలుచేసారు. అయితే ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రిపైనే విమర్శలు ఎక్కుపెట్టారు. కోర్టు ఇచ్చే తీర్పులు తప్పో ఒప్పో ఏమైనాసరే వాటిని అంగీకరించాల్సి ఉంటుందని, మీవిధులకు మీరు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత ఉందని న్యాయశాఖమంత్రిని ఉద్దేశించి వ్యాఖ్యలుచేసారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత అవసరం అని విమర్శించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఒకపౌరుడిగా మీరు విమర్శించవచ్చని,అయితే మీరు ఒక యంత్రాంగం. కోర్టులు ఎలాంటి తీర్పులు ఇచ్చినా కట్టుబడాల్సిందే. అంగీకరించాల్సిందేనని అన్నారు. స్వతంత్రంగా ఏమాత్రం బెదరక తీర్పులిచ్చే న్యాయమూర్తులుదేశానికి అవసరమని వాళ్లే లేకపోతే న్యాయవ్యవస్థ కుప్పకూలిపోతుందని దేశం కొత్త చీకటియుగంలోకి వెళిపోతుందని నారీమన్ అన్నారు. కొలిజియం ప్రతిపాదనలను నిర్వీర్యం చేసే ఆలోచన ఎంతమాత్రం మంచిదికాదన్నారు. కొల్లిజియం సిఫారసులకు కేంద్ర ప్రభుత్వ స్పందన 30 రోజుల గడువు ఉండాలని, స్పందన లేకుంటే సిఫారసులు వాటంతట అవే ఆమోదించే చట్టం రావాలని సుప్రీంకోర్టుకు సూచించారు. కొల్లిజియం స్వతంత్రంగా లేకపోతే దాని నిర్ణయాలు ఒకరిద్దరికే అనుకూలంగా వస్తాయన్నారు. కొల్లిజియం వ్యవస్థనుపటిష్టంచేసేందుకు చర్యలు తీసుకోకుండా దాన్ని తొలగించాలనిచూడకూడదని చెప్పారు.

## రష్యా దాడిలో 10మంది ఉక్రెయిన్ పౌరులు మృతి

**కీవ్, జనవరి 28:** రష్యా జరిపిన క్షిపణి, డ్రోన్ దాడుల్లో తమ దేశానికి చెందిన 10మంది పౌరులు మరణించారని ఉక్రెయిన్ తెలిపింది. మరో 20 మంది గాయపడ్డారని పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మరణించినవారిలో ఖేర్సన్‌కు చెందిన ఇద్దరు, డోనెట్స్క్‌కు చెందిన ఇద్దరున్నారని తెలిపింది. శుక్రవారం ఈ ఘటన జరగ్గా..గురువారం రష్యా జరిపిన దాడిలో 11మంది ఉక్రెయిన్‌వాసులు మరణించారు.

తమ దేశానికి అత్యాధునిక యుద్ధ ట్యాంకులను సరఫరా చేస్తామని అమెరికా, జర్మనీ ప్రకటించిన నేపథ్యంలో రష్యా దాడులను ఉధృతం చేసిందని ఉక్రెయిన్ పేర్కొంది. మరోవైపు తమ దేశంలో కలిపేసుకున్నామని చెబుతున్న డోనెట్స్క్, లుహాన్స్క్, జపోరిజియా, ఖేర్సన్‌లను మాస్కో టైమ్ జోన్‌లోకి తీసుకున్నట్లు రష్యా ప్రకటించింది. ఇప్పటివరకూ అవి కీవ్ టైమ్‌జోన్‌లో ఉండేవి.



# కూలిన 3 యుద్ధ విమానాలు

## మధ్యప్రదేశ్‌లో సుఖోయ్..మిరాజ్ ఢీ - ఓ పైలట్ మృతి, ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు - రాజస్థాన్‌లో కూలిన మరో యుద్ధ విమానం

**మొరెనా,భరత్‌పూర్, జనవరి 28:** భారత్ వాయుసేనకు శనివారం భారీ నష్టం జరిగింది. రెండు రాష్ట్రాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో మూడు యుద్ధ విమానాలు అగ్నికి ఆహూతయ్యాయి. మధ్యప్రదేశ్‌లో శిక్షణలో ఉన్న రెండు ఫైటర్ జెట్లు కూలిపోయాయి. యుద్ధ విమానాలు ఒకదానికొకటి ఢీకొని ఈ ప్రమాదం జరిగింది. అటు రాజస్థాన్‌లోనూ ఓ యుద్ధ విమానం కూలింది. మధ్యప్రదేశ్ ఘటనలో మొత్తం ముగ్గురు పైలట్లు ప్రమాదంలో చిక్కుకోగా, వారిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి..రోజువారీ శిక్షణలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ఎయిర్ బేస్ నుంచి గాల్లోకి ఎగిరిన సుఖోయ్..30, మిరాజ్..2000 విమనాలు కాసేటికే ఒకదానికొకటి ఢీకొని కుప్పకూలాయి. మొరెనా ప్రాంతంలో శకలాలు పడినట్లు సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ప్రమాదస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. సుఖోయ్‌లో ఇద్దరు, మిరాజ్‌లో ఒక పైలట్ ఉన్నట్లు వాయుసేన అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడగా, ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇద్దరు పైలట్లను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై భారత వాయుసేన దర్యాప్తునకు ఆదేశించింది. ఈ ఘటనపై వాయుసేన చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి..రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు నివేదించారు. పైలట్ల పరిస్థితిపై రాజ్‌నాథ్ ఆరా తీశారు. ఇటు రాజస్థాన్ భరత్‌పూర్‌లో ఓ విమానం నేలకూలింది. తొలుత అది ఛార్టర్డ్ విమానం అనుకున్నారు. తర్వాత అది కూడా వాయుసేనకు చెందిన యుద్ధ విమానమేనని తేలింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## జార్ఖండ్‌లోని ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం - డాక్టర్ దంపతులుసహా ఆరుగురు మృతి

**ధన్‌బాద్, జనవరి 28:** జార్ఖండ్‌లోని ఓ ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు డాక్టర్ దంపతులున్నారు. శుక్రవారం రాత్రి ధన్‌బాద్ నగరం పురానాబజార్‌లోని హాజ్రా ఆస్పత్రిలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఆస్పత్రి రెండో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు మొదటి అంతస్తుకు వ్యాపించాయి. అగ్ని కీలలతో దట్టమైన పొగ కమ్ముకుంది. మొదటి అంతస్తులోని వారంతా ఆ సమయంలో నిద్రలో ఉండటం వల్ల ఈ ప్రమాదం నుంచి బయటపడలేకపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాంతో, ఇద్దరు డాక్టర్లుసహా మొత్తం ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. మరణించిన డాక్టర్ దంపతుల పేర్లు వికాస్ హాజ్రా, ప్రేమ హాజ్రా. ప్రమాదం జరిగినపుడు ఆస్పత్రిలో చిక్కుకున్న మరో 9మందిని స్థానికులతో కలిసి అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. ప్రమాదం గురించి తెలియగానే రెండు ఫైర్ ఇంజిన్లను అధికారులు అక్కడికి పంపారు. ఆ 9మంది స్వల్పంగా గాయపడగా సమీపంలోని పాటలీపుత్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



ఆస్పత్రిలో మంటలు ఆర్పే యంత్రాలుగానీ, సెక్యూరిటీ సిబ్బందిగానీ లేకపోవడాన్ని అధికారులు గర్తించారు.

# గ్రామ పంచాయితీలను దోచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం!

## దారి మళ్లించిన సర్పంచ్‌ల నిధులు తక్షణం తిరిగివ్వాలి

## సర్పంచ్‌లు, ఎంపిటిసి, జెడ్పీటిసిలకు వేతనం పెంచాలి

## యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ డిమాండ్



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలను ఈ వైసిపి ప్రభుత్వం అడ్డగోలుగా దోచేస్తోందని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షుడు యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ చట్టబద్ధంగా,న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఇవ్వాల్సిన నిధులు,విధులు,అధికారాలను ఇవ్వకపోగా,కేంద్రం ఇచ్చిన నిధులు,అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం హైజాక్ చేసిందని దుయ్యబట్టారు. గ్రామ పంచాయితీ నిధులు 8660 కోట్ల రూ॥లను అడ్డదారిలో దొంగిలించి ప్రభుత్వం తన సొంత పథకాలకు వాడుకోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలా గ్రామ పంచాయితీ నిధులను వాడుకోవడం రాజ్యాంగ,చట్ట వ్యతిరేకమన్నారు.ప్రభుత్వం దొంగిలించిన పంచాయితీ నిధులను తక్షణం తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు.1984లో అప్పటి సిఎం ఎన్టీఆర్ నుండి ఆ తరువాత వచ్చిన అందరు సిఎంలు పంచాయితీలు వాడుకున్న విద్యుత్‌కు ఛార్జీలు వసూలు చేయలేదు.కానీ ఈ వైసిపి ప్రభుత్వం మాత్రం ఆనాటి నుండి నేటి వరకు వాడిన విద్యుత్‌కు ఛార్జీల పేరుతో నిధులు మొత్తం వెనక్కు తీసుకోవడం దుర్మార్గమన్నారు.రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల విద్యుత్ బిల్లులు,అలాగే క్లాప్ మిత్రల జీతాలు సర్పంచులెవరూ కట్టవద్దని,ఆ బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.గ్రామ సచివాలయాల పేరుతో ఎమ్మెల్యేలకు ఇస్తున్న 20 లక్షల రూ॥లు పంచాయితీలకిచ్చి సర్పంచుల ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచించారు.గ్రామ పంచాయితీలు,సర్పంచుల ఆధీనంలోకి వాలంటీర్లను తీసుకురావాలన్నారు.ప్రస్తుతం గ్రామ పంచాయితీ సర్పంచులకు వాలంటీర్లకు ఇచ్చే 5 వేల వేతనం కంటే తక్కువని,కావున వీరికి నెలకు 10 వేల వేతనం,అదేవిధంగా ఎంపిటిసి,జడ్పీటిసిలకు 30 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దారి మళ్లించిన 14,15 ఆర్థిక సంఘం నిధులు 8660 కోట్లను పంచాయితీ అకౌంట్లకు జమ చేయకపోతే..పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని సర్పంచులందరినీ కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# చంద్రబాబు కావాలో.. జగన్ కావాలో తేల్చుకోండి

## - అయిదేళ్ల టిడిపి పాలనతో పిల్లర్లకే పరిమితమైన పరిస్థితి - వైఎస్సార్సీ వచ్చాకే అదనపు నిధులు తెచ్చి పూర్తి చేశాం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో గత ప్రజా ప్రతినిధుల మాదిరి మేం మాయమాటలు చెప్పేవాళ్లు కాదు. దత్తత తీసుకుంటామని చెప్పేవాల్లమూ కాదు. చేయగలిగితేనే చెబుతాం.. చెప్పక తప్పకుంటే చేస్తాం..



జగనన్న వారధి, సిసి రోడ్లు, డ్రైనేజీల ప్రారంభిస్తున్న దృశ్యం

రాజీవ్ కాలనీలో ఎన్నికల ముందు మేం వస్తే బ్రిడ్జి లేక పడుతున్న అవస్థలు మా దృష్టికి తెచ్చారు. ఒక అవకాశ: ఇస్తే సమస్య పరిష్కరిస్తామని చెప్పాం. చెప్పిన విధంగానే ఈ రోజు జగన్న వారధి (రాజీవ్ కాలనీ బ్రిడ్జి) పూర్తి చేశామని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాజీవ్ కాలనీలో రూ.3.36 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి (జగనన్న వారధి)తోపాటు రూ.2.35 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలను శనివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచు ఆశాబీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయాక 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ సంక్షేమం, అభివృద్ధి చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. రాజీవ్ కాలనీలో చాలా మంది పేదలు నివశిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారన్నారు. తాము అధికారంలోకి రాగానే 400 మందికి పైగా పేదలకు పట్టాలు అందించామని తెలిపారు. ఒక్క రాజీవ్ కాలనీ పంచాయితీలోనే రూ.15.69 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేశామన్నారు.

నేను ఎంపిగా ఉండగానే బ్రిడ్జి మంజూరు :

.ప్రధాన మంత్రి గ్రామీన సడక్ యోజన కింద 2010లోనే రాజీవ్ కాలనీ బ్రిడ్జి మంజూరైందని, అప్పుడు తాను ఎంపిగా ఉన్నట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. పనులు ప్రారంభం కాకముందే సమక్యాంధ్ర ఉద్యమం, ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగాయన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని, అప్పట్లో ప్రజా ప్రతినిధులు రూ.1.56 కోట్లకు రివైజ్డ్ ఎస్టిమేట్లు వేసుకున్నారన్నారు. 2015 నుంచి 2019 వరకు రాజీవ్ కాలనీ బ్రిడ్జిని పిల్లర్లకు పరిమితం చేసి మొండిగా వదిలేశారని తెలిపారు. అప్పట్లో బ్రిడ్జి దిష్టి బొమ్మలా మాత్రమే దర్శనం ఇచ్చేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రూ.3.36 కోట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో బ్రిడ్జిని పూర్తి చేశామని, ఆ జగనన్న వారధినే ఇప్పుడు ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటికే అనంతపురం నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీల్లో రూ.80కోట్లతో పనులు చేపట్టామని, నగరంలో రూ.1100 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

మీ రుణం తీర్చుకుంటున్నాం.. :

ఎన్నికల సమయంలో తమకు ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజల రుణాన్ని తాము తీర్చుకుంటున్నామని ఎంపి రంగయ్య తెలిపారు. టీడీపీ అధికారంలో ఉండగా ఏం చేసింది..? వైసీపీ ఇప్పుడు ఏం చేస్తోంది..? అని మాత్రమే ప్రజలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు చంద్రకుమార్, ఎంపిపి వరలక్ష్మి, ఎంపిటిసి సంధ్య, వైసీపీ అనంతపురం నగర అధ్యక్షులుచింతా సోమశేఖర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు అనంతపురం జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిద్దెల హారికి నామినేటెడ్ పదవి తాయిలం

## పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి పంచాయతీ - సిఎంతో భేటి



**శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి చెందిన బిసి నాయకుడు మిద్దెల హారికి నామినేటెడ్ పదవి తాయిలం అందిస్తామని బుజ్జగించారు.ఈ మేరకు మంత్రి పెద్దిరామచంద్రారెడ్డి, ఎంపి మిధున్‌రెడ్డిలు మిద్దెల హారిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితో బేటి ఏర్పాటు చేసారు. ఆయనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ఏదో ఒక నామినేటెడ్ పదవి అందిస్తామని భరోసా ఇచ్చినట్లు ఎంఎల్‌ఏ కార్యాలయం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి సంబంధిత శాఖాధికారులకు ఆదేశించినట్లు ప్రకటించారు. మిద్దెల హారికి నామినేటెడ్ పదవి కల్పనకు మంత్రితో పాటు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నట్లు సమాచారం. పార్టీ కష్టకాలంతో అండగా శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో 2014లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మెన్ అభ్యర్థిగా మిద్దెల హారి పోటీ చేసారు.అయితే ఆ ఎన్నికల్లో వైకాపాకు కేవలం 11 మంది కౌన్సిలర్లు మాత్రమే గెలిచారు. దాంతో మిద్దెల హారి ఫ్లోర్ లీడర్‌గా ఐదేళ్ళ పాటు వ్యవహారించారు. పార్టీ కష్ట కాలంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు వైకాపా కార్యకర్తలు,ఎ ్లోర్‌లీడర్ వార్డుల్లో పనులు జరగకుండా అడ్డుకున్నారు.అయినా పార్టీకి అండగా నిలిచారు. వైకాపాకు నాయకత్వం ఉందని నిరూపించారు. ఆ ఎన్నికల్లో గెలిచి చైర్మెన్ కావాలనే లక్ష్యంతో సుమారు రూకోటి వెచ్చించుకున్నారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ పార్టీ విజయబేరి మోగించింది.కానీ ఇక్కడ మున్సిపాలిటికి ఎన్నికలు జరగలేదు. అంతేకాక ఏం జరిగిందో ఏమో కాని మిద్దెల హారి పార్టీ కార్యక్రమాలకు క్రమేపి దూరమయ్యారు. అయితే ఆయన్ను పార్టీకి దగ్గర చేయాలని పలు మార్లు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చర్చించారు.కానీ మిద్దెల హారి తాను పార్టీ కష్టకాలంలో తోడుగా ఉన్నానని కాబట్టి తనకు ఏదైనా రాష్ట్ర స్థాయి పదవి కల్పించాలని పట్టుబట్టారు.ఈ నేపథ్యంలో మిద్దెల హారి మరి కొందరు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆశ్రయించారు. ఆయన ఏడాది క్రితం మిద్దెల హారికి దేవస్థానం పగ్గాలు అప్పగిస్తామని భరోసా ఇచ్చినట్లు అప్పటిలో ప్రచారం జరిగింది.అయితేఇక్కడి సమీకరణలో ఎంఎల్‌ఏ పట్టణంలో అత్యధికంగా ఉన్నా కాపు సామాజిక వర్గానికి ఈ పదవిని కట్టబెట్టి వారిని సంతృప్తి పరచారు. తరువాత రాష్ట్ర ఆప్కో బోర్డు చైర్మెన్ కావాలని కోరారు. ఈ మేరకు మిధున్‌రెడ్డి భరోసా ఇచ్చి మిద్దెల హారిని పార్టీ కార్యాలయం విజయవాడకు రప్పించుకున్నారు.అయితే అ పదవి కాస్త మంగళగిరికి చెందిన గంజి చిరంజీవికి ఇవ్వటంతో మిద్దెల హారి తీవ్ర నిరాశకు గురయ్యారు. పార్టీ తమ సేవలను గుర్తించనపుడు పార్టీలో ఉండి ఏం ప్రయోజనం అంటూ గుడ్‌బై చెప్పటానికి అంతర్మధనంలో ఉండగా మంత్రి ఎపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిధున్‌రెడ్డిలు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిని విజయవాడకు రప్పించారు. ముగ్దురు కలసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి సమస్య వివరించారు. బిసిలను సంతృప్తిపరచుటకు మిద్దెల హారికి ఏదో ఒక పదవి ఇవ్వాలని వివరించారు.దాంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారులకు పదవి కల్పించాలని సూచించినట్లు సమాచారం.మిద్దెల హారి ని శాంతింపజేసారు.

## శారదా పీఠం వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త** విశాఖలో శ్రీ శారదా పీఠంలో శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ స్వరూపానందేంద్ర మహాస్వామి పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వామి వారికి ఫలపుష్పాలు సమర్పించి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం పీఠంలో వేంచేసి ఉన్న రాజశ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యపీఠపూజ, శారదా స్వరూప రాజశ్యామల మహా మంగళ హారతిలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం శ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి శిద్దా రాఘవరావును ఆశీర్వదించి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, పీఠం జ్ఞాపిక అందజేశారు.



# తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ త్వరలోనే ప్రారంభం

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో:** రాప్తాడు నియోజకవర్గంలోని 10 వేల మంది మహిళా పాడి రైతులకు ఉపాధి కల్పించాలనే కల నెరవేరబోతోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం అనంతపురం రూరల్ మండలం లోని ఆలమూరు జగనన్న కాలనీ సమీపంలోని తోపుదుర్తి మహిళా సహకార డెయిరీలో సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 10వేల మందికి ఉపాధి కల్పించే తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ కోసం రాప్తాడు సమీపంలో జాతీయ రహదారి పక్కన భూమిని అడిగితే ఎమ్మెల్యే కాజేసేందుకేనని కొందరు మాట్లాడారు. సహకార డెయిరీలో సభ్యత్వం కోసం చెలి ంచిన డబ్బు ఆయా గ్రామ సంఘాల ఖాతాల్లో ఉన్నా.. ఆ డబ్బులు వాడుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాడంటూ మాజీ మంత్రి పరిటాల సునీత, ఆమె కొడుకు తప్పుడు ప్రచారం చేశారు. బాధ్యత లేకుండా మాట్లాడారు. ఆలమూరు పక్కన జగనన్న లే అవుట్ సమీపంలో డెయిరీ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటిదాకా 17 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. ఎన్ని విమర్శలు వచ్చినా కేవలం నా నియోజకవర్గంలో అక్క చెల్లెమ్మల జీవితాలు బాగుండాలనే ఉద్దేశ్యంతో డెయిరీ ఏర్పాటు విషయంలో వెనక్కు తగ్గలేదన్నారు. రాష్ట్రంలో సహకార డెయిరీ వ్యవస్థను మళ్లీ జీవం పోసేలా రాప్తాడు నియోజకవర్గంలో తోపుదుర్తి సహకార డెయిరీకి శ్రీకారం చుడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో విస్తరిస్తాయి. జిల్లాలో పాడిపై ఆధారపడి జీవిస్తున్న మహిళా రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సహకార డెయిరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మా కుటుంబ సభ్యులంతా బాధ్యతగా తీసుకుని శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. సభ్యులంతా బాధ్యతగా తీసుకోవాలన్నారు. తోపుదుర్తి సహకార డెయిరీ చైర్మన్ తోపుదుర్తి నయనతారెడ్డి మ ఆట్లాడుతూ.. సహకార డెయిరీ ఏర్పాటు విషయంలో గత నాలుగేళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అతి త్వరలోనే ప్రారంభం కానుంది. భవిష్యత్తులో మరింత సహాయ సహకారాలు అందించాలన్నారు. పాలకు గట్టుబాటు ధర కల్పించడంతోపాటు పాడి రైతులందరూ బాగపడాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే తోపుదుర్తి సహకార డెయిరీకి శ్రీకారం చుట్టారన్నారు.

మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని సంకల్పంతో డెయిరీని ప్రారంభిస్తున్నారన్నారు. డిఆర్‌డిఏపిడి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సహకార డెయిరీ ఏర్పాటుతో మహిళా రైతులు లాభాలబాటలో పయనిస్తారన్నారు. కరోనా మహమ్మారికారణంగా తోపుదుర్తి సహకార డెయిరీ నిర్మాణం కాస్త ఆలస్యమైందన్నారు. ఇప్పటి దాకా 95 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. జిల్లాలో అతి పెద్ద డెయిరీ ఇదేనన్నారు. ఎమ్మెల్యే దూరదృష్టితో ఆలోచించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మహిళల ఉపాధి కోసం డెయిరీ ఏర్పాటు చేస్తున్నారన్నారు.



# నారా లోకేష్ యువగళం పాదయాత్ర

## పోలీసులపై అచ్చెన్నాయుడు అనుచిత వాఖ్యలు కుప్పం పోలీస్ స్టేషన్‌లో 153 సెక్షన్ కింద కేసు నమోదు

**చిత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త:** జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ శుక్రవారం చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభించిన యువగళం పాదయాత్ర ప్రారంభరోజు కుప్పంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అచ్చెన్నాయుడు పోలీసులపై చేసిన అనుచిత వాఖ్యలు ప్రస్తుతం దుమారం లేపుతున్నాయి. మాజీ మంత్రి అచ్చెన్నాయుడు పోలీసులపై చేసిన వాఖ్యలపై ఎస్పీ రిశాంత్‌రెడ్డి సీరియస్ కాగా, జిల్లా పోలీసు అధికారుల సంక్షేమ సంఘం, జిల్లా మాజీ పోలీసు అధికారుల సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడుపై కుప్పం పోలీస్ స్టేషన్‌లో 153 సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికలకు సమీపిస్తుండటంతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురాడమే లక్ష్యంగా జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ శుక్రవారం కుప్పం నుండి 400 రోజులు 4 వేల కిమీ మేరకు యువగళం పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్ర ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన అచ్నెన్నాయుడు పోలీసులపై చేసిన వాఖ్యలు రాష్ట్ర వ్యాప్యంగా ప్రస్తుతం దుమారం లేపుతున్నాయి. జిల్లా పోలీసు అధికారుల సంక్షేమ సంఘ నాయకులు ఎస్పీ రిశాంత్‌రెడ్డిని కలిసి పోలీసులపై అనుచిత వాఖ్యలు చేసిన మాజీ మంత్రి, రాష్ట్ర దేశం అధ్యక్షుడు అచ్చెన్నాయుడుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

# కాంగ్రెస్‌కు పునర్ వైభవం తథ్యం

## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో** ప్రస్తుత రాజకీయ పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి పునర్‌వైభవం వస్తుందని, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందన్న నమ్మకం కలుగుతోందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్, రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ మెంబర్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం అనంతపురం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఇండియా టుడే-సి ఓటర్స్ సర్వే ఇందుకు ఉదాహరణ అని తులసిరెడ్డి అన్నారు. 2019లో జరిగిన గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 52 సీట్లు మాత్రమే వచ్చాయి. కానీ ఇండియా టుడే-సీ ఓటర్స్ మూడ్ ఆఫ్ ది నేషన్ తాజా సర్వే అంచనా ప్రకారం ఇప్పటికిప్పుడు లోక్ సభ ఎన్నికలు జరనిగితే కాంగ్రెస్ పార్టీకి 191 సీట్లు వస్తాయని తేలిందన్నారు. అంటే గత ఎన్నికల కంటే 139 లోక్ సభ సీట్లు పెరుగుతాయన్న మాట. దీన్ని బట్టి దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి భారీగా పుంజుకున్నట్లు అర్థమవుతోందని తులసిరెడ్డి అన్నారు. బిజెపి పాలనతో ప్రజలు విసిగిపోయారని, నిరుద్యోగం విళయ తాండవం చేస్తోందని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, ఎరువులు నిత్యావసరసరుకుల ధరలు, సామాన్యుడినికి అందుబాటులో లేవన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలోపు బిజెపి పట్ల మరింత వ్యతిరేకత, అసంతృప్తి పెరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుని దాదాపు 300 లోక్ సభ సీట్లు గెలుచుకుని కేంద్రంలో అధికారంలోకి వస్తుందని తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందని, జగన్‌పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా, అరాచక ఆంధ్రప్రదేశ్‌గా అవినీతి ఆంధ్రప్రదేశ్‌గా తయారైందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగితే వైకాపా ఓడిపోవడం తథ్యమని జగన్‌కు అర్థమైందని, అందువల్లనే ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజలు గొంతెత్తకుండా అప్రజాస్వామిక, నియంతృత్వ చీకటి జీవో నెంబర్ 1ను జారీ చేశారన్నారు. ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని ఐ-పాక్ సర్వేలో ప్రస్తుతమున్న 25 మంది మంత్రుల్లో 20 మంది ఓడిపోతారని, మాజీ మంత్రులు 13 మందిలో 11 మంది ఓడిపోతారని తేలడం గమనార్హం. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదా అమలు కావాలని, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుంగేళ్‌ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు కావాలని, పోలవరం పూర్తి కావాలని, కడప జిల్లాలో స్టీల్ ప్లాంటు తదితర విభజన చట్టంలోని అంశాలు అమలు కావాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. వీటిని సాధించే శక్తి ప్రాంతీయ పార్టీలకు లేదని, ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే సాధించగలదని ప్రజలు నమ్ముతున్నారన్నారు. కాబట్టి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్న నమ్మకాన్ని తులసిరెడ్డి వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ దాదాఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎం గారూ! ప్రయాణికులకు రక్షణ ఎక్కడ సారూ?

## రైళ్లలో దోపిడీపై ప్రయాణికుడి లేఖ

**గుంతకల్లు రైల్వే, జనవరి 28 ప్రభాతవార్త:** ప్రయాణికుల రక్షన నిమిత్తం రైల్వే రక్షక దళ సిబ్బంది చురుగ్గా, మెలుకువగా విధులు నిర్వర్తిస్తున్నారని దక్షిణ మధ్య రైల్వేజనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ కితాబు ఇచ్చిన ఇరవై నాలుగు గంటలలోపే రైళ్లలో దోపిడీలు, దొంగతనాలకు పాల్పడే దుండగులు సాక్షాత్తు రైల్వే డివిజనల్ కేంద్రమైన గుంతకల్లు రైల్వే జంక్షన్‌లోనే రెండు రైళ్లపై దాడి చేసి అడ్డువచ్చిన ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేసి ప్రయాణికులకు చెందిన దాదాపు రూ.15.75 లక్షల రూపాయల విలువగల సుమారు 30 తులాల బంగారు ఆభరణాలను, మరో 30 వేల రూపాయల నగదును, విలువైన ఓ స్మార్ట్ ఫోన్‌లు గల బ్యాగును దోచుకెళ్లి రైల్వేకు గట్టి సవాల్ విసిరారు. భారతదేశం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ రైల్వే సిబ్బందికి పంపిన తన సందేశంలో జోన్ అంతటా 146 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కీలకమైన ప్రయాణ సమయంలో ప్రయాణించే ప్రయాణికులకు తోడుగారక్షణ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నార. రైల్వే రక్షక దళం చురుగ్గా, మెలుకువగా విధులు నిర్వహిస్తుందని, తద్వారా ప్రయాణికులు నిశితంగా నిద్రపోతారనే వాస్తవాన్ని తాను నొక్కి చెబుతున్నానని ఆయన తన సందేశంలో తెలిపారు. గణతంత్ర దినోత్సవం జరిగిన రోజు రాత్రే (శుక్రవారం తెల్లవారు జామున) దోపిడి దొంగలు బెగుళూరు నుంచి న్యూ ఢిల్లీ వెళ్లే నెంబర్ 12627 కర్ణాటక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు, యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16571 బీదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై విరుచుకుపడి ప్రయాణికులకు చెందిన బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు.

ఈ విషయమై బాధిత ప్రయాణికులు సంబంధిత రైల్వే అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ రైలు దోపిడీలు సాక్షాత్తు రైల్వే డివిజనల్ కేంద్రంలో జరగడం గమనార్హం. దోపిడి జరుగుతున్న సమయంలోప్రయాణికులు ఎంతగాకేకలు వేసినా, అర్థనాథాలు చేసినా రైల్వే స్టేషన్‌లో గస్తీ నిర్వహించే జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సిబ్బంది రాకపోవడం, టికెట్ చెకింగ్ సిబ్బంది సకాలంలో ఘటన స్థలానికి చేరకపోవడంతో ప్రయాణికులకు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఏది ఏమైనా ఇటీవల కాలంలో రైల్వే స్టేషన్, రైల్వేకాలనీలలో అసాంఘీక శక్తులు కార్యకలాపాలు పేట్రేగి పోతూన్నయని స్థానికులు వాపోతున్నారు.

# సిఫార్సులు లేకుండా సంక్షేమ పథకాలు

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



**శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గురుకుల గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాలెంటీర్లకుచెబితే దరఖాస్తు చేస్తారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూప్రభుత్వం మూడేళ్లలో మంజూరు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వాటిపరిష్కారానికే సంక్షేమ పథకాలు తెచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధయక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, గురుగుంట్ల అంజన్‌రెడ్డి, గ్రామ సర్పంచు వెంకటనారాయణ, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మల కుమారి, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, ఎంఈఓ నరసింహారాజు, ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయింది.ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది.ఫిబ్రవరి 3వ తేదిన ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండల పరిషత్ అధ్యక్ష,ఉపాధ్యక్ష, కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 7 ఎంపీపీ అధ్యక్షులు,11 ఎంపీపీ ఉపాధ్యక్షులు, ఆరు కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఫిబ్రవరి 3వ తేదిన ఎన్నికను నిర్వహిస్తారు. మండల పరిషత్ ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నికను నిర్వహిస్తారు.ఇందుకు సంబంధించి జనవరి 30న నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు.అనకాపల్లి జిల్లాలోని కొటవురట్ల, ఎన్టీఆర్ జిల్లాలోని మడికెర కోఆప్టెడ్ సభ్యులు ఎన్నిక చేపట్ట నున్నారు. ఎస్. రాయవరం, పిడుగురాళ్ళ, సంతమాగు లూరు, ఆలూర్, విడపనకల్లు, చెన్నేకొత్తపల్లి మండలాల అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ జరుగనున్నది. రాష్ట్రం లో వివిధ కారణాల వలన మండల పరిషత్ చైర్మను ..వైఎస్ చైర్మన్ ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయి.వాటిని ఫిబ్రవరి 3వ తేది ఉదయం ఆయా పరిషత్‌ల్లో ఉదయం 11గంటలకు సమావేశాల్లో ఎన్నుకుంటారు.

# ఆణిముత్యాల్లా ఉమ్మడి అనంత

## - వైభవంగా అనంత ఆణిముత్యాల పురస్కార ప్రదానోత్సవం



మాట్లాడుతున్న సినీ నటుడు బాబుమోహన్

**పెనుకొండ, జనవరి 28 ప్రభాతవార్త:** ఉమ్మడి అనంతపురం జిల్లా ఆణిముత్యాల ల్లా అని పలువురు వక్తలు అభివర్ణించారు. వివిధ రంగాల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడించిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మేధావులను అనంత ఆణిముత్యాల పేరుతో పురాస్కారాలు అందించే కార్యక్రమం సాహితీ గగన్ మహల్‌ట్రస్టు ఆధ్వర్యంలో లాయర్ ప్రతాప్‌రెడ్డి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి బాబా విన్సెంట్ ఫెర్రర్ వంటి వారితోపాటు ప్రపంచ దేశాల్లో ఇతర రంగాల్లో ఉన్నత పదవుల్లోఎందరో ప్రముఖులు ఉన్నారన్నారు. సాహితీ గగన్ మహల్ ట్రస్టు పేరున వారిని గుర్తించి పురస్కారాలు అందించడం గొప్పదనం అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే కరువు కాటకాలు, ఫ్యాక్షనే కాదు, మంచి మనసున్న మనుషులు, మేధావులకు నిలయమన్నారు. వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడించిన వారు ఉన్నారన్నారు. ఈ విషయాన్ని బయటి ప్రపంచానికి కూడా తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పెనుకొండకు చెందిన ప్రతాప్‌రెడ్డి సాహితీ గగన్ మహల్ పేరుతో ఓ ట్రస్టును స్థాపించి మూడేళ్లకో మారు దేశ విదేశాల్లో ఉన్న ఉమ్మడి జిల్లాకు చెందిన వారిని గుర్తించి వారికి అనంత ఆణిముత్యాలు పేరుతో పురస్కారాలు అందించడం ఆయన గొప్పతనం అన్నారు. 2021లో కోవిడ్ వల్ల వాయిదా వేసి నేడు ఈ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ జిల్లాలో పుట్టిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత పదవుల్లో ఉన్నారు. అనంత ఆణిముత్యాల కార్యక్రమం ద్వారా అలాంటి వారి చరిత్రను తెలుసుకునే అవకాశం మనందరికీ లభించడం అదృష్టమన్నారు. ఈ ఏడాది 23 మందికి అనంత ఆణిముత్యాల పురస్కారాలు ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు.

పురస్కారం అందుకున్న వారు.. : జస్టిస్‌ప్రవీణ్‌కుమార్, వాణికోల, వైవికె మోహన్, డా.ప్రసాద్ కైపా, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బ్రిగేడియర్ డా.ఆర్ఎస్.మూర్తి, మాజీ హెచ్ఒడి రేడియాలజీ, డా.శ్రీకాంతం ప్రముఖ సంగీత విద్వాంసుడు బ్రదీనారాయణ మూర్తి డైరెక్టర్ ఆఫ్‌ఇస్రో, ఐపిఆర్‌సి నాయక్, ఐఆర్ఎస్ మఠం వెంకటరావు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలే హరిలాల్ జీఆర్ రాధిక, ఏకే ఖాన్, విశాల ఫెర్రర్, నారాయణస్వామి, జింక రంగా జనార్ధన్, రాళ్ల అనంతయ్య, రాహుల్, రామకృష్ణ, ప్రియాంక, సి.ప్రభాకర్‌రెడ్డి, కళాసాగర్, విజయ్‌కుమార్, ఖండే చిన్న, అంజనమ్మ, ఏలిక రాధిక, నాగరాజులు పురస్కారాలు అందుకున్నారు.

# బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై అధ్యయన సమావేశం



**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో** స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో బోయ/వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ఐ.ఆనంద్ శామ్యూల్‌కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ సంబంధిత వర్గాల ప్రజలతో అధ్యయన సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కమిషన్ చైర్‌పర్సన్ ఆనంద్ శామ్యూల్ కుమార్, ఎంపి తలారి రంగయ్యలు సంబంధిత వర్గాల అభిప్రయాలు, ప్రతిపాదనలు స్వీకరించారు. బోయ/వాల్మీకి సంఘాల నేతలు, గిరిజన సంఘాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరై తమ అభిప్రాయాలు తెలియజేశారు. బిసి(ఏ) జాబితాలో ఉండటం వల్ల సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడుతున్నామని బోయలు ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఏరాటుపై బోయ/వాల్మీకి సంఘాల నేతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్టీ సంఘాల నేతలు తమ వాదన వినిపించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సాధికార, సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నా దొర, సంబంధిత వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బ్యాంక్ గ్యారంటీల చీటింగ్ ముఠా అరెస్టు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రభుత్వ కాంట్రాక్టులు పొందే బడా కంపెనీలకు అవసర మయ్యే బ్యాంక్ గ్యారంటీలు నకిలీవి ఇస్తూ ఓవైపు కంపెనీల నుంచి డబ్బులు గుంజుతూ మరోవైపు సర్కారును మోసం చేస్తున్న ఓ ముఠాను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పెద్ద ఎత్తున నకిలీ బ్యాంక్ గ్యారంటీల పత్రాలతో పాటు చెక్ పుస్తకాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ శనివారం మీడియాకు వెల్లడి ంచారు. నగరంలోని హర్షితా గ్రూప్ ఇన్‌ఫ్రా అనే కంపెనీ మైనింగ్ కాంట్రాక్టులు నిర్వహిస్తుంటుంది. ఈ కంపెనీ తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల మైనింగ్ కాంట్రాక్టులు చేస్తోంది. అయితే ఈ కంపెనీ అధికారులకు వరంగల్‌కు చెందిన గొడిశాల నాగరాజు (45) అనే న్యాయవాది పరిచయమయ్యాడు. రుణాలు ఇప్పించే ఏజెంట్ కూడా అయిన ఇతను హర్షిత గ్రూప్ అధికారులకు ఒక సమావేశంలో పరిచయమై తాను బ్యాంక్ గ్యారంటీలను సమకూర్చే పనులు కూడా చేస్తానని, ఇందుకు కమీషన్ తీసుకుంటానని నమ్మబలికాడు. నాగరాజు మాటలు నమ్మిన హర్షిత గ్రూప్ అధికారులు ఈ విషయాన్ని కంపెనీ నిర్వాహకులకు చెప్పారు. వారు కూడా వెనుక ముందు చూడకుండా ఇది నిజమని నమ్మారు. అనంతరం కరీంనగర్‌లో హర్షిత గ్రూప్ చేబట్టిన మైనింగ్ కాంట్రాక్టు పనులకు సంబంధిత సర్కారీ విభాగాల అధికారులు బ్యాంకు గ్యారంటీలు అడగగా ఇదే సమయంలో నాగరాజు తన అనుచరులైన రాజస్తాన్‌లోని జైపూర్‌కు చెందిన నరేష్ శర్మ (52), కోల్‌కతాకు చెందిన నీలోట్పల్ దాస్ (56), సుబ్రజిత్ ఘోషల్ (31)లతో కలిసి కోల్‌కతాలోని ఇండస్ బ్యాంక్ పేరిట వున్నట్లుగా 2.25 కోట్ల రూపాయల నకిలీ బ్యాంక్ గ్యారంటీ పత్రాలు సమకూర్చాడు. కాగా ఈ నకిలీ బ్యాంక్ గ్యా రంటీ పత్రాల తయారీ వెనుక కోల్‌కతాకు చెందిన నీలోట్పల్ దాస్, సుబ్రజిత్ ఘోషల్‌లు కీలకంగా వ్యవహరించారు. కాగా నకిలీ బ్యాంక్ గ్యారంటీ పత్రాల విషయం హర్షిత గ్రూప్ నిర్వాహకులకు తెలియదు. వారు వీటిని అసలైనవిగా నమ్మి నాగరాజుతో పాటు అతని అనుచరులకు 14 శాతం కమీషన్ అంటే 47 లక్షల రూపాయలు ముట్టచెప్పారు. అయితే హర్షిత గ్రూప్ ఇచ్చిన బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తెలంగాణ మున్సిపల్ పరిపాలన శాఖ పరిశీలన చేయగా ఇవి నకిలీవని తేలింది. దీనిపై కో ల్‌కతాలోని ఇండస్ బ్యాంక్ అధికారులను సంప్రదించగా ఇదంతా నకిలీవని వారు కూడా తేల్చారు. దీంతో బ్యాంక్ అధికారులతో పాటు హర్షిత గ్రూప్ నిర్వాహకుల ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు ఈ గోల్‌మాల్‌కు పాల్పడ్డ నాగరాజుతో పాటు అతని అనుచరులు నరేష్ శర్మ, నీలోట్పల్ దాస్, సుబ్రజిత్ ఘోషల్‌లను శనివారం నాడు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 60 నకిలీ బ్యాంక్ గ్యారంటీ పత్రాలతో పాటు ఐదు సెల్‌ఫోన్లు, రెండు చెక్ బుక్కులను జప్తు చేశారు. సిసిఎస్ ఆర్థిక నేరాల విభాగం అదనపు డిసిపి మహేందర్, ఎసిపి మోహన్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఈ నేరగాళ్లను అరెస్టు చేసింది. నిందితులను రిమాండుకు తరలించారు.

## ఎగ్జిబిషన్‌లో మహిళలను వేధించిన ఘటనల్లో 41 మంది అరెస్టు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** నగరంలో జరుగుతున్న ఎగ్జిబిషన్‌ను చూసేందుకు వస్తున్న సందర్శకుల్లో మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్న 41 మంది ఈ వ్‌టీజర్లను షీ బృందాల పోలీసులు అరెస్టు చేశారు. ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు రోజు 50 వేల మంది వరకు వస్తుండగా వారంత రాల్లో ఈ సంఖ్య లక్ష మంది వరకు వుంటోంది. ఈ సమయంలో కొందరు ఈవ్‌టీజర్లు, నేరగాళ్లు కావాలని మహిళలను వేధిస్తున్న ఉదంతాలపై షీ బృందాలు నిఘా వుంచాయి. ఇప్పటి వరకు 41 మంది ని అరెస్టు చేసి వారిని కోర్టులో హాజరు పరచగా వీరికి మూడు రోజుల నుంచి పది రోజు ల వరకు జైలు శిక్ష పడింది. కాగా మహిళలను ఇబ్బందులకు గురిచేసే వారి విషయంలో కఠినంగా ఉంటామని నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఎ.ఆర్ శ్రీనివాస్ తెలిపారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో నటుడు శరత్‌కుమార్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** నిజామాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ప్రముఖ సినీ నటుడు, ఆల్ ఇండియా సమతువ మక్కల్ కచ్చి అధ్యక్షుడు శరత్‌కుమార్ భేటీ అయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశ రాజకీయాలు, ఇతర అంశాలపై కవితతో ఆయన చర్చించినట్లు సమాచారం.



## సీమకు ద్రోహం చేసిన వారిని రాయలసీమ పొలిమేర్లదాకా తరిమి కొట్టండి

### - ధ్వజమెత్తిన రాజ్యసభ మాజీ సభ్యుడు తులసిరెడ్డి

**కదిరి, జనవరి 28 ప్రభాతవార్త:** రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రిలను సీమ పొరిమేర్ల దాకా తరిమి కొట్టాలని మాజీ రాజ్య సభ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ మీడియా చైర్మన్ జాతీయ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు డా.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంలో స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కులు మూడు ప్రధాన పార్టీలు టిడిపి, వైకాపా, బిజెపిలకు ఏ మాత్రం హక్కు లేదన్నారు. రాయలసీమకు బిజెపి ఒక శనిగ్రహంలా, వైకాపా, టీడీపీలు రాహువు, కేతువులుగా ఉన్నాయని వారు విమర్శించారు. వీరి పాలన రాయలసీమకు నవరత్నాలు మాట దేవుడెరుగు నవమోసాలు జరిగాయన్నారు. సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు కాలేదన్నారు. రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు చేయలేదన్నారు.

# జవాబుదారీ పెరగాలి

వనరుల పెంచేదిశలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రిజిస్ట్రేషన్, స్టాంప్స్, జీఎస్టీ, ఎక్సైజ్‌శాఖలపై సీఎం జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో దృష్టిని పెట్టినట్లు స్పష్టం చేస్తున్నారు. ఏసీబీకి సంబంధించిన యాప్‌కు విస్తృత ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన స్పష్టీకరిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఏసీబీ నెంబరు 14400తో పోస్టర్లు ఏర్పాటు చేయాలంటున్నారు. అవినీతిపై ఎవ్వరికి ఫోన్ చేయాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద.గ్రామసచివాలయాల వద్ద సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. కాల్స్ సెంటర్లుకు వచ్చే నెంబర్లుపై దృష్టి సారించాలన్నారు. అవినీతి అంటే భయపడే స్థాయికు రావాలన్నారు. 14400 నెంబర్‌పై అంతగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఇటీవల ఆయా వ్యవస్థల్లో కీలకంగా రా ష్ట్రానికి ఆదాయవనరులను సమకూర్చే విభాగాలపై సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలతో దాడులు జరిగాయి.స్టాంప్ డ్యూటీలు, చలనాలు ఇతరత్రా రావాల్సిన ఆదాయం అనుకున్నంత రాకపోవడం దృష్టి పెట్టాలని సూచించారు. అవినీతికి పాల్పడుతూ, లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ కేసుల్లో కూడా దిశ చట్టం మాదిరిగానే నిర్ధిష్ట సమయంలో చర్యలు తీసుకునేలా ఉండాలన్నారు. రాష్ట్రానికి ఆదాయ వనరులు అందించే శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోకి నకిలీ చలాన్లు ఎలా వచ్చాయని,ఏసిపి దాడులు చేస్తే తప్ప ఈ వ్యవహారం వెలుగులోకి రాలేదన్నారు. ఈ విషయంలో మన ప్రభుత్వం ఘాటుగా స్పందించిన ఫలితంగా ఈ అవనీతి వ్యవహారాన్ని అరికట్టగలిగామన్నారు.గ్రామ సచివాలయాల ఉద్యోగులకు సంబంధించి క్షేత్రస్థాయి నుండి ఇంటిలిజెన్స్ సమాచారాన్ని తెప్పించుకోమని, అవినీతిపై ఎవరికి కాల్ చేయాలో ప్రతి ఆఫీసులోనూ ఫోన్ నెంబరును అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఈ నెంబరు ఉండాలని, కాల్‌సెంటర్‌కు వచ్చే కాల్స్ మీద కూడ అధికారులు దృష్టి పెట్టాలని,కాల్ సెంటర్ మీద అధికారులు ఓనర్‌షిప్ తీసుకోవాలని పేర్కొన్నారు.అవినీతిని నిర్మూలించడానికి సరైన ఎస్ఓపీలను తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. కేవలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే కాదు,అన్ని కార్యాలయాల్లో చలానాల చెల్లింపు ప్రక్రియలను పరిశీలన చేయాలని ఆదేశించారు. సాఫ్ట్‌వేర్ మొత్తాన్ని నిశితంగా పరిశీలన చేశామని,అవినీతికి చోటు లేకుండా పూర్తి స్థాయిలో మార్పులు చేసామని ఈ సందర్భంగా ఆర్థిక శాఖ అధికారులు ఆయనకు వివరించారు. మీ–సేవల్లో పరిస్థితులపై కూడ పరిశీలన చేయాలని సిఎం ఆదేశించారు. కనీసంగా వారం–పది రోజులకు ఒకసారి అధికారులు సమావేశం కావాలన్నారు. ఆదాయవనరులు, పరిస్థితులపై సమీక్ష చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ రంగాల వారీగా సమీక్ష చేయాలన్నారు. ప్రతి సమావేశంలో ఒక రంగంపై సమీక్ష చేయాలని, సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును తదుపరి వారంలో పరిశీలన చేయాలన్నారు. మద్యం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని ఆయన అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

మద్యం అక్రమ రవాణా, కల్తీలపై ఉక్కుపాదాన్ని మోపాలని, మద్యం వినియోగాన్ని తగ్గించడానికి పలు చర్యలు ఇప్పటికే తీసుకున్నామని,దీనివల్ల సరిహద్దుల నుండి అక్రమంగా రాష్ట్రంలోకి మద్యం వస్తోందని, ఇలాంటి వ్యవహారాలపై ఖచ్చితంగా ఉక్కుపాదాన్ని మోపాలని ఆయన ఆదేశించారు. అవినీతి విషయంలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు.ప్రభుత్వ కార్యాలయాల్లో కార్య నిర్వాహకవ్యవస్థలో జవాబుదారీతనంతో పాటు పారదర్శకత,నిబద్ధత ఉండాలని స్పష్టీకరించారు.



## నాగాయలంకలో వైఎస్సార్సీ వర్గాల మధ్య ఘర్షణ

### విబేధాలు లేవన్న ఎంపి శౌరి, ఎమ్మెల్యే సింహాద్రి

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా రాజకీయాల్లో వర గ్గ విబేదాలు తారాస్థాయికి చేరుతున్నాయి.బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎంఎల్ఎ సింహాద్రి వర్గీయుల నడుమ దీర్ఘకాలం నుంచి పచ్చగడ్డి వేసే ___ పండే పరిస్దితులు ఉన్నాయి.ఈ క్రమంలో నాబార్డు చైర్మన్ షాజీ నాగాయలంక పర్యటనకు వచ్చారు.ఎంపీ బాలశౌరీ.ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ వర్గాలు ఈ కార్యక్రమానికి వచ్చారు.ఎక్కడ రెగిదేమో ఉన్నట్లు రెండు వర్గాలు వాగ్వాదానికి దిగారు.రమేష్ వర్గీయులు శౌరి మద్దతుదారులను చెప్పులుచు ్కుని బాదేసారు.దాంతో గోడవ మునిగింది.రెండు వరా గ్గలను వీడదీసేందుకు పోలీసులు ప్రయత్నించి చేతులు ఎత్తేశారు.ఈ క్రమంలో వైకాంగ్రెస్ నేతలు ఓ ఎలక్ట్రానిక మీడియా కేమెరా.ఫోన్‌ను లాక్కుని పగలగొట్టారు.తమ మధ్య ఉన్న చిన్నవివాదమే పరిష్కరించకుంటామన్న వీడియో తీస్తుంటే సెల్ విసిరేసామని ఎఎంఎల్ వర్గీయులు చెబుతున్నారు.ఇటీవల సీఎం పర్యటన సందర్భంలో ఎంపీ,ఎల్‌ఏ వరా గ్గల నడుమ ఫ్లెక్సీల వివాదం నెలకుంది.ఈ వివాదంపై క్లారిటీ ఇస్తూ ఎంఎల్ఎ రమేష్ మాట్లాడుతూ ఎంపీ శౌరికి మధ్య విబేదాలు లేవన్నారు.ఒక కార్యకర్త ఉత్సాహంతో ఈ వాగ్వాగం జరిగిందన్నారు.సరిదిద్దుకుంటామని తెలిపారు.బలమైన పార్టీలో ఇటువంటి సాధారణమని తామేపప్పుడు కలిసే ఉంటామని, ప్రత్యర్థులకు చోటివ్వమని శౌరి స్పష్టం చేసారు.

## గ్రూప్-4లో కలిపిన మరో 141 పోస్టులు

### బిసి గురుకులాల్లోని జూనియర్ అసిస్టెంట్ పోస్టులను చేర్చిన కమిషన్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్–4 పోస్టుల్లో మరో 141 పోస్టులను చేర్చుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) నిర్ణయం తీసుకుంది. గ్రూప్–4కు సంబంధించి 9163 పోస్టులకు మొదట డిసెంబర్ 30న నోటిఫికేషన్ జారీ చేయగా ఆ తరువాత కొన్ని పోస్టులను తగ్గించారు. ఇప్పుడు బీసీ గురుకుల పాఠశాలల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వడంతో.. అందుకు సంబంధించిన 141 పోస్టులను కూడా గ్రూప్–4లో చేర్చుతున్నట్టు కమిషన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. వాటిలో బాలుర గురుకులాల్లో 86 పోస్టులు.. బాలికల గురుకులాల్లో 55 పోస్టులు కలిపి మొత్తం 141 పోస్టులను కూడా గతంలో ఉన్న 289 పోస్టులకు జత చేసినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఈ పోస్టులకు అర్హులుగా పేర్కొన్నారు. దీంతో గ్రూప్–4లో మొత్తం 8180 పోస్టులు ఉంటాయని కమిషన్ ప్రకటనలో స్పష్టం చేసింది. గ్రూప్–4లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 30 వరకు అవకాశం ఉంది. అయితే ఇప్పుడు అదనంగా మరో 141 పోస్టులను చేర్చిన నేపథ్యంలో దరఖాస్తు గడువును పెంచుతారా? లేదా? అనేది కమిషన్ స్పష్టం చేయలేదు.

## సిమెంట్ ఫ్యాక్టరీ సెక్యూరిటీ సిబ్బంది దాష్టీకం

### -ఇరువురు గిరిజన మహిళల శరీరంపై తేలిన వాతలు

**జగ్గయ్యపేట, జనవరి 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురం సమీపంలోగల ఒక భారీ సిమెంట్ ఫ్యాక్టరీ సెక్యూరిటీ సిబ్బంది ఇరువురు గిరిజన మహిళపై విచక్షణారహితంగా దాడిచేసి లాఠీలతో చితకబాదారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈసంఘటన పూర్వపరాలిలావున్నాయి. మహిళలు అనే కనికరం లేకుండా వారి కాళ్ళు, చేతులు, పిరుదలు, వీపులపై ఎర్రటి వాతలు తేలేట్లు సెక్యూరిటి సిబ్బంది భుజబలం ప్రదర్శించారు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది దాష్టికంపై జయంతిపురం, ధర్మవరప్పాడుతండ గ్రామాల వాసులు ఆగ్రహోదగ్రులయ్యారు. గిరిజనులు కొన్ని దశాబ్దాల కాలంగా అటవీ ప్రాంతంలో వంటచెరుకు సేకరించి అమ్ముకుని తమ నిత్య కుటుంబ జీవన పోషణ కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో జయంతిపురంలోని సిమెంట్ ఫ్యాక్టరీ ప్రాంతంలో వీరు వంటచెరుకు (కర్రపుల్లలు) సేకరించేందుకు మూడు రోజుల క్రితం వెళ్ళిన సందర్భంలో సెక్యూరిటీ సిబ్బంది వీరిపై తమ ప్రతాపం ప్రదర్శించారు. ఇరువురు మహిళలు తమ ఫ్యాక్టరీ ఆవరణలోకి వచ్చి స్క్రాబ్‌ను చోరీచేసేందుకు ప్రయత్నించారని, తాము అడ్డుకున్నామని సిబ్బంది వీరికి సమాధానమిచ్చినట్లు సమాచారం. అయితే చోరీ చేస్తున్నట్లు గుర్తిస్తే పోలీసులకు ఫిర్యాదు చెయ్యాలేగాని మహిళలనే కనీస ఇంగితం లేకుండా ఇష్టంవచ్చినట్లు కొట్టిగాయపరుస్తారా అంటూ బాధితుల కుటుంబ సభ్యులు ఫ్యాక్టరీ ముంగిటకు వచ్చి ఆందోళన చేశారు. దీంతో జరిగిన సంఘటనలో తమ తప్పిదం సుస్పష్టంగా కన్పిస్తుండటంతో ఫ్యాక్టరీ వారు రాజీకి వచ్చినట్లు తెలిసింది. పేదవారి బలహీనతను అడ్డుపెట్టుకుని కొంత పరిహారం అందించి ఫ్యాక్టరీవారు విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా సర్దుబాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈవిషయమై చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాదును ప్రశ్నించగా బాధితుల నుండి ఫిర్యాదు రాలేదని, ఫిర్యాదు వచ్చివుంటే చట్టప్రకారం విచారణ జరిపేవారమని అన్నారు.

# ఆన్‌లైన్ మూల్యాంకనంపై అవగాహన కల్పించలేదు

## ఒక సంస్థకు అప్పగించడం కోసమే నిబంధనల రూపకల్పన

### ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిం చనున్న ఆన్‌లైన్ మూల్యాంకనంపై లెక్చరర్లకు అవగాహన కల్పించకుండానే టెండర్లను పిలిచా రని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్(జీజేఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. స్టేక్ హోల్డర్లకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా టెండర్లను పిలవడమేంటనీ ప్రశ్నించారు. ఒక సంస్థకు టెండర్లను కట్టబెట్టడం కోసం నిబంధనలను రూపొందించారని మండిపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన శనివారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో మీడియాకు తెలిపారు.

ఇంటర్ విద్యా మండలి వార్షిక మీటింగ్‌లో ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం చేయాలని నిర్ణయం తీసుకున్నారని.. అయితే అది కొన్ని లాంగ్వేజెస్‌కు సంబంధించిన జవాబు పత్రాలను మాత్రమే ఈ ఏడాది ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేసి వాటి ఫలితాలను పరిశీలించిన అనంతరం మిగిలిన సబ్జెక్టులపై ఆలోచన చేస్తామని గతంలో జరిగిన బోర్డు మీటింగ్ అనంతరం ఇంటర్ బోర్డు ఛైర్మన్ అయిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాకు చెప్పారని ఆయన గుర్తు చేశారు.

కానీ ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ మాత్రం అందుకు విరుద్ధంగా ఈ ఏడాది నుంచే లాంగ్వేజెస్‌తోపాటు హ్యూమాని టీస్(ఆర్ట్స్ అండ్‌న కామర్స్)తోపాటు ఒకేషనల్ విద్యార్థుల జవాబు పత్రాలను కూడా కలిపి మొత్తం 35 లక్షల జవాబు పత్రాలను ఆన్‌లైన్ మూల్యాంకనం చేయడానికి టెండర్లను పిలిచారని తెలిపారు. ఇంత పెద్దమొత్తం ఆన్‌లైన్ మూల్యాంకనం చేసే సంస్థలు రాష్ట్రంలో ఉన్నాయా? అని సందేహం వ్యక్తం చేశారు. గతంలో ఇంటర్ బోర్డులో ఫలితాల ప్రకటనలో అవకతవకలు జరిపిన సంస్థకు టెండర్లను కట్టబెట్టాలనే ఉద్దేశంతోనే టెక్నికల్ విద్యా శాఖలోని ఒక వ్యక్తితో నిబంధనలను రూపొందింప చేశారని మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. ఆ సంస్థకు అనుగుణంగానే నిబంధనలను రూపొం దించారని మండి పడ్డారు. ఆన్‌లైన్ మూల్యాంకనంపై ఇప్పటి వరకు ఇంటర్ బోర్డులోని అధికారులకు గానీ.. ఇతర ఉన్నత అధికారులకు గానీ సమాచారం ఇవ్వలేదన్నారు. ఇక మూల్యాంకనంలో ప్ర త్య క్షంగా పాల్గొనాల్సిన లెక్చరర్లకు అయితే కనీసం విషయం కూడా ఇప్పటి వరకు అధికారికంగా చెప్పలేదన్నారు. ఇంత గోప్యంగా చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి మాటలను కూడా లెక్క చేయడకుండా ఏకంగా మూడు సంవత్సరాలకు టెండర్లను పిలవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియాకు మంత్రి అధికారికంగా చెప్పినల మాటలను కాదని తన ఇష్టానుసారం టెండర్లను ఎలా పిలిచారని ప్రశ్నించారు. ఇది మంత్రికి తెలియకుండానే జరిగిందా? లేకపోతే మంత్రిని తప్పించడం కోసం కావాలని చేస్తున్నారా? అనే అను మానాలు కలుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా 9 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దీనిపై స్పందించాలని కోరారు.



## ఫిబ్రవరి 26న కొలకలూరి పురస్కారాల ప్రదానం

### యార్లగడ్డ, ఆనందాచారి, ఆకెళ్ల, డా. ఎం.దేవేంద్ర, డా.ఎ.ఎ.నాగేంద్ర ఎంపిక

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఈ యేడాదికి ప్రతిష్టాత్మక కొలకలూరి పురస్కారాలకు సుప్రసిద్ధ సాహితీ ప్రముఖులను ఎంపిక చేశారు. సాహిత్య స్రష్టల గ్రంథాలు పరిశీలించి, ప్రముఖ సాహితివేత్తల అభిప్రాయల కనుగు ణంగా ఈ పురస్కారాలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ తెలిపారు. 'కొలకలూరి భాగీరథీ' కవితా పురస్కారానికి 'పచ్చికడుపు వాసన' కవితా సంపుటి రాసిన యార్లగడ్డ రాఘవేంద్రరావును, 'ఇక ఇప్పుడు' కవితా సంపుటి రాసిన కటుకోజ్వల ఆనందాచారిను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికకు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ఆచార్య జి.దామోదం నాయుడు, యాకూబ్ న్యాయమూర్తులుగా వ్యవహరించారు. 'కొలకలూరి విశ్రాంతమ్మ నాటక పురస్కారానికి 'ఆకెళ్ల నాటికలు' నాటికా సంపుటి రాసిన ఆకెళ్ల వెంకట సూర్యనారాయణను ఎంపిక చేశారు. ఈ ఎంపికకు న్యాయమూర్తులుగా ఆచార్య కె.దామోదర నాయుడు, డాక్టర్ కుందిమళ్ల సాంబశివరావు, డాక్టర్ వి.ఆర్.రాసాని వ్యవహరించారు. 'కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం'కు 'తెలంగాణ కథ–వర్తమాన జీవన చిత్రణ' పరిశోధన గ్రంథకర్త డాక్టర్ ఎం.దేవేంద్రకు, 'రాచపాళెం సాహిత్య విమర్శ–సమగ్ర అధ్యయనం' పరిశోధన గ్రంథానికి డాక్టర్ ఎ.ఎ.నాగేంద్రలను ఎంపిక చేశారు. వీరి ఎంపికకు న్యాయ మూర్తులుగా ఆచార్య మేడిపల్లి రవికుమార్, ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యం, ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ వ్యవహరించారు. ఫిబ్రవరి 26న మా అమ్మ జయంతి, వర్ధంతి రోజున పురస్కార గ్రహీతలకు నగదు, మెమొంటో, శాలువతో ప్రదానం చేయ నున్నట్లు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తెలిపారు.

# సిప్లిగంజ్‌కు షేడ్ స్టూడియోస్ అభినందన

ఆస్కార్ టీం 'నాటు నాటు ' సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు అభినందనలు దక్కాయి.. షేడ్ స్టూడియోస్ సిఇఒ రాహుల్‌ను అభినందించారు. ఈసందర్భంగా రాహుల్ సిప్లిగంజ్ మాట్లాడారు. నేను పాడిన పాట ఆసాకర్‌కు నామినేట్ అవ్వటంఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ



విషయం తెలిసిన నా తల్లిదండ్రులు ఎంతోగానో ఆనందించారని అన్నారు. ఈ సంతోషానికి మూల కారణం దర్శకధీరుడు రాజమౌళిగారు, కీరవాణి గారు అన్నారు. వీరికి ఎప్పటికీ రుణపడి ఉంటా నన్నారు. నాటు నాటు సాంగ్ తప్పకుండా ఆస్కార్‌లో గెలుస్తుందనే నమ్మకం ఉందన్నారు. షేడ్ స్టూడియోస్ సిఇఒ దేవి ప్రసాద్ బలివాడ గారికి కృతజ్ఞతలు అని అన్నారు. దేవిప్రసాద్ మాట్లాడుతూ, తొలిసారి తెలుగు ఖ్యాతిని, గౌరవాన్ని తారాస్థాయిలో నిలబెట్టిన రాజమౌళి దర్శకత్వంఒంటల వచ్చిన ఆర్ఆర్ఆర్ మూవీలో నాటు..నాటు సాంగ్ ఆస్కార్‌కు నామినేట్ అవవ్వటం ఎంతో గర్వ కారణం అన్నారు. ముఖ్యమంగా మా షేడ్ స్టూడియెస్‌కి ఎంతో అనుబంధం ఉన్న సింగర్ రాహుల్ అన్నారు. నాటు నాటు సాంగ్‌పాడటం మా టీంకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. మా స్టూడియోస్ నుంచి త్వరలో రానున్న ఎపీ31 సినిమాకు రాహుల్ పాడారని అన్నారు. రాహుల్ ఇకమీదట పాడే సాంగ్స్ దేశాన్ని గౌరవించే విధంగా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# ఇలాంటి 'వీరయ్య'లు చేసే సత్తా మీరిస్తున్నారు

మెగాస్టార్ చిరంజీవి, శ్రుతిహాసన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ మూవీ 'వాల్తేరు వీరయ్య' .సంక్రాంతి కానుకగా జనవరి 13న రిలీజైంది.. ఈ మూవీ ఫస్ట్‌డే ఫస్ట్ షో నుంచి సూపర్ హిట్ టాక్‌ను సొంతంచేసుకుంది. కొల్లి బాబీ అద్భుతంగా తెరకెక్కించారు. ఈమూవీకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. మైత్రీ మూవీమేకర్స్ ఎంతో భారీస్థాయిలో నిర్మించింది.. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో కలెక్షన్లతో దూసుకుపోతోంది..

**మీ విజల్స్, కేకలు, చప్పట్లే నన్ను ముందుకు నడిపిస్తున్నాయి.. 'వాల్తేరు వీరయ్య' సక్సెస్‌మీట్‌లో మెగాస్టార్ చిరంజీవి**




ఈచిత్రంలో మాస్‌మహారాజా కీలకపాత్రలో మెప్పించిన సంగతి తెలిసిందే.. ఈ సక్సెస్‌ను పురస్కరించుకుని ప్రేక్షకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పేందుకు యూనిట్ ఆదివారం రాత్రి వరంగల్ హన్మ కొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానం లో సక్సెస్‌మీట్ నిర్వహించింది..ఈ ఈవెంట్‌ను భారీస్థాయిలో నిర్వహించారు. అనూహ్యంగా ప్రేక్షకులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజంయ్యారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, వరంగల్ ఓరు గల్లు గడ్డకు వచ్చి చాలా సంవత్సరాలైందన్నారు.. అత్యద్భు తమైన జనసందోహాన్ని చూస్తుంటే అప్పటి ప్రజారాజ్యం సభ గుర్తుకొచ్చిం దన్నారు. ఇక్కడకు వచ్చిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ విజయోత్సవ సభకు హాజరైన తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు ధన్యవాదాలు అన్నారు. ఈ చిత్రం ఘనవిజయం సాధించటానికి కారణంప్రేక్షకులే అన్నారు. త్వరలో 250 కోట్లగ్రాస్ కు చేరబోతుండటం ఆషామాషీ విజయం కాందన్నారు. ఈ సినిమా చూస్తూ గ్యాంగ్‌లీడర్, ఘరానా మొగుడు, రౌడీ అల్లుడు చూసిన ఫీలింగ్ అన్పించిందని ప్రేక్షకులు అంటుంటే నా జీవితం ధన్యమైందని అన్పించిందన్నారు. అభిమానంతో బాబీ ఈసినిమా ఇండస్ట్రీకి రావటం అనుకున్న విధంగా తన సినిమాకు డైరెక్టు చేశారన్నారు. 1983లో నాకు ఖైదీ సినిమా ఎలాంటి స్టార్‌డమ్ తీసుకొచ్చిందే, 2023లో బాబీకి వాల్తేరు వీరయ్య స్టార్ డైరెక్టర్ హోదాను తెచ్చిపెట్టిందన్నారు. ఈసినిమా కోసం బాబీ చాలా కష్టపడ్డాడని అన్నారు. బాబీ చేసిన కష్టానికి ఫిదా అయ్యానని, బాబీకి నేను అభిమానిని అయ్యానని అన్నారు. నిర్మాతలు మైత్రీ మేకర్స్ చరణ్‌తో రంగస్థలం సినిమా చేశారన్నారు.రామ్‌చరణ్, ఎన్టీఆర్ చేసిన ఆర్ఆర్ఆర్ మూవీ ఆస్కార్‌కు నామినేట్‌కావటం దేశానికే గర్వకారణమన్నారు. ఈ సినిమా కోసం నిర్మాతలు ఎంతో కష్టపడి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేశారన్నారు. టీం అంతా చాలా చక్కగా పనిచేశా రన్నారు. అదేవిధంగా దేవిశ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్ అత్యద్భుతంగా అందించారన్నారు. ఆ సాంగ్స్‌తో నేను మళ్లీ రెచ్చిపోయానని, శేఖర్‌మాస్టర్ డ్యాన్స్ చేయించారన్నారు. రామ్‌లక్ష్మణ్ మాస్టర్లు ఫైట్‌సీక్వెన్స్ అద్భుతంగా చేశారన్నారు. ప్రతిఒక్కరూ సినిమాకు కష్టపడి పనిచేశారన్నారు. నటీనటుల గురించి మాట్లాడాలంటే రవితేజ... అతన్ని చూస్తుంటే మరో పవన్‌కళ్యాణ్‌లా అన్పించాడని అన్నారు. ఈసినిమాలో కొన్ని సీన్స్‌లో రవితేజ చూస్తుంటే ఆ సీన్స్‌లో నా తమ్ముడు పవన్ కల్యాణ్ గుర్తుకొచ్చాడని అన్నారు. పవన్‌కళ్యాణ్‌ను గుర్తుచేసుకుంటూనే కొన్ని సీన్స్ చేశానని చెప్పుకొచ్చారు.నేను ఇలాంటి 'వీరయ్య'లు చేసే సత్తా మీరిస్తున్నారు.. మీ విజల్స్, కేకలు, చప్పట్లే నన్ను ముందుకు నడిపిస్తున్నాయి.. ఇలాంటి ఎనర్జిటిక్ ఫ్యాన్స్ నాకుమాత్రమే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, దర్శకుడు బాబీ, నిర్మాతలు నవీన్‌యెర్నేని, యలమంచిలి రవిశంకర్ ప్రసంగించారు.

# నాని కొత్త చిత్రం ముహూర్తం ఫిక్స్




నాచురల్‌స్టార్ నాని 30వ చిత్రం వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1గా రూపొందనుందని న్యూఇయర్ సందర్భంగా అఫీషియల్‌గా అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.. నూతన దర్శ కుదు శౌర్యున్ దర్శకత్వం వహి స్తున్నారు. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, మూర్తి కెఎస్ నిర్మిస్తున్నారు. తండ్రీ కూతుళ్ల మధ్య అందమైన బంధానిన చూపించే హార్ట్ టచింగ్ వీడియో ద్వారా నాని వరల్డ్‌ని కూడ మేకర్స్ రివీల్ చేశారు. గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈచిత్రం ప్రారంభ పూజా కార్యక్రమాలు ఈనెల 31న జరగను న్నాయి. ఫిబ్రవరి 1నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుగుతుంది. మృణాల్ ఠాకూర్ ఈచిత్రంలో నానికి జోడీగా నటిస్తోంది..

# యాక్షన్ మూవీ 'కోనసీమ థగ్స్'

ప్రముఖ డాన్స్ మాస్టర్ బృందా గోపాల్ దర్శకత్వంలో పాన్‌ఇండియా లెవల్‌లో పలు భాషల్లో తెరకెక్కుతున్న చిత్రం థగ్స్. తెలుగులో కోనసీమ థగ్స్ పేరుతో విడుదల చేస్తున్నారు. రా యాక్షన్ ఫిల్మ్‌గా రూపొందుతున్న కోనసమీ థగ్స్ చిత్రాన్ని భారీ చిత్రాల డిస్ట్రిబ్యూటర్ శిబు తమీన్స్ కుమార్తె గియా షీబు , హెచ్ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై సమర్పిస్తున్నారు. జీయో స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్నారు. తమీన్స్ కుమారుడు హ్రిదు హరూన్ హీరోగా పరిచయం అవుతున్నారు. సింహ, ఆర్కే సురేష్, మునిష్యంత్, శరత్ అప్పనీ, అనస్వర రాజన్ ముఖ్యపాత్రల్లో నటిస్తు న్నారు. తాజాగా ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. డిజిటల్ ట్రైలర్‌ను విజయ్ సేతుపతి, దుల్కర్ సల్మాన్, ఆర్య, అనిరుధ్, కీర్తి సురేష్ విడుదల చేశారు. కోనసీమ థగ్స్ ట్రైలర్ వయోలెన్స్‌తో కూడిన ఒక ఇంటెన్స్ ఫిల్మ్‌ను ప్రేక్షకులకు పరిచయం చేసింది.. కోనసీమ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే ఈచిత్రం ప్రేక్షకులకు గ్రిప్పింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది.. దర్శకురాలు బృంద, హ్రిదు హరూన్, శేషపాత్రలో రా అండ్ రస్టిక్ క్యారెక్టరైజేషన్‌తో చూడగానే రిజిస్టర్ అయిపోతారు. శ్యామ్‌సిఎస్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఈఏడాది డిసెంబర్‌లో భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది..



# 'మైఖేల్' యూనివర్సల్ రీచ్ మూవీ

హీరో సందీప్ కిషన్ రొమాంటిక్ యాక్షన్ ప్యాక్డ్ పాన్‌ఇండియా మూవీ మైఖేల్... రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుపతి, వరలక్ష్మీ శరత్‌కుమార్, దివ్యాంక కౌశిక్, వరుణ్ సందేశ్, గౌతమ్ మీనన్, కీలకపాత్రల్లో నటిస్తుననఆనరు. కరణ్.సి. ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి కలిసి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 3న ప్రపంచ




వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. సందీప్ కిషన్ మాట్లాడుతూ, ఇది చాలా ప్రత్యేకమైన మూవీ అన్నారు. అద్భుతమైన నటీనటులు పనిచేశారన్నారు. కథను, దర్శకుడిని బలంగా నమ్మామని అన్నారు. మా నమ్మకాన్ని ట్రైలర్ నిజం చేసిందన్నారు.. నిర్మాత భరత్‌చౌదరిగారు అద్భుతమైన వ్యక్తి అన్నారు. ఈరోజున ఈసినిమా ఇంత పెద్దదిగా మారిందంటే కారణం ఆయనే అన్నారు. అలాగే సునీల్‌గారికి, రామ్మోహన్‌గారికి ధన్యవాదాలు అన్నారు. కథ, కంటెంట్ ఫిల్మ్‌మేకింగ్ పరంగా మైఖేల్ యూనివర్సల్‌గా రీచ్ అయ్యే మూవీ అన్నారు. తప్పకుండా అందరినీ నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో దివ్యాంశ కౌశిక్, వరుణ్‌సందేశ్, దర్శకుడు రంజిత్ జయకోడి, నిర్మాత భరత్‌చౌదరి, నిర్మాత పుస్కూర్ రామ్మోహన్‌రావు తదితరులు మాట్లాడారు.

**టాలీవుడ్, శాండిల్‌వుడ్‌కు వర్క్ ఎన్విరాన్‌మెంట్ పరంగా పెద్దగా తేడా లేదు.. భాష మాత్రమే వ్యత్యాసం.. అయితే తెలుగులో మాత్రం ప్రమోషన్స్ చాలా బాగా చేస్తారు. మంచి ప్లానింగ్‌తో ముందుకెళతారని హీరోయిన్ ఆషికారంగనాద్ అన్నారు. ఈ శాండిల్‌వుడ్ బ్యూటీ తెలుగులోనటిస్తున్న తొలి చిత్రం అమిగోస్.. నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్నారు. రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 17న ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ అవుతుంది.. ఈసందర్భంగా హీరోయిన్ అషికా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. అమిగోస్ సినిమా జర్నీ ఎలా మొదలైందనే విషయంతోపాటు ఆమె వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను వివరించారు.**

## లక్కీగా ఫీలవుతున్నా:



చిన్నప్పటి నుంచి తెలుగు సినిమాలు, పాటలు వినేదాన్ని. దాని వల్ల తెలుగు అర్థమయ్యేది,, ఇపుడు వర్క్ చేస్తున్నాను. దాని వల్ల నేర్చుకోవటానికి అవకాశం వచ్చింది. తెలుగు ఇపుడిపుడే నేర్చుకుంటున్నాను. సినిమాలో డైలాగులు చెప్పటం వల్ల కాస్త నేర్చుకో గలుగుతున్నాను. అమిగోస్ సినిమా కోసం ముందు ఇంకో హీరోయిన్‌ను తీసుకున్నామని చెప్పారు కానీ. నేను బెంగళూరు వెళ్లిన తర్వాత మా మేనేజర్ ఫోన్ చేసి సినిమా గురించి చెప్పారు. ఎందుకు వాల్లు ఇంకో అమ్మాయిని తీసుకున్నామని చెప్పారే అన్నారు. దానికి తను ఆ వివరాలు తెలియవు అన్నారు. అపుడు నేను డైరెక్టర్ రాజేందర్‌రెడ్డిగారు చెప్పిన కథను ఫోన్‌లో విన్నాను.. సినిమాలో హీరో మూడు పాత్రలు చేయటం, నా పాత్రను మలిచిన తీరు అన్నీ నచ్చటంతోసినిమాకు ఓకే చెప్పాను.. అలా ఈ ప్రాజక్టు ఓకే అయ్యింది. నేను కళ్యాణ్ రామ్‌గారిని ఫస్ట్ అమిగోస్ సెట్‌లోనే చూశాను.. హాయ్ నేను కల్యాణ్ అన్నారు. హాయ్ నేను ఆషిక అన్నాను. అలా మా పరిచయం జరిగింది. స్టార్టింగ్‌లో మేమిద్దరం పెద్దగా ఒకరితో ఒకరు మాట్లాడుకునేవాళ్లం కాదు.. ఇద్దరూ సైలెంట్‌గా ఉండే వ్యక్తులు కానీ రోజులు గడుస్తున్న కొద్దీ సెట్‌లో నాకు తెలుగు డైలాగులు విషయంలో కల్యాణ్‌రామ్‌గారు సాయం చేశారు. డైలాగులు ఎలా పలకాలి అలాంటిది నేర్చుకున్నాను. అలా నాకు ఎంత మంచి నటుడితో పనిచేస్తున్నానో అర్థమైంది. కల్యాణ్‌రామ్‌గారు చాలా కూల్‌పర్సన్..ఆయనకు చాలా విషయాలపై ఎక్కువ అవగాహన ఉంది.అలాంటి ఒక లెజెండ్ ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరోతో పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా అన్పించింది.. ఈసినిమాలో ఆయన మూడు పాత్రలను చూపించారు.. ప్రతి పాత్రకు ఆయన చేసిన కృషి నేను కళ్లారా చూశాను.. ఆయన డెడికేషన్‌కు ఫిదా అయ్యాను. ఈచిత్రంలో సాంగ్ డ్రీమ్ రిలీజ్ అయినపుడు చాలా మంది వెల్‌కమ్ టు టాలీవుడ్ అని మెసేజ్ పెట్టారు. ఇక్కడ కొత్తవారిని చాలా బాగా ఆదరిస్తారనే పేరుంది.. దాన్ని నేను ప్రత్యకంగా ఎక్స్‌పీరియన్స్ చేశాను. తెలుగు సినిమాల్లో ఫస్ట్‌నుంచి పబ్లిసిటీ చాలా బాగాచేస్తారనే పేరుంది.. లా విష్‌గా సినిమా తీస్తారు. కన్నడలో కూడ పబ్లిసిటీబాగా చేస్తారు .కానీ తెలుగుతోపోలిస్తే ఇంతకుముందు అక్కడ అంతగా ఉండేది కాదు.. ఇపుడు కన్నడలో కూడచాలా ఎక్కువగా పబ్లిసిటీ చేస్తున్నారు. కన్నడలోఇప్పటిదాకా 10నుంచి 12 సినిమాలు చేశాను. తమిళంలో ఒక సినిమా చేశాను. అమిగోస్ చిత్రంతో తెలుగులోకి అడుగుపెట్టాను.. నటిగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేయాలి.. అలాగే పలు భాషల్లోనూ నటించాలి. తెలుగులో ఇతర సినిమాల్లో నటించమని అవకాశాలు వస్తున్నాయి. అయితే అమిగోస్ సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నాను.. దీని తర్వాత మంచి పాత్రలు అన్పించిన సినిమాల్లో నటిస్తాను.. నటిగా మంచి రోల్ చేయటమేకాదు.. మంచి ప్రొడక్షన్ హౌస్, హీరో ఉన్న సినిమాలో యాక్ట్ చేస్తే మంచి ఎంట్రీ అవుతుంది.. నాకు అమిగోస్ సినిమాతో అవన్నీ చక్కగా కుదిరాయని అన్పిస్తోంది. దీంతో ఈసినిమా నాకు కరెక్ట్ ఎంట్రీ అన్పిస్తోంది. బాలకృష్ణగారు చేసిన ..'ఎన్నో రాత్రు లొస్తా యి..', వంటి ఐకానిక్ సాంగ్‌లో నటించటం లక్కీగా ఫీలవుతున్నాను.. ఈజీగా ఆడియెన్స్‌కు కనెక్ట్ అవుతానని అన్పించింది. కచ్చితంగా నా రోల్ అందరికీ నచ్చుతుంది.

# 30 ఇయర్స్ పృథ్వీ డైరెక్షన్‌లో 'కొత్త రంగుల ప్రపంచం'

ఇప్పటిదాకా ప్రేక్షకులను తనదైన కామెడీతో మేనరిజంతో ఆకట్టుకున్న సీనియర్‌నటుడు 'థర్టీ ఇయర్స్' పృధ్వీరాజ్ దర్శకత్వం వహించిన చిత్రం కొత్త రంగుల ప్రపంచం... పృధ్వీరాజ్,



క్రాంతి కృష్ణ, శ్రీలు, విజయ రంగరాజు, అశోక్‌కుమార్, గీతాసింగ్, కృష్ణతేజ, అంబటి శ్రీను తదితరులు నటిస్తున్నారు. శ్రీ పీఆర్ క్రియేషన్స్ పతాకంపై పద్మరేఖ, గుంటక శ్రీనివాస్‌రెడ్డి, కుర్రి కృష్ణారెడ్డి ఈసినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు. పృధ్వీరాజ్ మాట్లాడుతూ, ఈ సినిమాకు సినీ ప్రముఖుల నుంచి మంచి ప్రశంసలు వచ్చాయని తెలిపారు. సంగీత దర్శకుడు మంచి సంగీతం అందించారన్నారు. హీరో క్రాంతి కృష్ణ మాట్లాడుతూ, టీం అంతా 100 శాతం కష్టపడి పనిచేసిందన్నారు. హీరోయిన్ శ్రీలు మాట్లాడుతూ, మా నాన్నగారి దర్శకత్వంలో ఈచిత్రం చేయటం లక్కీగా ఫీలవుతున్నానని అన్నారు.

# క్రేజీ ఫీలింగ్‌తో బయటకు వస్తారు

యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా రాశీసింగ్ హీరోయిన్‌గా పురుషోత్తం రాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'భూతద్ధం భాస్కర్ నాయుడు'.. ఈసినిమాను స్నేహాల్ జంగాల, శశిధర్ కాశి, కార్తీక్ ముదుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ఈసినిమా మార్చి 31న రిలీజ్ కానుంది. ఈ



నేపథ్యంలో తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.. హీరోయిన్ రాశీసింగ్ మాట్లాడుతూ, అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందన్నారు. షూటింగ్ ఒక పిక్నిక్‌లా అన్పించిందన్నారు. ఈ స్టోరీ వినగానే ఈ క్యారెక్టర్ ఈసినిమా కచ్చితంగా వర్కవుట్ అవుతుందని అన్పించిందన్నారు. దర్శకుడు పురుషోత్తం మాట్లాడుతూ, ఈ కథ రాయటానికి కారణం ప్రొడ్యూసర్ రాహుల్ యాదవ్ అన్నారు. నిర్మాతలు తనకు మంచి స్వేచ్ఛ ఇచ్చారన్నారు. ప్రొడ్యూసర్ స్నేహాల్ మాట్లాడుతూ, హీరో తేజ గారికి, నిర్మాత రాహుల్ యాదవ్‌గారికి ధన్యవాదాలు అని అన్నారు. కార్తీక్ నేను కథ చదివి ఈసినిమా చేయాలని ఫిక్స్‌అయ్యామని అన్నారు. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, ఈ రోజు కోసం చాలా వెయిట్ చేస్తున్నామని, ఈసినిమా కోసం చాలా కష్టపడ్డామన్నారు. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈచిత్రాన్ని చాలా బాగా చేశారన్నారు.. ఒక మంచి సినిమాను మీకు ఇవ్వబోతున్నామని తెలిపారు. ప్రొడ్యూసర్‌రాహుల్ యాదవ్ మాట్లాడుతూ, ఈసినిమాను ఇంట్రెస్ట్‌తో ప్యాషన్‌తో చేశామన్నారు. మంచి అవుట్ పుట్ వచ్చిందన్నారు. కార్యక్రమంలో హీరో తేజ సజ్జ తదితరులు మాట్లాడారు.

# యూత్‌ను ఉర్రూతలూగించేలా 'ప్రేమదేశం'

1996లో విడుదలై పెద్ద హిట్ సాధించిన ప్రేమదేశం సినిమా అప్పట్లో యువతను విపరీతంగా ఆకట్టుకుని ఉర్రూతలూగించింది.. చాలా కాలం తర్వాత అదే టైటిల్‌తో వస్తున్న సినిమా 'ప్రేమదేశం'.. ఈసినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. సిరి క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై త్రిగుణ్, మేఘా ఆకాష్ హీరోహీరోయిఉన్లగా శ్రీకాంత్ సిద్దం స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అలనాటి అందాల తార మధుబాల ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. ఈసినిమా నుంచి రిలీజ్ చేసిన పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఫిబ్రవరి 3న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈసందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ సిద్ధం మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. హైదరాబాద్‌లో బిటెక్ చదువుకుని అమెరికాలో సాఫ్ట్‌వేర్‌లో జాబ్‌చేస్తున్న నాకు సినిమా తీయాలనే ప్యాషన్ ఉండటంతో ఇండియాకు రావటం జరిగింది. డైరెక్షన్ పరంగా నేను ఎవరి వద్ద పనిచేయలేదు. షార్ట్‌ఫిల్మ్ తీసిన నేను నెక్స్ట్ స్టెప్‌లో మంచి లవ్ సబ్జెక్టు ఉన్న ఫ్యూచర్ ఫిల్మ్ తీస్తే బాగుంటుందని ఈసినిమాను సెలక్ట్ చేసుకున్నారు. రెండు విభిన్న ప్రేమకథలను తీసుకుని చేసిన సినిమా ఇది.. మంచి కంటెంట్ ఉన్న ఈసినిమాలో మంచి మోడరన్ గెటప్ ఉన్న తల్లిపాత్రలో మధుబాల గారు నటించారు.. తనికెళ్లభరణిగారు కూడ ప్రత్యేకపాత్రలో కన్పిస్తారు. తల్లీ కొడుకుల రిలేషన్ చాలా చక్కగా చూపించాం.. త్రిగున్, మేఘా ఆకాష్ పెయిర్ కొత్తవారైనా చాలా చక్కగా నటించారు. యూత్ బేస్డ్‌గా చూస్తే సాంగ్స్ పరంగా సీన్స్ పరంగా కాలేజీ బ్యాక్‌డ్రాప్ పరంగా చాలా కేర్ తీసుకుని యూత్‌ను బాగా ఆకట్టుకుంటుంది. కథ మీద నమ్మకం, అలాగే మణిశర్మ గారి మీద ఉన్న విశ్వాసం. ఈ రెండు ఉండటం వలన ప్రేక్షకులను కచ్చితంగా థియేటర్లకు రప్పిస్తుందనే నమ్మకం ఉంది.. అప్పటి బ్లాక్‌బస్టర్ ప్రేమదేశం సినిమాకు ఏమాత్రం తగ్గకుండా కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో అవుట్ అండ్ అవుట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించిన ఈచిత్రం యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్ అందరినీ కచ్చితంగా అలరిస్తుంది.



# 'చెడ్డిగ్యాంగ్ తమాషా'..రిలీజ్‌కు రెడీ

అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కినచిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా. సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ కానుంది.. ఈసినిమా టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ విడుదల చేశారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, మా మూవీ టైటిల్ పోస్టర్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి, టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ , టీజర్‌ను దర్శకుడు నాగ్‌అశ్విన్ , ట్రైలర్‌ను హాస్యబ్రహ్మ బ్రహ్మానందం రిలీజ్ చేశారని తెలిపారు. టీజర్ ట్రైలర్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. బిజినెస్ పరంగా కూడ చాలా హ్యాపీగా ఉన్నామన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకన్న ఈసినిమాను ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.



# స్ఫూర్తి 'పద్మా'లు వీరే!

సేవ, కళ, సైన్స్.. ఎంచుకున్న రంగమేదైనా మనసా, వాచా తమ జీవితాలని అంకితం చేశారు. ప్రతి క్షణం తమదైన ముద్ర కోసం తపిచారు. మరెంతోమంది జీవితాల్లో స్ఫూర్తి వెలుగులని నింపగలిగారు. అందుకే నేడిలా పద్మాలై వికసించారు.

**నిరాడంబరతకు నిదర్శనం....** 'ఇంత చదువుకున్నావ్.. నీవల్ల ఇతరులకొచ్చిన ఉపయోగమేంటి? అన్న కూతురి ప్రశ్నతో సేవపై దృష్టి పెట్టానంటారు **సుధామూర్తి.** ఇంజినీరింగ్ చదివి టాటా సంస్థలో ఇంజినీర్‌గా, యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గానూ పని చేశారు. 1996లో.. 45 ఏళ్ల వయసులో ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దేశవ్యాప్తంగా గ్రంథాలయాలు,



ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్య, వైద్య సహకారం, గ్రామీణాభివృద్ధి, కళలు, సంస్కృతి, స్వయం ప్రతిపత్తి సాధించేలా శిక్షణ వంటి ఎన్నో కార్యక్రమాల్ని దీని ద్వారా నిర్వహిస్తు న్నారు. ఈ ఫౌండేషన్‌కు సుధామూర్తే ఛైర్పర్సన్. 2021లో పదవీ విరమణ తీసుకొని మూర్తి ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నారు సెక్స్ వర్కర్ల జీవితాలను మార్చి వాళ్లకి ఓ మార్గం చూపించడంలోనూ కృషి చేస్తున్నారీవిడ. సేవను పనిలా కాక పిల్లల్ని పెంచినంత బాధ్యతగా చేయాలంటారీమె. ఈ సేవలకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు అందుకున్న ఈవిడని 2006లో పద్మశ్రీ. ఈ ఏడాది పద్మభూషణ్ వరించాయి. ఆడంబరాలకు దూరంగా ఉండే 72 ఏళ్ల సుధా.. 30కిపైగా పుస్తకాలనూ రచించారు.

**'లత' అనుకునేవారు....** ఏడుగురు తోబుట్టువుల్లో పెద్ద **సుమన్ కళ్యాణ్‌పూర్.** స్వస్థలం కర్ణాటక అయినా పుట్టింది ఢాకా (1993)లో. తర్వాత ముంబయిలో స్థిరపడ్డారు. అభిరుచితో సంగీతం నేర్చుకున్నా ఇంట్లోవాళ్ల ముందే పాడేవారు. ఓసారి తప్పక కళాశాలలో పాడినప్పుడు సినిమాలో పాడే అవకాశమొచ్చింది. ఈ గొంతు లతా మంగేష్కర్‌ని పోలి



ఉండేది. సుమన్ పాడిన చాలా పాటలు 'లత' పాడారనుకునేవారట. అసలే సిగ్గరి, సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. దీంతో వేదికలపై పాడటానికి ఒప్పుకొనేవారు కాదు. దూరదర్శన్‌లో పాడే అవకాశాన్ని మాత్రం అంగీకరిచారు. అప్పుడేమో పాడే వారి పేర్లు రీత్యా 'రఫీ'తో లతా మంగేష్కర్ పాడకపోవడం.. ఆవిడ డేట్లు అందుబాటులో లేకపోయినా, రూ.100 పారి తోషికం ఇచ్చుకోలేకపోయినా నిర్మాతలు సుమన్‌ను ఆశ్రయించే వారట. అలా సుమన్‌కి 'పేదోళ్ల లత'గా పేరొచ్చింది. హిందీ, మరాఠీ, అసోమీ, గుజరాతీ, కన్నడ, ఒడియా, బెంగాలీ, రాజస్థానీ, భోజ్‌పురి భాషల్లో 750కిపైగా పాటలు పాడారీ విడ. భారతీయ సంస్కృతిని పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ఎన్నో విదేశీ ప్రదర్శనలిచ్చారు. 20 ఏళ్లపాటు సినీ సంగీత ప్రియుల్ని ఓలలాడించిన సుమన్ ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. తాజాగా 'పద్మభూషణ్' వరించింది.

**అందమైన మనసు.....** నటి, మోడల్‌గానే కాదు.. సేవాపరంగానూ **రవీనా టాండన్‌**కు గుర్తింపు ఎక్కువే! పుట్టింది ముంబయి డిగ్రీ చదువుతుండగా మనసు మోడలింగ్ వైపునకు మళ్లింది. ఓ రోజు షూట్‌లో హీరో యిన్‌గా ప్రయత్నించమన్న సలహా వచ్చింది. అలా 1991 లో 'పత్తర్ కే ఫూల్' ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. అపై తెలుగు, తమిళ, కన్నడ, బెంగాలీ పరిశ్రమల్లోనూ రాణించారు.



2001లో జాతీయ అవార్డు సహా ఎన్నో పురస్కారాలూ వరించాయి. పెళ్లయ్యాక సినిమాలకు దూరమైన 48 ఏళ్ల రవీనా.. కొన్నాళ్లయ్యాక టివి కార్యక్రమాలతోపాటు సినిమా, ఓటిటి వేదికల్లోనూ అడుగుపెట్టి అక్కడా నిరూ పించుకున్నారు. ఆ ప్రతిభకు గుర్తింపుగానే ఈ ఏడాది 'పద్మశ్రీ' దక్కింది. రూపేకాదు రవీనా మనసూ అందమైనదే అంటారు తెలిసినవాళ్లు. సాయానికి ఎప్పుడూ ముందుండే ఆమె 21 ఏళ్ల వయసులో అగ్రతారగా రాణిస్తున్నప్పుడే ఇద్దరు అమ్మాయిలను దత్తత తీసుకున్నారు. బాంబే వెల్వెట్ సినిమాకు ఉచితంగా పనిచేశారు. పర్యావరణ పరిరక్షణతోపాటు పెటాతో కలిసి అందం, ఆభరణాల కోసం జంతువధకు వ్యతిరేకంగా పోరాడారు. మహిళా సాధికారత, బాలికా విద్య కోసం కృషి చేసి, మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి పురస్కారాన్నీ పొందారు. తాజాగా జి 20లో మహిళా సాధికారత విభాగం డబ్ల్యూ 20కి భారత ప్రతినిధి అయిన తొలి బాలీవుడ్ నటిగానూ నిలిచారు.

**కుట్టుతో జీవితంపై పట్టు ...** కుట్టుతో ఉందరో మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్పతనం **ప్రీతికనా గోస్వామిది.** కోల్‌కతాలోని 24 పరగణాల జిల్లాకు చెందిన ప్రీతి జీవితం తండ్రి మరణంతో అనూహ్యంగా మలుపు తిరిగింది దిక్కుతోచని పరిస్థితుల్లో స్నేహితురాలి



సాయం అడుగుదామని వెల్లిన ఆమెకి.. వాళ్లింట్లో సగం కుట్టి వదిలేసిన కాంతా డిజైన్ చీర కనిపించింది. దాన్ని క్షణాల్లో పూర్తిచేసిన ఆమె నైపుణ్యాన్ని స్నేహితురాలు గుర్తించి, కోల్‌కతాలో చీరలపై కుట్టే పనికి సిఫారసు చేసింది. కానీ అక్కడ ఇంటికి చీర ఇవ్వాలంటే రూ.50 డిపాజిల్ చేయాలి. తన దగ్గర అంత లేవు. 'సరే ఇక్కడే కుట్టి వెళ్లిపో' అంది యజమాని. అలా కుడుతున్నప్పుడు ఆమె వేగం, పనితనం చూసిన యజమాని ఇంటికే చీరలు ఇవ్వడం మొదలుపెట్టింది. 15 ఏళ్లపాటు కుడుతూనే ఉన్న ప్రీతి పనితనాన్ని గుర్తించిన క్రాఫ్ట్ కౌన్సిల్ ఆమెని వర్క్‌షాప్ పెట్టి తోటి ఆడవాళ్లకు ఆ కళని పంచాల్సిందిగా కోరింది. అలా కోల్‌కతాలో కొన్ని వేలమందికి ఈ కళని నేర్పిన ఆమె మాజీ రాష్ట్రపతి కలాం చేతుల మీదుగా అవార్డుని అందుకున్నారు. తాజాగా పద్మశ్రీ వరించింది. ఆమె ఇద్దరు కూతుళ్లలో ఒకరైన మహువాలాహిరి నిఫ్ట్‌లో చేరి డిజైనర్‌గా పేరు తెచ్చుకోవడంతోపాటు తల్లి కళనీ, లక్ష్యాన్ని అందరికీ చేరువ చేస్తున్నారు.

**పెళ్లైనా చదవాపలేదు......** బెంగళూరులో పుట్టిపెరిగిన **డా.సుజాత రామదొరై** బీజగణిత సంఖ్యా సిద్ధాంత కర్త. ఈ మ్యాథ్స్ ప్రొఫెసర్ ప్రస్తుతం కెనడాలోని బ్రిటిష్ కొలంబియా



విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. అంతకు ముందు తాను పరిశోధన సాగించిన టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్‌లోనే చాలా ఏళ్లపాటు ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తించారు. సుజాతకి మొదట్లో లెక్కలంటే మహా భయమట.కానీ, అప్పటి ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహంతో పాటూ, 'ది కమర్షియల్ సక్సెస్ ఆఫ్ జాన్ నాషెస్ లైఫ్‌హిస్టరీ' అనే పుస్తకం ఆ అభిప్రాయాన్ని మార్చేశాయట. అందుకే, మొదట ఇంజినీరింగ్ చదవాలనుకున్న ఆమె. తర్వాత బిఎస్సీ మ్యాథ్స్‌లో చేరారు. అయితే డిగ్రీ పూర్తవ్వకుండానే పెళ్లయినా.. చదువాప లేదు. ఆపై దూరవిద్యలో ఎంఎస్సీ కూడా పూర్తి చేశారు. భర్త కూడా గణిత శాస్త్రవేత్తే. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్‌లో చేరి పిహెచ్‌డి పూర్తిచేసి .. అక్కడే ఉద్యోగంలో చేరారు. 2007 నుంచి 2009 వరకూ నేషనల్ నాలెడ్జ్ కమిషన్‌లో సభ్యురాలిగా వ్యవహరించారు. ప్రస్తుతం భారత ప్రధానికి సైంటిఫిక్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యురాలిగానూ, నేషనల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మెంబర్‌గానూ ఉన్నారు.

**అక్షరం ముక్కరాదు..** అయినా సరే అభివృద్ధిలో వెనకబడిన తమ జాతి పురోగతి చూడాలనుకున్నారామె. **హీరాబాయి లోబీది** జునాగఢ్‌కి దగ్గర్లోని జాంబూరు. ఇక్కడ సిద్ధి తేగ ప్రజలు ఉంటారు. ఒకప్పుడు వీరంతా గిర్ సాసన్ అడవుల్లో ఉడేవారు. ఐదువందల ఏళ్లక్రితం అప్పటి పాలకులు బయటకు రప్పించి స్థలాలు ఇచ్చారు. అక్కడ ఊరైతే ఏర్పడింది కానీ, ఆ తెగ ప్రజల జీవితాల్లో ఏ మార్పూలేదు. పద్నాలుగేళ్ల వయసులో అత్తారింటికి వచ్చిన హీరాబాయి అక్కడి పరిస్థితుల్ని చూసి ఆలోచనలో పడ్డారు.



ప్రభుత్వం అందిస్తోన్న పథకాలూ, వివిధ కార్యక్రమాలను స్థానికంగా అమలు చేయాలనుకు న్నారు. ఇంటింటా తిరిగి పిల్లల్ని బడికి పంపమని అడిగారు. మొదట ససేమిరా అనడంతో, ముందు మహిళల్లో మార్పు తేవాలనుకున్నారు. తమ పొలంలో సేంద్రియ ఎరువుల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేసి వారికి ఉపాధినివ్వడం ప్రారంభించారు. మార్పు మొదలయ్యింది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. ఆ ధైర్యమే హీరాబాయిని సర్పంచిన ఇచేసింది. ఇప్పుడు అక్కడి యువత ఆర్మీ, నేవీతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి.

**గాయనిగా చేరి...** గాయనిగా అడుగుపెట్టి.. ప్రముఖ సంగీతనాటక బృందానికి సారథ్యం వహించే స్థాయిని అందుకొన్నారీమె. అర్ధ శతాబ్దానికిపైగా ఆ బాధ్యతలు చేపట్టి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకు న్నారు. మహారాష్ట్రకు చెందిన **కూమీవాడియా** లండన్ ట్రినిటీ కాలేజీలో రెండు డిప్లొమాలు చేసిన పియానిస్ట్ ముంబయిలో డాక్టర్ విక్టర్ పరంజ్యోతి స్థాపించిన 'మ్యూజిక్ ఆఫ్ పరంజ్యోతి అకాడమీ కోరస్'లో తొలుత గాయనిగా చేరారు. ఈ బృందం చేసే ప్రదర్శనలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులు ఉండేవారు. ఆరవ పోప్‌పాల్, దలైలామా, పండిట్ రవిశంకర్, మాజీ రాష్ట్రపతి



ప్రతిభాపాటిల్‌వంటి వారెందరో వీరి గానానికి ముగ్ధులైనవారే. జపాన్, అమెరికా వంటి విదేశీ వేదికలపైనా ఈ బృందం కచేరీలు నిర్వహించింది. 1967లో పరంజ్యోతి మరణంతో కూమీ వాడియా ఆ సంస్థ బాధ్యతలు తీసుకున్నారు. 'గాయనిగా అడుగుపెట్టి, అదే బృందాన్ని నడిపించడం ఛాలెంజ్‌గా మారింది. ఆ తర్వాత ప్రయోగాలెన్నో చేశా. వాయిద్యాల్లేకుండా గాత్రంతోనే శ్రోతలను మెప్పించే 'కాపెల్లా' వంటి వాటిని 22 భాషల్లో అనువదించాం. శతాబ్దాలనాటి సంగీతాన్ని కంపోజ్ చేయించి రిహార్సల్స్ చేయించేదాన్ని. 50 ఏళ్ల సంగీత ప్రయాణం తృప్తిగా ఉంది' అంటున్నారు 84 ఏళ్ల కూమీవాడియా.

**చేనేతతో.. భగవద్గీత....** చేనేత అద్భుతమైన తన కళా కౌశలాన్ని ప్రదర్శించి పద్మ అవార్డుకి ఎంపికయ్యారు అసోమ్‌కి చెందిన **హేమప్రభా చుటియా.** దిబ్రూగఢ్ జిల్లాలోని మోరాన్ దగ్గరున్న అభయపురి ఆమె స్వస్థలం. పదకొండేళ్ల వయసులోనే నేత కళని నేర్చుకున్నా. భర్త, ఇద్దరు కొడుకుల ప్రోత్సాహంతో ఆ నేతలో ప్రయోగాలు చేయడం మొదలు పెట్టారు. 2014లో 80 అడుగుల ముగ సిల్క్ వస్త్రంపై అసోమీ సాహిత్యమైన శంకరదేవుని గుణ మాలని నేశారామె. అత్యంత క్లిష్టమైన ఈ నేతపనికి ఆమెకి తొమ్మిది నెలల సమయం పట్టింది. ఆ తర్వాత 15వ శతాబ్దానికి చెందిన నామ్ ఘోష సాహిత్యాన్ని వస్త్రంపై



నేశారు. ఈ ప్రయోగాల తర్వాత ఆమెలోని కళానైపుణ్యం గురించి దేశం మొత్తానికి తెలిసింది. అవార్డులు వెల్లువెత్తాయి. ఒక రోజు గుణమాలని వస్త్రంపై నేయాలని బలంగా అనుకున్నా. అది చాలా క్లిష్టమైన పనని తెలిసినా వెనక్కి తగ్గలేదు అనే హేమప్రభ 2016 తర్వాత భగవద్గీతలోని శ్లోకాలని సంస్కృతంలోనూ, ఆ తర్వాత ఇంగ్లీష్‌లోకి అనువదించి వాటిని కూడా 200 అడుగుల వస్త్రంపై నేశారు. 'నేను కోరేది ఒక్కటే. వీటిని మ్యూజియమ్‌లో పెట్టి తర్వాత తరాలకు నేత గొప్పతనం చెబితే చాలు అంటారీ పద్మశ్రీ గ్రహీత.❑



## పిల్లలకోసం ఫన్నీ ఫుడ్ ఆర్ట్

పిల్లల పలు రంగుల్లో ఆకరణీ మంగా ఉన్న ఫుడ్స్ ఎక్కువగా ఇష్టపడ తారు. వారికి నచ్చిన ఫుడ్ అయితే రోజంతా అదే ఫుడ్ లాగించేస్తారు. దాంత వారకి హెల్తీఫుడ్ అందడం లేదని తల్లులు వాపోతుంటారు ఈ సమస్యకు ఇన్‌స్టాగ్రామ్‌లో కొందరు తల్లులు పరిష్కారం చూపుతున్నారు.

**కార్టూన్ బొమ్మలుగా...**

మలేషయాకు చెందిన ఫుడ్ ఆర్టిస్ట్ సమంతా లీ ఫుడ్‌ను డిస్నీ క్యారెక్టర్ల రూపంలో అమర్చి తన ఇద్దరు పిల్లలకు అందిస్తున్నారు. ఆమె ఫుడ్ ఆర్ట్‌ను సోషల్ మీడియాలో ఎంతోమంది అనుసరిస్తున్నారు. జపాన్‌కు చెందిన ఫుడ్ ఆర్ట్



బ్లాగర్ ఇటోని మమా ఫుడ్‌ను కార్టూన్ బొమ్మలు, జంతువుల బొమ్మలుగా అలకరిస్తున్నారు. గుడ్లు తిన మంటే మారాం చేసే ప్లిలకు ఫ్రై చేసిన గుడ్లను సలాడ్స్, అన్నం, పండ్ల ముక్కల మీద వేసి అందించాలని తల్లులకు సూచిస్తున్నారు. జాకబ్‌ఫుడ్ డెయిరీలో పనిచేసే లలేహ్ మమ్మదీతన కుమారుడికి ఫన్నీ ఫుడ్ ఆర్ట్ ద్వారా ఆరోగ్యకరమైన ఫుడ్ అలవాటు చేశారు. ఆమె ఇన్‌స్టా పేజీ కామిక్ బుక్‌నుతలపిస్తుంది. ❑

## చెలి చిట్కా

కొంచెం నిమ్మరసాన్ని పాదాలకు రాసిపి కాసేపయ్యాక స్నానం చేస్తే వాటికి పట్టిన మురికి దూరమవుతుంది. పాదాలు మృదువుగానూ మారతాయి. ❑



## ఆకట్టుకునే అందం కోసం..



మహిళలు ముఖ సౌందర్యానికి ఎంతగానో ప్రాధాన్యత ఇస్తుంటారు. అయితే కొందరు స్త్రీలు బ్లాక్ హెడ్స్‌తో మొటిమల కారణంగా ఏర్పడిన మచ్చలతో తీవ్రంగా ఇబ్బంది పడుతుంటారు. నిత్యం వాటిని తొలగించుకునే ప్రయత్నం చేస్తూనే ఉంటారు. బ్యూటీ పార్లర్స్ చుట్టూ తిరుగుతుంటారు. మార్కెట్‌లో దొరికే రకరకాల క్రీమ్స్, లోషన్స్ వాడుతూ నానా హైరానా పడుతుంటారు. అలాంటి వారి కోసమే ఈ ఫేస్ క్లీనర్. ఇది ఇంట్లో ఉంటే ఎప్పుడు కావలిస్తే అప్పుడు ముఖాన్ని నీట్‌గా, క్లీన్‌గా,చూడముచ్చటగా సిద్ధం చేసుకోవచ్చు. దీన్ని ఉపయోగించిన తర్వాత ఫేస్‌లో కొత్త కళ కనిపిస్తుంది. అదెలా ఉంటే గాడ్జెట్‌తో పాటు నాలుగు రకాల ప్రోబ్స్ లభిస్తాయి. ఒక్కదానికి ఒక్కో సైజ్ హోల్ ఉంటుంది. వీటిని గార్జెట్‌కి అమర్చుకుని ఫేస్ క్లీన్ చేసుకోవచ్చు. మొదటిది బిగ్ రౌండ్ ప్రోచ్ (పెద్ద రంధ్రం ఉంటుంది). దీన్ని ఉపయోగించి ముఖం మీద బ్లాక్ హెడ్స్‌ని తొలగించుకోవంతోపాటు మొండి మచ్చలు తొలగించుకోవచ్చు. రెండవది స్మాల్ రౌండ్ ప్రోచ్ (చిన్న రంధం ఉంటుంది). దీన్ని ముక్కు భాగంలో ఉపయోగించి బ్లాక్‌హెడ్స్‌ని తొలగించి క్లీనప్ చేసుకోవచ్చు. మూడవది ఓవెల్ ప్రోచ్. గీతలు, చారలు తొలగించడానికి సహకరిస్తుంది. నాలుగవది స్కిన్ రెజు వెనేట్ ప్రోబ్. గీతలు, చారలు తొలగించడానికి సహకరిస్తుంది. నాలుగవది స్కిన్ రెజువెనెట్ ప్రోబ్. దీన్ని ఉపయోగించి ముఖంలో కాంతిని నింపడంతో పాటు మృతకణాలను తొలగించుకోవచ్చు. ఈ అటాచ్‌మెంట్స్‌ని మార్చు కోవడంతో పాటుగా మోడ్స్‌ని కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. సాఫ్ట్, నార్మల్, స్ట్రాంగ్ అనే ఆప్షన్స్ ద్వారా మోడ్స్‌ని ఛేంజ్ చేసుకోవచ్చు. ఆ ఆప్షన్స్ కిందే పవర్ బటన్ ఉంటుంది. ఇది 2019లో వచ్చిన అత్యాధునిక వెర్షన్. దీని ధర సుమారు రూ.2,300. ❑

## సెల్ఫీతో ఆరోగ్య లోపం..

వెన్నునొప్పి, స్పాండిలైటిస్, ఒత్తిడి, డిప్రెషన్ ఇలా ఆధునిక జీవనశైలి వెంటబెట్టుకుని వచ్చిన వ్యాధులకు కొదువ లేదు. కొత్తగా ఇప్పుడు స్మార్ట్ ఫోన్ పుణ్యమా అని వచ్చిన మరో వ్యాధి పేరే సెల్ఫీరిస్ట్. చాలాసేపు కదపకుండా చేతిని అలాగే పెట్టి ఎక్కువగా సెల్ఫీలు తీసుకునేవాళ్లలో కలి పిస్తోన్న సరికొత్త వ్యాధి ఇది అని ఐరిష్ వైద్యబృందం గుర్తించింది. దీనివల్ల మణికట్టు దగ్గర గుచ్చినట్లుగా అనిపిస్తుంటుంది. దాన్ని పెద్దగా పట్టించు కోకుండా సెల్ఫీలను తీసు కోవడం అలాగే కొనసాగిస్తే అది మరింత తీవ్రరం అవుతుందనీ, భవిష్యత్తులో కనీసం చిన్న బరువును కూడా పట్టుకోలేని పరిస్థితి ఎదురవు తుంద నీ సదరు పరిశోధనలు హెచ్చరిస్తున్నారు. ❑

## ఆఫీసులో జాగ్రత్తగా మాట్లాడాలి..

సహోద్యోగులతో కలిసిమెలిసి స్నేహపూరిత వాతావరణంలో పనిచేయడం చాలా బాగుంటుంది. రోజులో మనం ఎక్కువ గంటలు గడిపేది కూడా అక్కడే కాబట్టి.. ఈ విషయాలు మీరు తెలుసుకుంటే టీంతో ఎంటువంటి సమస్యలూ లేకుండా ముందుకు దూసుకుపోతారు..

పనిలో పొరబాట్లు జరగడం సహజం. అంతమాత్రాన తప్పంతా సహోద్యోగిపైకి నెట్టి 'నేను ముందే చెప్పాను. నువ్వే వినలేదు' అంటూ కఠినంగా మాట్లాడొద్దు. అనే ముందు ఒక్కసారి పరిస్థితులని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. చెప్పాల్సిన విషయాన్ని కాస్త అనునయంగా చెప్పడానికి ప్రయత్నించండి. కఠినమైన మాటల వల్ల.. మీ స్నేహం చిక్కుల్లో పడుతుంది.

'నీకిది తెలుసా' .. నువ్విది విన్నావా.. అంటూ సహోద్యోగుల గురించి ఏవేవో గాసిప్స్ చెబుతుంటారు. మీతో ఎవరైనా అలాంటివి చెప్పడానికి ప్రయత్నిస్తే వద్దని వారించండి. మీరు కూడా మీకు తెలియని విషయాలని మరొకరితో



ఇంతింతలు చేసి చెప్పె పనిచేయొద్దు. చాలామంది 'నన్ను నమ్ము నిజమే చెబుతున్నా'.. అంటూ మాట్లాడే ప్రతిమాట ముందు ఈ మాటలు జోడిస్తారు. మీరు చెప్పేది నిమైన ప్పుడు దాన్ని పదేపదే నిజమని ఒప్పించడానికి ప్రయత్నించాల్సి అవసరం లేదు. 'అప్పిస్తావా.. జీతం రాగానే ఇచ్చేస్తాను'అంటూ కొందరు తరచూ సహోద్యోగులను ఇబ్బంది పెడుతుం టారు. పనిచేసే చోట మీరెంత మంచి స్నేహితులైనా సరే కొలీగ్స్ దగ్గర అప్పు తీసుకోవడాన్ని అలవాటుగా మార్చుకోవచ్చు ఇలాంటి ఆర్థిక వ్యవహారాల వల్ల స్నేహాలు త్వరగా చీలిపోతాయి. ❑

## అంతర్వాణి

## దేవుడిపై ఆధారపడడం నేర్చుకోవాలి

'నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతమువరకు ఎల్లప్పుడు దానిమీద ఉండును' (ద్వితీయోపదేశకాండము 11:12).

దేవుడి కన్నులు సంవత్సరం ఆరంభం నుంచి, చివరి దినం వరకు ఉంటుంది. తద్వారానే మనం ఊపిరి పీల్చుకోగల్గుతున్నాం. మనం జీవించే దినాలన్ని దేవుడి కృపాక్షేమాలే మన వెంట వస్తుంటాయి. చంటిబిడ్డ ప్రతివిషయం లోను తన తల్లిదండ్రులపై ఆధారపడి జీవించినట్లు మనం కూడా దేవుడిపై ఆధారపడి, ఆయనను హత్తుకుని జీవించాలి అనేది దేవుడి చిత్తం. కాని చాలా మంది మాత్రం ఏదైనా సమస్య వచ్చినప్పుడు లేదా దేవుడి సాయం తమకు ఏర్పడినప్పుడు మాత్రమే ఆయన చెంతకు వస్తుంటారు. ఏ కష్టాలు, సమస్యలు లేకపోతే లోకంతో పెనవేసుకుని, అసలు మనకు లోకస్తులకు ఏమాత్రం తేడాలేనివిధంగా మన



జీవనవిధానం ఉంటుంది. దేవుడు నిత్యం మనతో సహవాసం కలిగి ఉండాలని ఆశిస్తాడు. అందుకే ఆయన పరలోకాన్ని విడిచిపెట్టి మనకోసం ఈలోకానికి వచ్చి, మరణించాడు. ఆయనతో పాటు సదాకాలం ఉండాలనే ఉద్దేశంతో తన ప్రాణాలను బలిగా ఇచ్చాడు. నూతన సంవత్సరంలోకి ప్రవేశించి, 29వ తేదీకి చేరుకున్న మనం ఈ సంవత్సరమంతా ఆయన కృపను, సాయాన్ని కోరడం మాత్రమే కాదు, దేవుడిపై ఆధారపడి జీవించాలి. ప్రార్థనలో, బైబిల్ చదవడంలో, అన్నింట్లో మనం బలమైనవారిగా ఉండాలని తండ్రి కోరిక. ఎందుకంటే ఆయన 'ఆశ్చర్యకరుడు ఆలోచన కర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి' (యెషయా 9:6). బలవంతుడైన దేవుడు తన పిల్లలు కూడా బలవంతులుగా ఉండాలని ఆశిస్తున్నాడు. కాబట్టి మనం ఎంత సంపాదించాం, మన పిల్లల్ని ఎంతగా చదివించాం, ఎంతగొప్ప పేరు పొందాం అనే భౌతికపరమైన వాటిపై కాకుండా, దేవుడిలో ఎంత బలవంతంగా జీవిస్తున్నామో ఆత్మపరిశీలన చేసుకుని, కనీసం ఈ సంవత్సరమైన ఆయనయందు బలవంతులమై జీవిద్దాం. అదే గొప్ప ధన్యత. ఈలోకంలో మనం ఏమి సంపాదించినా అవన్నీ ఒకరోజు విడిచిపెట్టాల్సిందే. కానీ దేవుడిలో జీవిస్తే మాత్రం మనం చెప్పలేనని ఆత్మసంబంధమైన దీవెనలతోపాటు ఆలోకంలో జీవించేందుకు కావాల్సిన వాటినన్నింటిని దేవుడే సమకూరుస్తాడు.

-పి.వాణిపుష్ప

## బూట్లతో వెచ్చ..వెచ్చగా..

ఈ సీజన్‌లో పిల్లలకు ఉలెన్, లెదర్, ప్లాస్టిక్‌తో చేసిన బూట్లు సౌకర్యాన్నిస్తాయి. ఇప్పుడు పిల్లల కోసం ప్రత్యేక బూట్లను తయారు చేస్తూ, మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. మరి మీ చిన్నారులకు చలిని తట్టుకునే బూట్లను ఎంపిక చేసుకోండి.











# రెండో టి20లో అమీతుమీకి టీమిండియా సిద్ధం



**న్యూఢిల్లీ, జనవరి 28:** న్యూజిలాండ్‌తోమూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను వైట్‌వాష్‌చేసిన టీమిండియా టి20 సిరీస్‌లో తలవాల్చింది. రాంచీ వేదికగా జరిగిన తొలి టి20లో కివీస్‌చేతిలో 21పరుగుల తేడాతో భారత్ ఓడింది. దాంతో సిరీస్‌లో నిలవాలాంటే రెండో టి20లో భారత్ తప్పక నెగ్గాఇ.

## లక్నో వేదికగా కివీస్‌తో రెండో మ్యాచ్

లక్నోవేదికగాజరిగే ఈ మ్యాచ్‌లోభారత్‌నెగ్గితే సిరీస్ విజేత మూడో టి20లో తేలుతుంది. అలాకాకుండా రెండో టి20లోనూ భారత్ ఓడితేమాత్రం మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కివీస్‌వశం అవుతుంది. ఈక్రమంలో ఇరుజట్లమధ్య హోరాహోరీ తప్పదు. ఈ మ్యాచ్ రాత్రి ఏడుగంటలకు ప్రారంభం అవుతున్నది. ఈమ్యాచ్‌లో భారత్ ఒకమార్పుతో బరిలోకి దిగే అవకాశం ఉంది. గత కొంతకాలంగా విఫలం అవుతున్న దీపక్ హుడాను పక్కనపెట్టి ఆతడిస్థానంలో మరొకరిని తీసుకునే అవకాశం ఉంది. అదే జరిగితే రెండో టి20లో పృథ్వీషా ఆడేది పాక్క. రంజీట్రోఫీలో పరుగుల ర్యాలీ తీసిన పృథ్వీషా అంతర్జాతీయ వేదికపై తనను తాను నిరూపించుకునేందుకు సిద్ధం అయ్యాడు. తొలి టి20లో పేలవ ప్రదర్శనచేసిన ఆర్షదీప్‌సింగ్‌తోపాటు ఉమ్రాన్‌మాలిక్‌లకు ఇదే చివరి అవకాశం. వీరు మరోసారి విఫలం అయితే మాత్రం జట్టునుంచి తప్పించేస్తారు. ఇక తొలి టి20లో భారత్ తరపున వాషింగ్టన్ సుందర్ మినహా మిగిలిన ప్లేయర్లు రాణించలేదు. ఓపెనర్లు గిల్, ఇషాన్‌కిషన్‌లతోపాటు రాహుల్‌త్రిపాఠి తొలతి టి20లో విఫలం అయ్యారు. సూర్యకుమార్ యాదవ్ 47 పరుగులుచేసినా స్వేచ్ఛగా చేయలేకపోయాడు.

ఇక హార్ధిక్ కూడా నిరాశపరిచాడు. వీటినిభారత్ సరిదిద్దుకోవాల్సి ఉంది. రెండో టి20కి తుదిజట్టు హార్ధిక్ పాండ్యా, పృథ్వీషా, శుభ్‌మన్‌గిల్, ఇషాన్ కిషన్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, శివమ్‌మావి, ఉమ్రాన్‌మాలిక్, అర్షదీప్‌సింగ్‌లుంటారు.



## ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్
# టైటిల్ విజేత సబలెంకా

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ 2023 మహిళల సింగిల్స్ టైటిల్‌ను బెలారస్ టెన్నిస్ స్టార్ ప్రపంచ నంబర్‌రెండో ర్యాంకర్ అరినా సబలెంకా సొంతంచేసుకుంది. శనివారంజరిగిన ఫైనల్‌లో సబలెంకా 4:6, 6:3, 6:4 తేడాతో రిబాకినాను ఓడించింది. తొలిసారి ఆసీస్ ఓపెన్ ఫైనల్‌చేరిన సబలెంకా కెరీర్‌లో ఇదే తొలతిగ్రాండ్‌స్లామ్‌టైటిల్. రెండు గంటల 28 నిమిషాలపాటుజరిగిన ఈమ్యాచ్‌లోమూడు సెట్‌లు జరిగాయి. తొలిసెట్‌ను 4:6తేడాతో కోల్పోయిన సబలెంక తర్వాత పుంజుకుని జయభేరి మోగించింది. రెండోసెట్‌లో సబలెంకా బలమైన సర్వీస్‌షాట్లతోపాటు ఫోర్ హ్యాండ్, బ్యాక్‌హ్యాండ్ షాట్లతోప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరిచేసింది. 6:3 తేడాతో రెండోసెట్‌ను గెలుచుకున్న సబలెంక కీలకమైన మూడోసెట్‌లోనూ రిబికానాను ఉక్కిరిబిక్కిరిచేసింది. ఆరంభంనుంచి ఆధిపత్యం చెలాయిస్తూ 6:4 తోసెట్‌సొంతంచేసుకుని విజేతగా నిలిచింది. కెరీర్‌లో తొలిగ్రాండ్‌స్లామ్ గెలిచిన సబలెంక సంతోషాన్ని తట్టుకోలేకపోయింది. టెన్నిస్‌కోర్టులోనే పడుకుని వినూత్నరీతిలో సంబరాలు చేసుకోడంతో పాటు భావోద్వేగానికి లోనయింది. తనకోచింగ్‌సిబ్బంది కుటుంబసభ్యులు కూడా సబలెంక సంబరాల్లో పాలుపంచుకున్నారు. సబలెంక తనివితీరా ఏడ్చి తర్వాత ప్రత్యర్థిని కౌగలించుకుంది.

# వచ్చే నెలలో మహిళల ఐపిఎల్ వేలం



**న్యూఢిల్లీ:** దేశంలో మహిళల ఐపిఎల్ క్రికెట్‌కు మరింత ప్రాచుర్యం తెస్తోంది బిసిసిఐ. ఈఏడాదినుంచి మహిళల ఐపిఎల్ నిర్వహణకు బిసిసిఐ సిద్ధం అయింది. దీనికి వుమన్ ప్రీమియర్‌లీగ్ అనికూడా పేరు పెట్టింది. ఐదుజట్లు ఈ లీగ్‌లోఉంటాయి. ఇందుకు సంబంధించిన ఐదు టీమ్స్ కూడా బిసిసిఐ ప్రకటించింది. అహ్మదాబాద్; ముంబై, బెంగళూరు, ఢిల్లీ, లక్నోజట్లు మహిళల ఐపిఎల్‌లో పాల్గొంటు న్నాయి. జట్లను ప్రకటించ డంతో ఇపుడు ప్లేయర్ల వేలంపై బిసిసిఐ ఫోకస్‌పెట్టింది. ఫిబ్రవరి పది లేదా 11 తేదీల్లో వేలంవేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు జట్లకు కూడా రూ.12 కోట్ల పర్సు మనీ ఉంటుంది. అంటే వేలంలో ప్రతిజట్టుకూడా 12 కోట్లను మాత్రమే ఉపయోగించాలి. పురుషుల వేలంతోపోలిస్తే ఈమొత్తం చాలా తక్కువ. ఇక ప్రతిజట్టుకూడా వేలంలో 15మందికి తగ్గకుండా 18 మందికి మించకుండాప్లేయర్లను కొనుగోలు చేయాలి. వారికోసం 12కోట్లవరకూ ఖర్చుచేయవచ్చు. క్యాప్డ్ ప్లేయర్స్‌ను మూడు కేటగిరీలుగా విభజించారు. 50 లక్షలు, 40 లక్షలు, 30 లక్షలు కనీస ధరనిర్ణయించారు. ఇక అన్ క్యాప్డ్ జాబితాను రెండుబేస్ ప్రైజ్‌లుగా విభజించారు. రూ.20, రూ.10లక్షలుగా ఉండే ఛాన్స్ ఉంది. తొలి ఎడిషన్ మార్చి మొదటివారంలో ప్రారంభిస్తారని వినిపిస్తోంది. గ్రూప్‌దశలో ఒకజట్టు మిగిలిన నాలుగు జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడాలి. అనంతరం లీగ్‌టాపర్‌నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. 2,3 స్థానాల్లోనిలిచిన జట్లు క్వాలిఫయర్‌మ్యాచ్ ఆడతారు. క్వాలిఫయర్‌లోనెగ్గిన మ్యాచ్ ఫైనల్‌లో లీగ్ టాపర్‌తో టైటిల్ కోసం పోటీపడుతుంది. వేలం పూర్తయ్యాక బిసిసిఐ వుమన్‌ప్రీమియర్లఈగ్‌కు సంబంధించి షెడ్యూలునుప్రకటిస్తారు. ఇటీవలే ముగిసిన బిడ్లలో ఐదు ఫ్రాంచైజీలు బిసిసిఐకి రూ.4669.99 కోట్ల ఆదాయంఇచ్చాయి. అహ్మదా బాద్ జట్టును 1289కోట్లకు ఆదానిస్పోర్ట్స్‌లైన్, ముంబయి జట్టును రిలయన్స్‌కు చెందిన ఇండియావిన్‌స్పోర్ట్స్ 912.99 కోట్లు, బెంగలూరును 901 కోట్లకు రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ఢిల్లీజట్టును 810కోట్లకు జెఎస్‌డబ్ల్యు, జిఎంఆర్ సంస్థ, లక్నోజట్టును 757 కోట్లకు క్యాప్రిగ్లోబల్ హోల్డింగ్స్‌సొంతంచేసుకున్నాయి.




# ఉమ్రాన్‌ను రెండో మ్యాచ్‌లో తప్పించండి

## మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింత సూచన

**ముంబయి:** న్యూజిలాండ్‌తోజరిగిన తొలి టి20లో భారత జట్టు ఓటమి పాలయింది. ఈక్రమంలో రెండోమ్యాచ్‌లోభారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి తలెత్తింది. మూడు టి20ల సిరీస్‌లో పోటీలో ఉండాలంటే ఈమ్యాచ్‌లోభారత్ గెలవాల్సిందే. ఈ క్రమంలోనే మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింతసలహా ఇచ్చాడు. వచ్చే మ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌ను జట్టులోనుంచి తీసేయాలనిసూచించాడు. ఆతనిస్థానంలో మరో బ్యాటర్‌ను తీసుకోవాలనిచెప్పాడు. తొలిమ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌కు బౌలింగ్‌చేసే అవకాశ ంఎక్కువరాలేదు. కెప్టెన్ పాండ్యాకేవలం ఒక్క ఓవర్‌మాత్రమే ఉమ్రాన్‌చేత వేయించాడు. ఆతడు ఆ ఓవర్‌లో 16 పరుగులు ఇవ్వడంతో మళ్లీ బౌలింగ్ చేయించలేదు. భారత స్పిన్నర్లు ఈమ్యాచ్‌లోరాణించారు. ముఖ్యంగా వాసింగ్టన్‌సుందర్ రెండు కీలక వికెట్లు తీయడంతోపాటు అర్ధసెంచరీకూడాచేసాడు. కానీ టీమిండియాకు ఓటమి మాత్రం తప్పలేదు. అయితే తమది చాలా యంగ్‌టీమ్ అని ఇలాంటివైఫల్యాలు తప్పవని హార్ధిక్ చెపుతూ వీటినుంచి విలువైన పాఠాలు నేర్చుకుంటామన్నాడు. ఈమ్యాచ్‌లో మిగిలిన ప్లేయర్లుకూడాపెద్దగాఱానించలేదు. అర్షదీప్‌సింగ్ ఏకంగా 51పరుగులు ఇచ్చేసాడు. అయినాసరే జాఫర్‌మాత్రం ఉమ్రాన్ బౌలింగ్‌లో వేరియేషన్‌లేదన్నాడు. వేసిన తొల ఇఓవర్‌లో కటర్ డెలివరీలు వేయాలని, కానీ ఉమ్రాన్ అలాచేయలేదన్నాడు. రెండోమ్యాచ్‌లో ఆతడిని తీసేయాలనిసూచించాడు.

# బిజీ షెడ్యూళ్లపై పునరాలోచన చేయాలి



## దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబి డివిలియర్స్

**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా లీగ్‌లు రావడంతో ఆటగాళ్లు ఫార్మాట్లను ఎంపికలో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబిడివిలియర్స్ పేర్కొన్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్ కేవం వన్డేలకు వీడ్కోలుపలకడంపై ఎదురైనప్రశ్నకు డివిలియర్స్ స్పందించాడు. మంచి ఫామ్‌లో ఉన్న బెన్ స్టోక్స్ అలా వన్డేఫార్మాట్ వదిలేయడానికి కూడా క్రికెట్ షెడ్యూలింగ్ కారణమన్నాడు. విపరీతమైన బిజి షెడ్యూల్‌తో ఆటగాళ్లు మానసికంగా శారీరకంగా తీవ్ర ఇబ్బందిపడతారని అంతర్జాతీయ స్థాయిలోనూ ఇదే సమస్య ఉందని అన్నాడు. అయితేక్రికెటర్లను తమ జాతీయ జట్టుతరపున అన్ని ఫార్మాట్లలో ఆడేలా స్ఫూర్తి నింపాల్సిన బాధ్యత ఆయా క్రికెట్‌బోర్డులపై ఉంటుందని, అందుకే తొలుత ఆటగాళ్లతో మాట్లాడాలని, ఏంసాధించాలనుకుంటున్నారు, ఏఫార్మాట్‌కు సరిపోతారు అనే అంశాలపై ముందు అవగాహన తెచ్చుకోవాలన్నాడు. మొదట దేశంకోసం ప్రాధాన్యం ఇవ్వాలని తర్వాత లీగుల్లో ఆడటంపై ఏమాత్రం అభ్యంతరం ఉండదని అయితే దీనికోసం బోర్డు ఆటగాళ్లు పరస్పరం చర్చించాలని సూచించాడు. విదేశాల్లో జరిగే లీగుల్లో ఆడితే వచ్చే అనుభవం మెగా టోర్నీల్లోసాయపడుతుందని, మనం ఏం చేయ గలమనేదానిపై దృష్టిపెట్టాలని, సదరు ప్లేయర్ ఓఫార్మాట్‌లో ఆడేందుకు ఇబ్బందిపడుతుంటే స్ఫూర్తినింపాలని, అలాగేకొనసాగితే ఆతడితో చర్చించాలని, తరచూ మాట్లాడితే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నాడు. దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డుకూడా ఈ విషయమై తనకు మద్దతుగా నిలిచిందని ఎబిడి వెల్లడించాడు.

# వాణిజ్యం

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**న్యూఢిల్లీ, జనవరి 28:** గత రికార్డులను బ్రేక్ చేస్తూ విపరీతంగా పెరిగిన బంగారం ధరలు కాస్త శాంతించాయి. గత నాలుగు రోజులుగా వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు నేడు కొద్దిగా క్షీణించాయి. ఆల్ టైం హైకి చేరుకున్న బంగా రం ధరలు ఎట్టకేలకు శనివారం కాస్త దిగివచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలకు ఇటీవల కాలంలో రెక్కలు వచ్చిన విషయం విదితమే. ఇక అంతర్జాతీయ మార్కెట్లో శనివరాం బంగారం ధర స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1928.65 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు స్పాట్ వెండి ధర 23.62 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అయితే తాజాగా కాస్త అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం వెండి ధరలు దిగొచ్చిన పరిస్థితి కనిపిస్తుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.600 తగ్గి రూ.52,500గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.660 తగ్గి రూ.57,270 వద్ద ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో బంగారం 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.52,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,420గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,500లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,270గా ఉంది. ఇకపోతే చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.58,310గా నమోదైంది. దేశంలోనే



అత్యధికంగా బంగారం ధరలు చెన్నై నగంలోనే నమోదవుతాయి. ఇటు చెన్నై మాత్రమే కాకుండా కోయంబత్తూరు మధురైలో కూడా అత్యధిక ధరలు కొనసాగుతాయి. మొత్తంగా చూస్తే గత నాలుగు రోజులుగా విపరీతంగా పెరిగిన బంగారం ధరలు శనివారం రూ.600 తగ్గడంతో బంగారం కొనుగోలుదారులకు భారీ ఉపశమనమనే చెప్పారు.

# అదానీ రుణాలపై నో వర్రీ

**ముంబై, జనవరి 28:** అదానీ గ్రూపు షేర్లలో, ఖాతాల్లో అవకతవకలు అంటూ అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేయడంతో స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీ షేర్లకు అమ్మకాలు ఒత్తిడి ఎదురైంది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించడమే కాకుండా, హిండెన్ బర్గ్ నివేదికలో



చేసిన ఆరోపణలకు వివరంగా బదులిస్తూ ఓ డాక్యుమెంట్‌ను స్టాక్ ఎక్ఛేంజీలకు సమర్పించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ పిఒని దెబ్బతీయడానికి చేసిన కుట్రగా అభివర్ణించింది. న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి యోచిస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌నకు రుణాలిచ్చిన బ్యాంకు షేర్లకు అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. అదానీ గ్రూప్ కంపెనీల్లోవాటాలు కలిగిన ఎల్ఐసి షేరుపైనా ఈ ప్రభావం పడింది. ఆర్‌బిఐ నిబంధనలకు లోబడే తాము అదానీగ్రూపునకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంకులు ప్రకటించాయి. ఆర్‌బిఐ నిబంధనల కింద ఒక బ్యాంకు తన నిధుల్లో ఏదైనా ఒక కార్పొరేట్ గ్రూప్‌నకు 25శాతం మించి ఇవ్వకూడదు. దేశంలోనే దిగ్గజ బ్యాంకు, ప్రభుత్వరంగ ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా స్పందిస్తూ, అదానీ గ్రూప్ ఆందోళనలు లేవు అని స్పష్టం చేసింది. ఇటీవల అదానీ గ్రూప్ ఎస్‌బిఐ నుంచి ఎలాంటి రుణాలు తీసుకోలేదన్నారు. భవిష్యత్తులో అదానీ గ్రూప్ నుంచి రుణ అభ్యర్థనలు వస్తే కనుక తగిన నిర్ణం తీసుకుంటామని ప్రకటిం చారు. అదానీ గ్రూప్ నుంచి తాజా ఆరోపణల పై కోరినట్లు ఖరా తెలిపారు. ఈ స్పందన వచ్చిన తర్వాతే సంబంధిత గ్రూప్‌నకు తాము ఇచ్చిన రుణాలపై బోర్డులో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా స్పందిస్తూ, ఆర్‌బిఐ అనుమతించిన దానికంటే, తక్కువే రుణ మొత్తాన్ని తాము అదానీ గ్రూప్‌నకు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. గత నెల వరకు అదానీ గ్రూపు రుణాలపై చెల్లింపులు కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపింది. తాము ఎలాంటి ఆందోళన చెందడం లేదని, కాకపోతే పరిశీలనలో ఉంచినట్లు రెండు ప్రైవేట్ బ్యాంకుల ప్రతినిధులు ప్రకటించారు.

# ఎల్ఐసికి రూ.16,580 కోట్ల నష్టం

**ముంబై, జనవరి 28:** భారత స్టాక్ మార్కెట్‌ను హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక షేక్ చేసింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ స్టాక్‌లు తీవ్రంగా నష్టపోయాయి. దీంతోపాటు అదానీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన ఆర్థిక సంస్థలు, లోన్లు ఇచ్చిన బ్యాంకులు కూడా భారీగా నష్టపోయాయి.



అందులో ఎల్ఐసి మొదటి స్థానంలో ఉంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) అదానీ గ్రూప్ స్టాక్‌లలో భారీ వాటాను కలిగి ఉంది. ఎల్ఐసి గత రెండు రోజుల్లో రూ.16,580 కోట్లు నష్టపోయింది. గత రెండు రోజుల్లో జరిగిన ఈ రూ.16,580 కోట్ల నష్టంలో అదానీ టోటల్ గ్యాస్‌లో రూ.6,232 కోట్లను కోల్పోయింది. ఈ కంపెనీలో ఎల్ఐసికి 5.96 శాతం వాటా ఉంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలో ఎల్ఐసి 4,81,74,654 షేర్లను కలిగి ఉంది. ఈ కంపెనీలో ఎల్ఐసి దాదాపు 4.23 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర రూ.3,442 నుంచి రూ.2,768.50కి పడిపోయింది. అంటే అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.673.5 నష్టపోయాయి. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్ ప్రైజెస్ షేరు పతనంలో ఎల్ఐసి సుమారు రూ.3,245 కోట్లు కోల్పోయింది. అదానీ పోర్ట్స్‌లో ఎల్ఐసికి 19,75,26,194 షేర్లు ఉన్నాయి. అంటే 9.14 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ పోర్ట్ షేర్ ధర ఒక్కో స్థాయికి రూ.761.20 నుంచి రూ.604.50కి పడిపోయింది. రెండు సెషన్లలో ఒక్కో షేరుకు రూ.156.70 నష్ట పోయింది. ఈ రెండురోజుల్లో ఎల్ఐసి రూ.3,095 కోట్లు నష్టపోయింది. ఎల్ఐసికి అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీలో 4,06,76,207 షేర్లు ఉన్నాయి. అంటే 3.65 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో, అదానీ ట్రాన్స్‌మిషన్ షేరు ధర ఒక్కొక్కటి రూ.2,762.15 నుంచి రూ.2,014.20కి పడిపోయింది. ఈ రెండు రోజుల్లో ఒక్కో షేరుకు రూ.747.95 నష్ట పోయింది. అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లలో ఎల్ఐసి నష్టం రూ.3,042 కోట్లు నష్టపోయింది. అదానీగ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఎల్ఐసికి 2,03,09,080 షేర్లు ఉన్నాయి. అంటే 1.28శాతం వాటాను కలిగి ఉంది. అదానీ గ్రీన్ షేర్ ధర గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.430.55 తగ్గింది. ఇది గత రెండు వరుస సెషన్లలో ఎల్ఐసికి దాదాపు రూ.875 కోట్ల నష్టానికి కలిగించింది.

# బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా..

**న్యూఢిల్లీ, జనవరి 28:** తమ డిమాండ్ల సాధన కోసం బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. జనవరి 30,31 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు బ్యాంకు యూనియన్ల ఐక్య వేదిక యునైటెడ్ ఫోరమ్‌ఆఫ్ బ్యాంకు యూనియన్స్ ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. అయితే తమ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు యుఎఫ్‌బియు శనివారం



వెల్లడించింది. ఐదు రోజుల పనిదినాలు, ఎస్‌పిఎస్ రద్దు, వేతన పెంపు సవరణపై చర్చలకు ఆహ్వానించడం, ఖాళీగా ఉన్న విభాగాల్లో నియామకాలు తదితర డిమాండ్ల సాధనకు బ్యాంకు యూనియన్లు ఈ సమ్మె తలపెట్టాయి. అయితే ఈ డిమాండ్లపై చర్చ నిమిత్తం జనవరి 31న బ్యాంకు యూనియన్లతో సమావేశమయ్యేందుకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అంగీకరించింది. దీంతో సమ్మె నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిహెచ్ వెంకటాచలం తెలిపారు. దీంతో జనవరి 30, 31 తేదీల్లో బ్యాంకులు యథావిధిగా పనిచేయనున్నాయి.

# బయోగ్యాస్ ఇంజిన్ టెక్నాలజీపై మారుతి ఫోకస్!

**న్యూఢిల్లీ, జనవరి 28:** కార్లలో కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కంపెనీకి చెందిన సిఎన్‌జి, బయోగ్యాస్, ఇథనాల్ వంటి కార్బన్-న్యూట్రక్ అంతర్గత దహన ఇంజిన్‌ల కోసం ఆరు పేడను ఉపయోగించి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పరిశీలిస్తోందని ఓ నివేదిక తెలిపింది. కాలుష్యాన్ని తగ్గించుకునేందుకు ప్రణాళికలో భాగంగా బయోగ్యాస్ ద్వారా టెక్నాలజీపై ప్రయోగాలను కంపెనీ చేపట్టనుంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న సిఎన్‌జి కార్లలో 70శాతం మారుతి సుజుకికి చెందినవేఉన్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీ సిఎన్‌జి కార్లను బయోగ్యాస్ ద్వారా నడిచేలా చేయగలిగితే విప్లవాత్మకమైన మార్పుగా నిలుస్తుందని కంపెనీ భావిస్తోంది. సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్ కార్లను తీసుకురావాలని కంపెనీని భావిస్తోంది. సాంప్రదాయ పెట్రోల్, డీజిల్ ఇంధనాలపై ఆధార పడకుండా ఎలక్ట్రిక్, ఫ్లెక్స్ ఇంధనం, బయోగ్యాస్ ప్రాజెక్టులపై మారుతి సుజుకి కృషి చేస్తోంది. పెరుగుతున్న కాలుష్యం, ఖరీదైన టెక్నాలజీ సవాళ్లను అధిగమించేందుకు బయోగ్యాస్‌ప్రాజెక్టు ఉపయోగ పడుతుందని కంపెనీ భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది.



# ఐటి సంస్థలు మారాలి: యాక్సెంచర్

**ముంబై, జనవరి 28:** ఐటి కంపెనీలు ఉద్యోగులను అవసరానికి వాడుకుని వదిలేస్తాయని చాలా మంది టెక్కీలు ఆరోపిస్తూనే ఉంటారు. ప్రాజెక్టులు, బూమ్ కొనసాగుతున్నప్పుడు ఎడాపెడా ఉద్యోగులను రిక్రూట్ చేసుకునే కంపెనీలు వద్దనుకుంటే ఏదో ఒక నెపంతో ఉద్యోగులను తొలగిస్తుంటాయి. ఈ క్రమంలో యాక్సెంచర్ ప్రతినిధి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారింది. భారత దేశంలోని ఐటి కంపెనీలు వినియోగదారులకు మాత్రమే కాకుండా ప్రతిభను సృష్టించాల్సిన అవసరం ఉందని యాక్సెంచర్ ఇన్ ఇండియా చైర్‌పర్సన్ అండ్ ఎండి రేఖా ఎం.మీనన్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రతి వ్యాపారం కేవలం ప్రతిభకు వినియోగించుకోవడం మాత్రమే కాక, వ్యక్తుల్లోని సామర్థ్యాలను అన్‌లాక్ చేయడానికి సృష్టికర్తగా అభివృద్ధి చెందాలని అన్నారు. భారత ఐటి రంగం దాదాపు 50లక్షల మది ఉద్యోగులను కలిగి ఉంది. ఈ సెక్టార్ వైట్ కాలర్ ఉద్యోగాలకు అతిపెద్ద మార్గంగా మారిందన్నారు. ప్రపంచ దేశాలకు ఐటి సేవలను ఎగుమతి చేయడంలో భారత్ అగ్రగామిగా కొనసాగుతోంది. ఈ రంగంలో టాలెంట్ లీడర్‌గా దేశం తన స్థానాన్ని ఎలా కొనసాగించగలదని అడిగినప్పుడు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో నైపుణ్యం కంపెనీకలు ప్రాధాన్యత ఇవ్వాలని మీనన్ పేర్కొన్నారు. ఐటి రంగం ప్రస్తుతం మారుతున్న సాంకేతికతల కారణంగా ఆర్అండ్‌డిలో పెట్టుబడులు పెరిగాయి. 2021-2030 మధ్య సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించాలన్న ప్రధాని నరేంద్రమోడీ పిలుపును 'టేకాడే'ను సూచిస్తుందని మీనన్ అభిప్రాయపడ్డారు. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, డిజిటల్ టాలెంట్ భారత్ ఆధిక్యాన్ని కొనసాగించడానికి పెట్టుబడులను కొనసాగించడం చాలా ముఖ్యమని అన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.